జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఈసి విఫలమైన సంస్థ..

ఎలక్షన్ కమిషన్‌పై ప్రజలు నమ్మకాన్ని కోల్పోయారు
రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబాల్ వ్యాఖ్యలు

ఎన్నికల సంఘాన్ని ఓ పనికిరాని, విఫలమైన సంస్థగా రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబాల్ అభివర్ణించారు. ఈసీ తన రాజ్యాంగ పరమైన బాధ్యతలను సరిగా నిర్వహించడం లేదని దుయ్యబట్టారు. అందువల్లే ఎక్కువ మంది ప్రజల నమ్మకాన్ని ఎన్నికల సంఘం

మిగతా 12లో..

ఉప్పల్‌లో బ్లాక్ టిక్కెట్ల దందా!

నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వద్ద బ్లాక్ టిక్కెట్ల దందా కొనసాగుతూనే ఉంది. ఐపీఎల్ 2025లో భాగంగా ఈ రోజు(ఆదివారం, మార్చి 23) ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ చూసేందుకు క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 24 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 16 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:19 AM , సూర్యాస్తమయం : 06:31 PM. దిన ఆనందాది యోగము : మృత్యు యోగము , ఫలితము: మృత్యు భయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

జడ్జి ఇంట్లో కాలిన నోట్ల కట్టలు..

బయటకు వచ్చిన కీలక నివేదిక

విచారణ కోసం త్రిసభ్య సంఘం ఏర్పాటు

దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు దొరికాయన్న ఆరోపణలపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డికే ఉపాధ్యాయ సమర్పించిన నివేదికను సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. అందులో సగం కాలిన నోట్ల కట్టల గురించి అధికారిక ప్రస్తావన ఉంది. జస్టిస్ యశ్వంత్ వర్మ వివరణతో పాటు ఫొటోలు, వీడియోలు కూడా ఉన్నాయి. మరోవైపు ఈ వ్యవహారంపై విచారణ జరపాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నిర్ణయించారు. ఇందు కోసం మూడు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులతో త్రిసభ్య సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ నోట్ల కట్టలు దొరికాయన్న ఆరోపణలపై దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దాదాపు 25 పేజీల నివేదికను సుప్రీంకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నాకు సమర్పించారు. అందులో జస్టిస్ యశ్వంత్ వర్మ వివరణతో పాటు దిల్లీ పోలీసు కమిషనర్ అందించిన వివరాలు, ఫొటోలు, వీడియోలు ఉన్నాయి. ఈ నివేదిక మ్నెత్తాన్ని అనూహ్యంగా శనివారం రాత్రి సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఉంచింది. నివేదికలో అంతర్గత విచారణ ప్రక్రియ వివరాలూ

మిగతా 2లో..

సీఎం కుర్చీలో దొంగ కూర్చున్నాడు

కేటీఆర్, కెసిఆర్ మీద ప్రజల్లో ద్వేషం నిపారు

బీఆర్ఎస్ మళ్లీ గెలవడం చారిత్రక అవసరం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ముఖ్యమంత్రి కుర్చీలో ఓ దొంగ కూర్చున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ ఓటమిలో ప్రజల తప్పేం లేదన్న కేటీఆర్, కెసిఆర్ మీద ద్వేషం నింపి జనాల మనసు మార్చారన్నారు. కరీంనగర్ లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్, తెలంగాణ ప్రజల బాగు కోసం బీఆర్ఎస్ మళ్లీ గెలవడం చారిత్రక అవసరం అన్నారు. ఏప్రిల్ 27న జరిగే వరంగల్ సభకు లక్షలాదిగా తరలివచ్చి బిఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్న సన్నాసుల నోళు మూతలు పడేలా చేయాలని కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీ చాలా బలంగా ఉంది. కేసిఆర్ కి కరీంనగర్ సెంటిమెంట్. ఇక్కడి నుంచి ఏ కార్యక్రమం మొదలుపెట్టినా సూపర్ హిట్ అవుతుందని నమ్ముతారు. బిఆర్ఎస్ పార్టీ పెట్టిన తర్వాత మొట్టమొదటి బహిరంగ సభ సింహగర్జన మే 17 2001 నాడు ఇదే కరీంనగర్లో ఎస్ఆర్ఆర్ మైదానంలో కేసీఆర్ గారు పెట్టి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎక్కడుంది తెలంగాణ అని అప్పటి పిసిసి అధ్యక్షుడు పిచ్చి ప్రేలాపనలు చేస్తే దానికి స్పందించి కేసీఆర్ రాజీనామా చేస్తే.. 2 లక్షల ఓట్లతో గెలిపించి కరీంనగర్ దమ్ము చూపించింది. అన్యాయం, వివక్ష, అక్రమాలను కరీంనగర్ గడ్డ సహించదు. ఎదురిస్తూనే ఉంటుంది. అధికార పక్షానికి ముచ్చెమటలు పట్టిస్తూ.. ప్రతిపక్షం అంటే ఎలా ఉండాలో 15 నెలల నుంచి బిఆర్ఎస్ చూపిస్తోంది. తెలంగాణ ఉద్యమం నుంచి వెనుకడుగు వేస్తే రాళ్లతో కొట్టి చంపాలని చెప్పిన నాయకుడు కేసీఆర్.భూమికి జానెడు లేని వాళ్ళు కూడా ఇవాళ కెసిఆర్ చిత్తశుద్ధిని శంకిస్తున్నారు. కాలం బాలేనప్పుడు వానపాములు కూడా నాగుపాముల లెక్క బుసకొడతాయి. గ్రామ సింహాలు కూడా నిజమైన సినిమాల లెక్క గర్జిస్తాయి చూడాలి తప్పుడు. బిజెపి కాంగ్రెస్ లు దొందు దొందే.. రెండు పార్టీలు తెలంగాణ

మిగతా 2లో..

సీకెంట్ పైల్స్ వేయడంలో

తీవ్ర లోపం

ఎల్ అండ్ టీ పై చర్యలకు ప్రభుత్వం సిద్ధం!

మేడిగడ్డ బ్యారేజీపై ప్రభుత్వానికి నివేదిక

మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి నిర్మాణ సంస్థ నిర్లక్ష్యమే కారణమని నివేదిక తేల్చింది. ఈ మేరకు 257 పేజీలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి విజిలెన్స్ సమర్పించినట్లు సమాచారం. ఈ నివేదికలో పేర్కొన్న అంశాలంటూ కొన్ని విషయాలు బయటకు వస్తున్నాయి.. బ్యారేజీ నిర్మాణంలో కీలకమైన సీకెంట్ పైల్స్ వేయడంలో తీవ్ర లోపం జరిగిందని పేర్కొంది.ప్రైమరీ పైల్స్ వేసిన ఒకట్రెండు రోజుల్లో ఆర్‌సీసీ సీకెంట్ పైల్స్ వేయాల్సి ఉండగా.. నెల నుంచి నెలన్నర తర్వాత వేశారు. సీకెంట్ పైల్స్ ఎలా వేయాలన్నదానిపై నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ-పీఈఎస్ తమ అంతర్గత డాక్యుమెంట్‌నే అమలు చేయలేదు.నీటిపారుదల శాఖకు చెందిన ఫీల్డ్ ఇంజినీర్లు, క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండిపోయారు. ఫీల్డ్ ఇంజినీర్లకు సీకెంట్ పైల్స్ గురించి అవగాహన లేదు. దీని మీద ఉన్నతస్థాయి ఇంజినీర్లు పర్యవేక్షణ చేయలేదు.సీడీవో ఆమోదించిన డ్రాయింగులను అమలు చేయలేదు. లోపభూయిష్ఠ నిర్మాణం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. సీకెంట్ పైల్స్ నిర్మాణంలో లోపం వల్ల రాఫ్ట్ కింద పైపింగ్ ఏర్పడి గుంతలు ఏర్పడ్డాయి. ఈ కారణంగానే అంతిమంగా ఏడో బ్లాక్ కుంగింది. బ్యారేజీ కుంగడానికి నిర్మాణ సంస్థ చర్యలు కూడా కారణమని విజిలెన్స్ తమ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లడానికి కారణమైందని భావిస్తున్నారు. 2021 డ్యాం సేఫ్టీ చట్టం, పీడీపీపీ చట్టం-1984, పీసీ యాక్టు-1988, ఐపీసీలోని 120(బీ), 336, 409, 418, 423, 426 ప్రకారం సంస్థపై క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు

మిగతా 12లో..

డీలిమిటేషన్‌పై కాంగ్రెస్సే చట్టాలు చేసింది

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దుష్ప్రచారం

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

విధివిధానాలపై ఇంకా చర్చనే లేదని వ్యాఖ్య

డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు దుష్ప్రచారం చేస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డీలిమిటేషన్‌పై ఇప్పటివరకు చట్టాలు చేసింది కాంగ్రెస్సేనని స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు ఏదో జరిగిపోతోందని దుష్ప్రచారం చేయడం

మిగతా 2లో..

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తేలికపాటి వర్షాలు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తేలికపాటి వర్షాలు కొనసాగుతాయని వాతావరణశాఖ తెలిపింది. ద్రోణి కారణంగా మరికొద్ది రోజులు ఈ రకమైన పరిస్థితులు ఉంటాయని వెల్లడించింది. మంగళవారం

మిగతా 2లో..

లిక్కర్ దొంగలు అంతా కలిశారు

డీలిమిటేషన్ పేరుతో డ్రామాలు
రూ.1000 కోట్ల లిక్కర్ స్కాంలో స్టాలిన్ ప్రభుత్వం
కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. "స్టాలిన్ ప్రభుత్వం రూ.1000 కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారు"అని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై మండిపడ్డారు. "చెన్నైలో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లిక్కర్ దొంగల ముఠా ఒకే చోట సమావేశమై విచిత్రమైన తీర్మానం చేశారు. దేశ జీడీపీలో దక్షిణాది వాటా 36 శాతం ఉన్నందున పార్లమెంట్ లో కూడా దక్షిణాదికి 36 శాతందాకా వాటా ఇవ్వాలని అడుగుతున్నారు. ఇదేం విచిత్రం? దేశ జీడీపీకి పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి సంబంధమేంది? అట్లనుకుంటే తెలంగాణ జీడీపీలో

మిగతా 2లో..

సంపాదకీయం

పబ్బం గడుపుకునే రాజకీయాలు!

రాజకీయ సంస్కరణలు లేకుండా భారతమనుగడ సాధ్యం అయ్యేలా కనిపించడం లేదు. ఎంతసేపు సీట్లు, ఓట్లు,నాయకుల జీతాలు, భత్యాలు, పెన్షన్లు, ఉచిత పథకాలు వంటివాటి చుట్టే రాజకీయం సాగుతోంది. దీనికి ఎక్కడో ఒక చోట ముగింనపు రావాల్సి ఉంది. చైనా లాంటి దేశాలు ఆర్థికంగా పురోగమిస్తుంటే భారత్ మాత్రం కేవలం రాజకీయ నాయకుల స్వార్థం కారణంగా కుంటుతోంది. ఇంకా సీట్లు పెంచుకోవాలి...తమకు అవకాశాలు పెంచుకోవాలన్న దురాలోచన తప్ప ప్రజల సమస్యలు తీర్చడం, ఆకలి బాధలు తీర్చడం, సౌకర్యాలు పెంచడం వంటివన్నీ పక్కకు పోతున్నాయి. ప్రజల ఎజెండా ముందుకు రావడం లేదు. డీలిమిటేషన్‌తో తమ సీట్లు తగ్గుతాయని గొడవ చేస్తున్న స్టాలిన్ లాంటి వారు దీనికి సమాధానం చెప్పాలి. ఆయనకు వ్తాసు పలుకుతున్న వారు కూడా సమాధానం చెప్పాలి. అలాగే పదేళ్లుగా అధికారంలో ఉన్ మోడీ ముందుగా సమాధానం చెప్పాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందా లేదా..ధరలు అదుపులోకి వచ్చాయా లేదా..నిరుద్యోగం తగ్గిందా లేదా అన్నది చట్టసభల్లో చర్చించడం లేదు. ప్రజలకు అవసరం లేని ఎజెండాలు తెరపైకి తెచ్చి, తమ పబ్బం గడుపుకునే రాజకీయాలు సాగుతున్నాయి. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. ఇంకా జనాభా పెరగాలని కొందరు ప్రాంతీయ పార్టీల నేతలు ముఖ్యంగా స్టాలిన్, చంద్రబాబు లాంటి వారు ప్రచారం చేయడం సిగ్గుచేటు. ఉన్న ప్రజలకు సరైన ప్రాథమిక సౌకర్యాలు కలిగించకుండా తమ రక్షణ కోసం వందలకోట్లు వెచ్చిస్తున్న వీరు ప్రజలను రక్షిస్తారనుకోవడం అత్యాశే కాగలదు. మారుతున్న కాలానుగుణంగా పాలకుల్లో మార్పులు రావడం లేదు. ఇకపోతే ఒకే పార్టీలో ఉంటున్న కొందరు రాజకీయ గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. పాలనలో వారు, వారి కుటుంబ సబ్యులే నిరంతరంగా ఉండే విధంగా రాజకీయాలను తమకు అనుకూలంగా మార్చేసుకుంటున్నారు. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఈ క్రమంలో రాజకీయాల్లో మార్పులు రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఉండకుండా కేవలం రెండు టర్ముల కాలాన్ని మాత్రమే నియంత్రించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు తీసుకుని రావాల్సి ఉంది. ప్రజలు ఈ ఎజెండాతో ముందుకు రావాలి. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. మువత రాజీకాయల్లోకి వస్తే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. పాలకుల నిర్లక్ష్యం,విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడం,ఉచిత పథకాలను ప్రవేశ పెట్టడం వంటివన్నీ తగ్గాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. మన ఓటుతో గెలిచిన నేతలు సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అన్నది కూడా ప్రజలే ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. మనం ఓటుకు అమ్ముడు పోవడం వల్లనే ఇలా జరుగుతోందని గుర్తించాలి. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎల్లవేళలా ఎన్నికయ్యే పద్ధతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్ములకు మించి పనిచేయకుండా చట్టబద్ధ విధానం అమల్లోకి తీసుకుని రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సంస్కరణ అవసరం. అప్పుడు ప్రజల్లో ఎక్కువ మందికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వస్తుంది. కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాలు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ధ విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాల ను, పాలనను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారం లో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. రాజకీయ నేతల అవినీతిపై తక్షణం లోక్‌పాల్ ఏర్పాటు అత్యావశ్యకం. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ధ వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. అవినీతి కేసులు ఉన్నా ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా చలామణి అవుతున్నారు. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుంది.

జడ్జి ఇంట్లో కాలిన నోట్ల కట్టలు..



మొదటిపేజీ తరువాయి..

ఉన్నాయి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా రాసిన లేఖ కూడా ఉంది.

దిల్లీ హైకోర్టు సీజే సమర్పించిన నివేదికలో సగం కాలిన నోట్ల కట్టల గురించి అధికారిక ప్రస్తావన కనిపించింది. దీనిపై అధికారిక సమాచారం ఉందన్న విషయం అందులో ఉంది. ప్రాథమిక ఆధారాల ప్రకారం, ఈ అంశంపై మరింత లోతుగా విచారణ జరగాల్సి ఉందని దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డికే ఉపాధ్యాయ అభిప్రాయపడ్డారు. మరోవైపు స్టోర్ రూంలో తానుగానీ, కుటుంబ సభ్యులు ఎటువంటి నగదును ఉంచలేదని సీజే జస్టిస్ ఉపాధ్యాయకు ఇచ్చిన వివరణలో జస్టిస్ యశ్వంత్ వర్మ పేర్కొన్నారు. తమకు చెందిన నగదు దొరికిందన్న ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. తనను అప్రతిష్ఠ పాల్జేయడానికి చేసిన కుట్ర అని ఆరోపించారు. కుటుంబ సభ్యులు, తన సబ్బందికి నగదును చూపించలేదన్నారు. స్టోర్ రూం నుంచి నగదును తొలగించామన్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో తాను దిల్లీలో లేనని భార్యతో కలిసి మధ్యప్రదేశ్ పర్యటనకు వెళ్లానని సీజే జస్టిస్ ఉపాధ్యాయకు ఇచ్చిన వివరణలో జస్టిస్ యశ్వంత్ వర్మ పేర్కొన్నారు. అటు ఈ వ్యవహారంపై విచారణ జరపాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నిర్ణయించారు. ఇందుకోసం మూడు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులతో త్రిసభ్య సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో పంజాబ్-హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శీల్ నాగు, హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జి.ఎస్. సంధావాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అను శివరామన్ సభ్యులుగా ఉన్నారు. ప్రస్తుతానికి జస్టిస్ యశ్వంత్ వర్మకు కేసుల విచారణ పరంగా ఎలాంటి బాధ్యతలూ అప్పగించవద్దని దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.కె ఉపాధ్యాయను సీజేఐ ఆదేశించారు.

సీఎం కుర్చీలో దొంగ కూర్చున్నాడు

మొదటిపేజీ తరువాయి..

ప్రయోజనాలకు శత్రువులే. 15 లక్షలు జన్ ధన్ ఖాతాల్లో వేస్తామని మోడీ మాట ఇచ్చి మోసం చేసిండు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని 11 సంవత్సరాల లో మోడీ చేసిందేమీ లేదు. 1998 కాకినాడ తీర్మానం లో ఒక ఓటు రెండు రాష్ట్రాలు అన్న బిజెపి అధికారంలోకి వచ్చి తెలంగాణ ఇవ్వలేదు. తెలంగాణకు మొదటి నుంచి ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్. తెలంగాణలో ఏ ఊరికి పోయినా రైతు కళ్ళల్లో కన్నీళ్లే కనిపిస్తున్నాయి. కెసిఆర్ ఉన్నప్పుడే మంచిగా ఉండే కాంగ్రెస్ వచ్చినంక బతుకు ఆగమైందంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి. రైతుబంధు పడక అన్నదాత ఆగం అవుతున్నాడు.రుణమాఫీ కాక రైతులు బ్యాంకుల చుట్టూ చెప్పులురిగేలా తిరుగుతున్నారు. రైతులకు కెసిఆర్ గుర్తుకొస్తున్నారు. కాంగ్రెస్ కు ఓటేస్తే రైతుబంధుకు రామ్ రామ్ అవుతుందని కేసీఆర్ ముందే హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పోలీస్ రాజ్యం, అణిచివేతల రాజ్యం. మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి తప్పకుండా వస్తుంది. బిఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఏ ఒక్కరిని వదిలిపెట్టే సమస్య లేదు. రిటైర్ అయి వేరే దేశానికి పోయినా తిరిగి రప్పించి అన్ని లెక్కలు సెటిల్ చేస్తాం. ఊరుకునే ప్రసక్తే లేదు. ఇదివరకు ఒక లెక్క.. ఇప్పటినుంచి ఒక లెక్క. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా కెసిఆర్ ని తలుచుకుంటున్నారు. 73% జీతం పెంచి మమ్మల్ని కడుపులో పెట్టుకొని చూసుకున్నాడు కేసీఆర్ అని ప్రభుత్వ ఉద్యోగులు గుర్తుచేసుకుంటున్నారు. ఈ ప్రభుత్వాన్ని నమ్మి ఐదు డిఏలు కోల్పోయామని బాధపడుతున్నరు. కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మి మోసపోయాం, 15 నెలల్లో ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని బాధపడుతున్నారు. తిరిగి ఎన్నికలు వస్తే సత్తా చూపించి గులాబీ జెండా మళ్లీ ఎగురవేయాలన్న కసి మీద రాష్ట్రమంతా ఉంది. ఏప్రిల్ 27 వరంగల్ సభకు లక్షలాదిగా తరలి రావాలి. బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని మాట్లాడుతున్న సన్నాసుల నోళ్లు మూతలు పడేలా బహిరంగ సభను బంపర్ హిట్ చేద్దాం. భారత ప్రభుత్వం చెప్పినట్టు కుటుంబ నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు డీలిమిటేషన్ తో తీవ్ర అన్యాయం జరగబోతుంది. జనాభా తగ్గిన దగ్గర ఎంపీ సీట్లు తగ్గిస్తామని మోడీ అంటున్నాడు. ఉత్తరప్రదేశ్, బీహార్ , మధ్యప్రదేశ్, రాజస్థాన్ లో జనాభా ఎక్కువగా ఉంది అక్కడ ఎంపీ సీట్లు పెంచుతామని మోడీ మన మెడ మీద డీలిమిటేషన్ కత్తి పెట్టిండు. తెలంగాణకు మోడీ ఏం చేసిండో చెప్పమంటే బండి సంజయ్ ఏం చెప్పలేడు. ఒక బడి తేలేదు. ఒక గుడి కట్టలేదు. గుడికట్టినా%%%బడి కట్టినా..కరీంనగర్ కు మెడికల్ కాలేజ్ తెచ్చినా.. కరీంనగర్ ను స్మార్ట్ సిటీ గా డెవలప్ చేసిన అది బీఆర్ఎస్ ఘనతే.. కాళేశ్వరం నీళ్లు తెచ్చి చివరి గ్రామాలకు కూడా సాగునీళ్ళు ఇచ్చినం..మానేరు నదిని ఒక సజీవ జలదృశ్యంగా మార్చినం. రివర్స్ పంపింగ్ తో కోరుట్ల, జగిత్యాల,చొప్పదండి నియోజకవర్గాలకు నీళ్లు ఇచ్చినం. ఎస్సారెస్పీ వరద కాలువను పూర్తిస్థాయి రిజర్వాయర్ గా మార్చిన ఘనత కేసీఆర్ ది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సస్యశ్యామలం చేసినం. జగిత్యాల, పెద్దపల్లి , రాజన్న సిరిసిల్ల ను జిల్లాగా చేసినం. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ , ఒక నర్సింగ్ కాలేజ్ పెట్టినం. 280 ఉన్న గురుకుల పాఠశాలను 1022 కు పెంచినం. ఒక్కో గురుకుల విద్యార్థి మీద సంవత్సరానికి 1,20,000 ఖర్చు చేసిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్. తెలంగాణ జనాల ఖాతాలో వేయకుండా ఢిల్లీలో ఉన్న రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఖాతాల్లో టైం కు రేవంత్ రెడ్డి డబ్బులు వేస్తున్నాడు. అర చేతిలో వైకుంఠం చూసి తప్పుడు వ్యక్తులను ఎన్నుకుంటే ఐదేళ్లు శిక్ష అనుభవించాల్సి వస్తుంది. మోసపోతే గోస పడతామని కెసిఆర్ చెప్పిన మాటను జనాల్లోకి తీసుకపోవడంలో ఫెయిల్ అయినం. 75 సంవత్సరాల భారతదేశ చరిత్రలో నంబర్వన్ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గ్రోక్ చెబుతుంది. దుర్మార్గుల చేతుల్లో ఆగమవుతున్న తెలంగాణను కాపాడాలంటే ఒక్క కేసీఆర్ గారి వల్లనే సాధ్యం. పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ గారికి అధికారం మీద మోజులేదు.బిఆర్ఎస్ గెలవడం చారిత్రక అవసరం. తెలంగాణ ప్రజల బాగు కోసం కచ్చితంగా బిఆర్ఎస్ మళ్లీ గెలవాలి. ఏప్రిల్ 27 తర్వాత మెంబర్షిప్ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు.

ఉప్పల్‌లో బ్లాక్ టిక్కెట్ల దందా!

మొదటిపేజీ తరువాయి..

ఈ క్రమంలోనే బ్లాక్ టిక్కెట్ల దందా షురూ చేశారు కొంతమంది కేటుగాళ్లు. ఉప్పల్‌లో ఐపీఎల్ మ్యాచ్ టికెట్లను బ్లాక్ లో విక్రయిస్తున్న నలుగురిని ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 15 మ్యాచ్ టికెట్లను స్వాధీనం చేసుకుని ఉప్పల్ పోలీసులకు అప్పగించినట్లు మహేశ్వరం ఎస్ఓటీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఉప్పల్ పోలీసులు తెలిపారు.

ఈసి విఫలమైన సంస్థ..

మొదటిపేజీ తరువాయి..

కోల్పోయిందని అన్నారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కపిల్ ఎన్నికల సంఘంపై నమ్మకాన్ని ఎంత త్వరగా పునరుద్ధరించగలిగితే, అంత త్వరగా ప్రజాస్వామ్యాన్ని కాపాడే అవకాశం ఉందన్నారు. ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్, తృణముల్ కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలతో పాటు ఎన్నికల ప్రక్రియ కలుషితమైందని, అలాగే మరికొన్ని తీవ్రమైన సమస్యలు ఉన్నాయని ప్రతిపక్షాలకు సూచించారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తేలికపాటి వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

ఉత్తరాంధ్ర జిల్లాల్లో చెదురుమదురుగా ఉరుములు, పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇటు తెలంగాణలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్ తదితర జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాగల రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతాయని వెల్లడించింది. మధ్య ఛత్తీస్గఢ్ నుండి అంతర్గత మహారాష్ట్ర వరకు కొనసాగిన ద్రోణి బలహీన పడింది.. ఈ రోజు తెలంగాణలో పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆ తరువాత క్రమేపి రెండు నుండి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ రోజు గరిష్టంగా అదిలాబాద్ లో 38.8 కనిష్టంగా హైదరాబాద్ లో 33.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. కాగా, నిన్న తెలంగాణ లోని ఆదిలాబాద్, భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్, లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైందని పేర్కొంది.ఇదిలా ఉంటే ఈ అకాల వర్షాలు అన్నదాతలకు కష్టాలను మిగిల్చాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ వర్షాల కారణంగా వందల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలో వర్షం, ఈదురుగాలులకు మొక్కజొన్న పంట పాడైపోయింది. మామిడి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు. మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం కరివేన గ్రామంలో వనగండ్ల వానతో వరి చేను దెబ్బతింది. చేతికొచ్చిన పంట పాడవడంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు.అటు ఏపీలోనూ పలు జిల్లాలో అకాల వర్షం కారణంగా రైతులు పంట నష్టపోయారు. పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలంలో భారీగా అరటిపంటకు నష్టం వాటిల్లింది. 2 వేల ఎకరాల్లోని పంట దెబ్బతిందని రైతులు తెలిపారు. కడప, అనంతపురం, సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోనూ పంట నష్టం సంభవించింది.

డీలిమిటేషన్‌పై కాంగ్రెస్సే చట్టాలు చేసింది

మొదటిపేజీ తరువాయి..

సరికాదన్నారు.డీలిమిటేషన్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి), మాజీ మంత్రి కేటీఆర్ కలిసి దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. లేని అంశాన్ని భూతద్దంలో చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు.డీలిమిటేషన్‌పై రేవంత్‌రెడ్డి, కేటీఆర్ కలిసి దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. నిన్నటి చెన్నై సదస్సులో ప్రాంతీయ పార్టీల స్వప్రయోజనాలే కనిపించాయని కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధికారం కోసం తహతహలాడుతోందని.. దేశంలో లేని సమస్యను సృష్టించి బీజేపీ, కేంద్రానికి వ్యతిరేకంగా సమావేశం నిర్వహిస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ ల పాత బంధం బయటపడిందని ఆయన అన్నారు. డీలిమిటేషన్ విధివిధానాలపై ఇంకా చర్చనే జరగలేదని, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. దక్షిణాది ప్రజలకు అన్యాయం జరుగుతోందని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు. దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. తమిళనాడులో కుటుంబ, కుంభకోణ పాలన జరుగుతోందని ఆయన విమర్శించారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడులో బీజేపీ మరింత బలపడుతోందని, కాంగ్రెస్ పాలిత మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు వస్తే బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. అన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి జరగాలని కేంద్ర ప్రభుత్వం కోరుకుంటోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని అన్నారు. పునర్విభజనకు సంబంధించి 2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని చెప్పారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానం రాలేదన్నారు. "తమిళనాడు సీఎం, తమిళనాడులోని కొన్ని పార్టీలు ఈరోజు చెన్నైలో సమావేశం నిర్వహించారు. అది కాంగ్రెస్ పార్టీ అయినా, డీఎంకె అయినా , బీఆర్ఎస్ అయినా, కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన పై ఇంకా ఏదైనా చర్చ నిర్వహించిందా? తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ 4.5ఏళ్లుగా పాలిస్తూ పూర్తిగా అవినీతిలో మునిగిపోయారు. రాబోయే ఎన్నికల్లో తమిళనాడు ప్రజలు ఆయన్ను వ్యతిరేకిస్తున్నారు. దీనిని పక్కదారి పట్టించేందుకే బీజేపీని నిందించడం ద్వారా పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ పేరుతో ఆయన సమావేశం నిర్వహిస్తున్నారు . సమస్య డీలిమిటేషన్, మాతృభాష లేదా స్థానిక భాషనా? అని నేను ప్రజలను అడగాలనుకుంటున్నాను. బీజేపీ అన్ని ప్రాంతాలకు న్యాయం చేస్తుంది' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.తమిళనాడులో డీఎంకే, ముఖ్యమంత్రి స్టాలిన్ కుటుంబ పాలనపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. రూ.700 కోట్ల లిక్కర్ స్కాంతో సహా పలు కుంభకోణాలు బయటపడడం ఆ వ్యతిరేకతను పెంచుతున్నాయన్నారు. ప్రజల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు జాతీయ విద్య విధానంలో త్రిభాషా సూత్రాన్ని చూపి, హిందీని బలవంతంగా రుద్దుతున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

లిక్కర్ దొంగలు అంతా కలిశారు

మొదటిపేజీ తరువాయి..

వెనుకబడ్డ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు వంటి జిల్లాల ప్రాతినిధ్యం చాలా తక్కువ. అంత మాత్రాన అసెంబ్లీలో వాటికి ప్రాతినిధ్యం ఉండకూడదా ? ఇదెక్కడికి దిక్కుమాలిన ప్రతిపాదన? దక్షిణాది పేరుతో రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ ను అడ్డుకునే కుట్రలు చేయడమేంది?" అని ఫైర్ అయ్యారు. కరీంనగర్ లోని శుభం గార్డెన్ లో ఆదివారం మధ్యాహ్నం తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. టీచర్ల దమ్మేందో, తపస్ అనే ఉపాధ్యాయ సంఘం తలుచుకుంటే ఏమైతదో మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చూపించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులారా... మీరంతా ఏ సంఘంవైపు చూడకండి. జాతీయవాద భావజాలం, టీచర్ల కోసం కొట్లాడే ఏకైక సంఘం తపస్. ఆ సంఘంలోనే చేరాలని కోరుతున్నా. మీకోసం కొట్లాడేది, దెబ్బలు తినేది, జైలుకు కూడా పోయేందుకు వెనుకాడని నాయకులు తపస్ మాత్రమే. అందుకే తపస్ బలపర్చిన అభ్యర్థి మల్క కొమరయ్యకు టిక్కెట్ ఇప్పించి సునాయాసంగా గెలిపించింది. తపస్ ను రాష్ట్రంలో నెంబర్ వన్ సంఘంగా మార్చి తీరుతాం. తెలంగాణ సాధనలో టీచర్ల, ఉద్యోగుల పాత్ర మరువలేం. 42 రోజుల సకల జనుల సమ్మె చేసి తెగించి కొట్లాడి రాష్ట్రం సాధించుకున్నరు. కానీ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ అప్పుల పాలైంది. కేసీఆర్ కుటుంబ పాలనతో సర్వ నాశనమైంది. బీదర్ లో ఒక ప్రింటింగ్ ప్రెస్ లో దొంగ నోట్లు ముద్రిస్తారు. అది బీఆర్ఎస్ నేతది. ఆ ప్రింటింగ్ ప్రెస్ ను మూసివేసేందుకు రాష్ట్ర పోలీసులు వెళితే... బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు ఫోన్ చేసి అక్కడికి వెళ్లొద్దని ఆదేశాలు జారీ చేశారు. గత ఎన్నికల్లో పంచిన నోట్లన్నీ దొంగ నోట్లే. కాంగ్రెస్ కు అధికారం అప్పగిస్తే ఏం ఒరిగింది? కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల్లో మునిగిపోయిందని చెప్పారు రేవంత్ రెడ్డి. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను తీర్చడంతోపాటు 6 గ్యారంటీలను కూడా అమలు చేసి తీరుతామని ప్రకటించారు. కానీ ఏమైంది? 15 నెలలుగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను దారుణంగా వంచిస్తూనే ఉన్నడు. విద్యాశాఖకు అసలు మంత్రి కూడా లేదు. ఆయనే ఆ శాఖ మంత్రిగా ఉన్నా టీచర్లకు ఒరిగిందేమీ లేదు. కేంద్రం ప్రతి 6 నెలలకు ఒకసారి డీఏ ఇస్తోంది... ప్రధాని మోదీపై విషం కక్కే కాంగ్రెస్ ప్రభుత్వం 5 డీఏలు ఎందుకు పెండింగ్ లో పెట్టారు? మరో 3 నెలలైతే జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. టీచర్ల, ఉద్యోగుల పెండింగ్ బిల్స్ మొత్తం రూ.8వే

ముదిరాజులను బీసీ డీ నుంచి బీసీఏ లోకి మార్చాలి

- తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలి
- ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ముదిరాజ్

స్టేషన్ ఘనపూర్, మార్చి 23 నియోజకవర్గం రిపోర్టర్ (ప్రజాజ్యోతి) : అభయహస్తంలో పేర్కొన్న జీవో నెంబర్ 15, తేదీ 19 ఫిబ్రవరి 2009 ప్రకారం ముదిరాజులను బిసి డి నుండి బీసీ ఏ లోకి మార్చడం జరగాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్ర బీసీ కమిషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున పై హామీని అమలు చేయడానికి ప్రభుత్వం సహకరించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ముదిరాజ్ కోరారు. ముదిరాజుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత ప్రాచీన అధిక జనాభా గల కులమైన ముదిరాజులం సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామని అన్నారు. ప్రభుత్వం చేసిన సమగ్ర కులగనలలో ముదిరాజులే ఎక్కువ ఉన్నారని తేలడం జరిగిందన్నారు. అలాంటి ముదిరాజులు సమాజంలోని సామాజిక, ఆర్థిక,రాజకీయ, రంగాలలో ఇంత తక్కువ స్థాయిలో ప్రాతినిధ్యం ఉన్న విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. 2023 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో లో మీరు ఇచ్చిన హామీల ప్రకారం ముదిరాజుల సమ స్యలు పరిష్కరించాలన్నారు. ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటు చేస్తూ ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలి పారు ఈ సొసైటీ కి సంవత్సరానికి 1000 కోట్ల నిధులు ప్రభుత్వం కేటాయించాలని విజ్ఞప్తిచేశారు.మత్స్యకారు ల హక్కులకు సంబంధించి మత్స్యకార సామాజిక వర్గాల మధ్య పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్క రించేందుకు తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పా టు చేయాలని, మత్స్య సంపద అభివృద్ధి అమలుకై 1000 కోట్ల నిధులు మంజూరు చేసి 75 శాతం సబ్సిడీ తో సంక్షేమ పథకాలు చేపట్టాలని కోరారు. తెలంగాణ మత్స్య అభివృద్ధ కోసం తెలంగాణ మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్, పాలక మండలి నియమించాలని కోరారు. మత్స్య పారిశ్రామి క సహకార సంఘాల ఎన్నికల కమిటీలు సంపూర్ణంగా పూర్తి చేయాలని, హైదరాబాద్ కోక పేటలో చేపట్టిన నిర్మాణానికి ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేయించాలని, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం 100% మత్స్యకారులకు చేరే విధంగా పంపిణీ చేపట్టా లని, దానికి సమానమైన నగదును సొసైటీలకు అంద జేయాలని రాజకీయ రంగంలో ముదిరాజు ప్రాతినిధ్యం పెంచడానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, తెలం గాణ శాసనమండలిలో మూడు స్థానాలు, రాజ్యసభ లో ఒక స్థానం, 10% కార్పోరేషన్లలో ముదిరాజులను చైర్మన్లుగా నియమించాలని కోరారు. పై సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ నీల రాజు, జిల్లా కార్యదర్శి కట్ల సదానందం, స్టేషన్ ఘన్పూర్ మత్స్య సొసైటీ చైర్మన్ నీల సోమన్న,మండల గౌరవఅధ్యక్షుడు ముదిరాజ్ మహాసభ నాయకులు గొడుగు శ్రీనివాస్, లింగనబోయిన శ్రీనివాస్,పెసరు సారయ్య, నారబోయి న గోపాల్, నీల రాజు, నీల పర్శరాములు, నీల సాంబ రాజు, పొన్నం నాగరాజు, రఘు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పి.ఎ సి ఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బచ్చల స్వామి (38) స,, ఆర్థిక ఇబ్బందులతో జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా ఎంజీఎం లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతిడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా మృతదేహాన్ని సందర్శించి 4000 వేళా ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు.

ఘనంగా "తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం" జన్మదిన వేడుకలు..

- కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన ఎస్సి సెల్ మండల అధ్యక్షులు గుండేటి రాజుకుమార్

సంగెం,మార్చి23(ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం జన్మదిన వేడుకలు ఎస్సి సెల్ మండల అధ్యక్షులు గుండేటి రాజుకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేయడం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆగపాటి రాజు ఏపీఆర్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గుండేటి శ్రీకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అప్పాల కవిత,గ్రామ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్,సంగెం గ్రామ ప్రధాన కార్యదర్శి పోలబోయిన శ్రీనివాస్,పులి సాంబయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నల్లతీగల రవి,మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు మునుకుంట్ల మోహన్,మైనార్టీ నాయకులు ఎండి షకీల్,కాంగ్రెస్ నాయకులు గుండేటి శ్రీనివాస్,నమిండ్ల ఏలీయా,కోదాటి సమ్మయ్య,పేర్ల రాజు,నల్లా రాజు,రావుల కిరణ్,పులి రాజశేఖర్,రైతు సరసయ్య తదితరులు పాల్గొన్నారు.

జనహిత అన్నపూర్ణ 323వ సారి అన్నదాన కార్యక్రమం

గుమాస శివప్రసాద్ జయంతి సందర్భంగా అన్నదానం

బెల్లంపల్లి, మార్చి 23(ప్రజాజ్యోతి) : జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 323 వ సారి ఆదివారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని నేటికీ 323 వ సారి దాతల కోరిక మేరకు దాత మాల గురిజాల గ్రామ వాస్తవ్యులు గుమాస శివప్రసాద్ జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్ర మంలో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిం దని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవం తం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మరియు మిత్రులు మరియు జనహిత సేవా సమితి కార్యనిర్వా హక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షరాలు హనుమాండ్ల రమాదేవి, గౌరవ సలహాదారులు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, నిచ్చకోల గురుస్వామి,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ శత జయంతి ఉత్సవాలు

బెల్లంపల్లి, మార్చి 23(ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి పట్టణంలోని బాశెట్టి గంగారం విజ్ఞాన్ భవన్ సిపిఐ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బెల్లంపల్లి నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేణి శంకర్ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925లో కాన్పూర్లో ఆవిర్భవించినదని సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా శతజయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై వారు మాట్లాడుతూ దేశంలో మతోన్మాద బిజెపి పార్టీ భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలను దెబ్బతీస్తూ నియోజకవర్గాల డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని చట్టసభల్లో తగ్గించే విధంగా కుట్రలు పన్నుతున్నదన్నారు మరియు రైతు చట్టాలను తుంగలో తొక్కుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బడా పెట్టుబడి దారి వ్యవస్థకు కొమ్ముకాస్తూ బ్యాంకులను లోన్ల పేరుతో లూటీ చేస్తూ తమకు అనుకూలంగా ఉన్న వ్యాపారవేత్తలను గ్రీన్ కార్పెట్ పరిచి విదేశాలకు తరలిస్తూ భారతదేశ ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారని వారన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, దాగం మల్లేష్, బికేఎంయు జాతీయ సమితి సభ్యులు అక్క పెల్లి బాబు, పట్టణ సహాయ కార్యదర్శి కొంకుల రాజేష్, తాండూర్ మండల కార్యదర్శి సాలిగామ సంతోష్, బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్ర మాణిక్యం, డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు డిఆర్ శ్రీధర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బొల్లం సోని, జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం, లింగాల అమృత, బియ్యాల ఉపేందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, కాసిపేట 1 ఫిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీనారాయణ, కాసిపేట 2 ఫిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్ మహిళా సమైక్య నాయకురాలు గుండా సరోజ తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ మోటివేటర్ అవార్డు అందుకొన్నాన్

బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్

వాంకిడి, మార్చ్ 23 ప్రజా జ్యోతి : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాని మారు మూల ప్రాంతములోని దళిత గ్రామాల్లో అంబేద్కర్, బుద్ధుడి ఆశయాలను ప్రచారం చేయడంలో చురుకైన పాత్ర పోషించి నందుకుగాను భారతీయ బౌద్ధ మహాసభ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ బెస్ట్ మొటివెటర్ అవార్డును అందించడం జరిగిందని బి ఎస్ ఐ జాతీయ అధ్యక్షులు చంద్ర బోధి పాటిల్ తెలిపారు.ఈ నెల 22న భూటాన్ దేశంలోని తోషి యిడ్ వంగ్ హోటల్ భారతీయ బౌద్ధ మహాసభ మరియు అంతర్ జాతీయ అసోసియేషన్ ఆఫ్ బుద్ధిష్ట్ టూర్ అప్పరేటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ జాతీయ బుద్ధిష్ట్ కాన్ఫరెన్స్ మరియు ఇంటర్ నేషనల్ డే ఆఫ్ హ్యాపీనెస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ యుజిసి చైర్మెన్ ఎస్ కె తొరాడ్,భారతీయ బౌద్ధ మహాసభ జాతీయ అధ్యక్షులు చంద్ర బోధి పాటిల్,ప్రొఫెసర్ రిక్క, అబ్బో ఇంటర్ నేషనల్ చైర్మెన్ లక్షమయ్య,ప్రొఫెసర్ కుంజన్ ల చేతుల మీదుగా ఈ అవార్డును ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ అవార్డు అందుకొన్న సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, ప్రపంచ శాంతి దూత తతాగత్ భగవాన్ బుద్ధ జ్ఞాన మార్గాన్ని, సమానత్వ సమాజం కొరకు, ప్రశాంత జీవితం కొరకు జీవితాంతం ప్రచారం చేస్తానని అన్నారు. నా భార్య ఎన్కే వాణి, కుటుంబ సభ్యులు, వాంకిడి మండల బౌద్ధ సమాజ పెద్దలు, అంబేద్కర్ సంఘం, సిద్దార్థ యువజన సంఘాలు, రామబాయి మహిళ మండలి,జిల్లా బౌదులు ఇచ్చిన ప్రోత్సహం తోనే ఈ అవార్డు అందుకొన్నానని పేర్కొన్నాను. జిల్లా ప్రజలు ఇచ్చిన ప్రోత్సాహం తో ఈ అవార్డుకు ఎంపిక చేసిన భారతీయ బౌద్ధ మహాసభ జాతీయ అధ్యక్షులు చంద్ర బోధి పాటిల్, ప్రధాన మనోజ్, రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ పరంథాములు గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

దన్నూరు బి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతా

బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్

బోథ్, మార్చి 23 (ప్రజా జ్యోతి) : బోథ్ మండలంలోని ధన్నూరు బి గ్రామంలో ఆదివారం ఆడే గజేందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి తో కలిసి సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మమాట్లాడుతూ ప్రజా పాలనలో ధన్నుర్ బి గ్రామానికి నాలుగు కోట్ల నిధులు ఐదేళ్లలో సర్వాంగ సుందరంగా ధన్నూర్ బి గ్రామం గ్రామ మధ్యలో ఉన్న కాలువ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాను అన్నట్లు తెలిపారు. ధన్నూర్ బి గ్రామాన్ని రానున్న నాలుగు సంవత్సరాలలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్ది సర్వాంగ సుందరంగా తయారు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద దాదాపు 8 లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు పనులకు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలు భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఈ గ్రామం పై ప్రత్యేక దృష్టి పెట్టారని త్వరలోనే ఈ గ్రామానికి వచ్చి బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు గ్రామానికి కావలసిన అంగన్వాడి కేంద్రాలు, లైబ్రరీ, ఇందిరమ్మ ఇండ్లు తదితర పనులను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు ఇప్పటికే ఈ గ్రామానికి నాలుగు కోట్ల రూపాయల వరకు ప్రభుత్వ నిధులు మంజూరు చేయడం జరిగిందని,ఈ గ్రామం అన్ని రంగాల్లో ముందుందని అందుకే గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎల్మ వినయ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యళ్ళ ఇంద్రారెడ్డి, మహమ్మద్ అబ్రార్, పిఎసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, మాజీ సర్పంచ్ చాకలి భూదేవి ఆడేల్లు, రమణారెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ ఉపధ్యక్షుడు సుద్దుల అరుణ్ రెడ్డి, సీనియర్ నాయకులు భోజన్న, పాల శంకర్, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

పోలీసులు మీకోసం...

బేజ్జూర్, మార్చి 23 (ప్రజాజ్యోతి) : మండలకేంద్రంనుండి కమ్మర్ గాం వేళ్ళే దారిలో అటవి ప్రాంతంలో ఉన్నా మానికాదేవార సమీపంలో చేతిపంపు పనిచేయడంలేదు. స్పందించినా ఎస్సై ప్రవీణ్ కుమార్.రిపేరు చేయించారు. దింతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ చాలామంది భక్తులు వస్తుంటారు. ప్రజా సేవలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామాని తేలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రేచినీలో ఇల్లు దగ్ధం

బెల్లంపల్లి, మార్చి 23(ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా :తాండూర్ మండలంలోని రేచిని గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం దండే మల్లన్నకు చెందిన గూనపెంకల ఇల్లు దగ్ధమైంది సంఘటన స్థలానికి ఫైర్ ఇంజన్ రావడం జరిగింది. మంటల్లో సామాను, నగదు బంగారం కాలిభూడిదయ్యాయి. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. కట్టు బట్టలతో రోడ్డున పడ్డ కుటుంబం. ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని బాధిత కుంటంబం వేడుకుంటున్నారు.

యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

బోథ్, మార్చి 23 (ప్రజా జ్యోతి) : భారతదేశ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని టీజీవీపీ నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి నీ బోథ్ మండల కేంద్రంలో భగత్ సింగ్ విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బోథ్ నియోజకవర్గ కో కన్వీనర్ ఉ ల్లెంగుల సతీష్ మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తును కాపాడుకోవడం కోసం దేశంలో ఉన్న విద్యార్థులు, యువకులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మరో స్వతంత్ర పోరాటానికి యువతీ, యువకులు, ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ అందించిన దేశ రక్షణకై పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు తరుణ్, సంతోష్, ఆదికేశవ, రామ నాయుడు, కళ్యాణ్, కిషోర్, శివ, సురేష్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం కృషి

బెల్లంపల్లి, మార్చి 23(ప్రజాజ్యోతి) : బెల్లంపల్లి పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పాఠశాల నందు తెలంగాణ ప్రభుత్వం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి, ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డీఎంఎచ్ఓ అనిత,డాక్టర్ యశ్వంత్ రావు, ఆర్‌బియస్‌కె, అధికారులు, ప్రిన్సిపల్, మహిళ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పత్తి చేనులో గంజాయి మొక్కల సాగు

ప్రజాజ్యోతి మార్చి 23(చెన్నూర్) : అధికంగా డబ్బులు సంపాదిం చాలన్న ఆశతో ఓ రైతు తను కౌలు చేస్తున్న పత్తిచేనులో రెండు నిషేధిత గంజాయి మొక్కలను సాగు చేసి పోలీసులకు అడ్డంగా దొరికిపో యాడు. వివరాల్లోకి వెళితే చెన్నూరు సీఐ దేవేందర్ రావు తెలిపిన వివవరాల ప్రకారం చెన్నూరు మండలం ఎర్రగుంటపల్లె గ్రామానికి చెందిన జనగామ గట్టుమల్లు అనే కౌలు రైతు కొమ్మెర శివారులోని రెండు ఎకరాల చేనును కౌలుకు తీసుకొని అందులో పత్తి సాగు చేశాడని, డబ్బు అధికంగా సంపాదించాలనే దురాశతో అందులో రెండు గంజాయి మొక్కలు సాగుచేసాడన్నాడని, నిందితున్ని పట్టుకొని ప్రశ్నించగా గంజాయి ఏపుగా పెరిగిన తరువాత ఆకులను ఎండబెట్టి గంజాయి సేవించే వారికి అమ్మే ప్రయత్నం చేస్తున్నట్లు సీఐ దేవేందర్ రావు పేర్కొన్నారు. అనంతరం గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండుకి తరలించారు.

వైభవంగా పోచమ్మ బోనాలు

వాజేడు, మార్చి 23, ప్రజాజ్యోతి : ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పోచమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం సందర్భంగా ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, బోనాలను సమర్పించి కొబ్బరికాయలు కొట్టి కోళ్ళని మ్రొక్కి భక్తులు మొక్కుబడులను చెల్లించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ పోచమ్మ బోనాల ఉత్సవాన్ని ఉగాది ముందువచ్చే ఆదివారం రోజున జరుపుకుంటామని భక్తులు తెలిపారు. పోచమ్మ గుడి పరిసరాలన్నీ అమ్మవారి నామస్మరణలతో మార్మోగాయి.

బాధిత కుటుంబానికి అండగా స్నేహితులు

దేవరుప్పుల మార్చి 23, (ప్రజాజ్యోతి) : దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామానికి చెందిన వారాల కొమురయ్య మృతి చెందారు. కొమురయ్య కొడుకు పరమేష్ తో చిన్నప్పుడు చదువుకున్న తోటి స్నేహితులు ఆదివారం కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 100 కేజీల బియ్యాన్ని, నిత్యవసర వస్తువులను అందజేసే మానవత్వం చాటుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం కల్పించారు. పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం విజయవంతం

– సమాజ సేవలో టీం రామ్ చరణ్ సంస్థ ఎప్పుడూ ముందుంటుంది: డాక్టర్ మణికంఠ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 23 (ప్రజా జ్యోతి): ఆదివారం సినీ నటుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో టీం రామ్ చరణ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుబంధంతో మఖ్తల్ రాంచరణ్ టీం సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇట్టి రక్తదాన శిబిరాన్ని మఖ్తల్ రాంచరణ్ టీం సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మెగా అభిమానులు,యువకులతో కలిసి రూబెన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. నిర్వహించినటువంటి రక్తదాన శిబిరంలో మెగా అభిమానులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తం డొనేట్ చేశారు. ఈ సందర్భంగా మఖ్తల్ రాంచరణ్ టీం సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ సినీ నటుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలన్న ఉద్దేశంతో పలు ఆసుపత్రిలను ఎంపిక చేస్తున్న సమయంలో మారుమూల నియోజకవర్గమైన మఖ్తల్ కు అవకాశం రావడం చాలా సంతోషకరమని ఈ అవకాశం కల్పించిన టీం రామ్ చరణ్ సంస్థ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో టీం రామ్ చరణ్ టీం సభ్యులు నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేయుటకు ముందుంటుందని ఈరోజు నిర్వహించిన రక్తదాన శిబిరంలో వచ్చినటువంటి 55 యూనిట్ల రక్తాన్ని ప్రైవేటు సంస్థలకు ఇవ్వకుండా ఈ ప్రాంతంలో వారికి ఉపయోగపడే విధంగా నారాయణపేట ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రాజేష్ గౌడ్,రాజు,హన్మంతు, బాల్ రెడ్డి, శక్తి ఫౌండేషన్ నిర్వాహకులు శివప్రసాద్ రెడ్డి,రామన్న గౌడ్,భీమేష్, శ్రీను, లోకేష్, శ్యామ్, వెంకటేష్, చెన్నయ్య గౌడ్,రవి, గోవింద్, శివప్రసాద్ రెడ్డి, అరవింద్, అంజి, మెగా అభిమానులు, వివిధ పార్టీ రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకే విమర్శలు

– ప్రభుత్వం తనదైన అసెంబ్లీలో ప్రజల గొంతుకైనా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

– యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మల్లేపల్లి రవీందర్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 23 (ప్రజా జ్యోతి): బిఆర్ఎస్ గత పదివేల పాలనలో మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడకపోగా ప్రజల సమస్యలను ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు అలాంటిది నేడు దినదినంగా మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏదైనా సరే ప్రజల సమస్యలపై చర్చించాల్సిందే అన్న భావనతో నియోజకవర్గ పేద ప్రజల సమస్యలపై అసెంబ్లీలో చర్చించిన ఘనత మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రజా నాయకుడు డాక్టర్ వాకిటి శ్రీహరికే దక్కిందని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లేపల్లి రవీందర్ ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నూతనంగా ఏర్పడ్డ నారాయణపేట జిల్లాలో మఖ్తల్ నియోజకవర్గం ఒకటి ఈ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాలలో ఏ ఒక్క గ్రామంలో కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి సంవత్సరమైనప్పటికీ నియోజకవర్గం లో అతి జరగలేదు ఇది జరగలేదు అంటూ ప్రజలను చీటింగ్ మాటికి ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నేతలకు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కనబడటం లేదా అని వారిని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. గత 10 ఏళ్ల పాలన కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో మఖ్తల్ శాసనసభ్యులు వాకిడి శ్రీహరి నేతృత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందన్న విషయం మీకు తెలుసు అన్నారు. జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రభుత్వంపై ఎమ్మెల్యేపై నిందలు వేయడం సరైంది కాదన్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరిగిన ప్రతిసారి తనకు లభించిన కొద్దిపాటి సమయంలో అసెంబ్లీలో మఖ్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను ఎండ కడుతూ గొర్రెల పంపిణీలో కానీ చేప పిల్లల విషయంలో కానీ ప్రజలను మోసం చేసిన విధానం పైన బీసీ ప్రజల జీవన విధానాన్ని కళ్ళకు కట్టినట్టు ప్రభుత్వానికి వివరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం తాను ప్రభుత్వంలో ఉండి కూడా బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన సమస్యల పైన ముఖ్యంగా గొర్రెల పంపిణీలో కురువ యాదవులకు జరిగిన అన్యాయాలను సరిదిద్దాలని రిజర్వాయర్లలో చేప పిల్లలు నాణ్యత పైన ఎక్కడో ఉన్న ఆంధ్రా కాంట్రాక్టర్ల దుర్మార్గాల పై చేప పిల్లల పంపిణీ విధానాన్ని పేద ప్రజల ఆత్మాభిమానాన్ని కళ్ళకు కట్టినట్టు వివరించి ఈ ప్రభుత్వంలోనైనా ఇటువంటి విధానాలను సవరించుకోవాలని అసెంబ్లీ సాక్షిగా తన గళాన్ని వినిపించిన ప్రజా నాయకుడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షల్ని తెలియజేయడం జరిగింది అంతేకాకుండా గతంలో మఖ్తల్ అంటేనే తెలియని దుర్మార్గ పరిస్థితుల్లో ఉన్నప్పటికీ ఈ ప్రాంత ప్రజలు ఉన్నారంటే దానికి కారణం ఎవరు ఇటువంటి పరిస్థితుల నుండి మఖ్తల్ అంటేనే అభివృద్ధి మఖ్తల్ అనే స్థాయికి ఈ ప్రాంతం గుర్తొచ్చే పరిస్థితి ఏర్పడింది. గెలిచిన 15 నెలల కాలంలోనే ఈ ప్రాంత అభివృద్ధి పైన ఎంతో పోరాడి నిత్యం సమస్యల పైన అభివృద్ధి పైనే తన ధ్యాస మఖ్తల్ అభివృద్ధిలో 150 పడకల ఆసుపత్రి మరియు ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిధుల కేటాయింపు కోర్టు మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంతే కాకుండా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు సంఘం బండ బండ పగలగొట్టడానికి కావాల్సిన నిధులు నిత్యం భూ నిర్వాసితులకు కోసం మంత్రులను కలిసిన విధానం ఇవన్నీ ప్రతిపక్ష పార్టీలకు కనపడవా మఖ్తల్ నుండి నారాయణపేటకు ప్రధాన రహదారి విస్తరణ కోర్టు రావడం కోసం తన క్యాంపు కార్యాలయాన్ని కూడా కోర్టు కోసం అప్పగించి విధానం ఎవరి కోసం ఈ ప్రాంత ప్రజల కోసం అనే విషయాన్ని ప్రతిపక్ష నాయకులు గుర్తుంచుకోవాలని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లేపల్లి రవీందర్ అన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం కోసం

యువతి, యువకులు దరఖాస్తు చేసుకోండి

– జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్

కల్వకుర్తి,మార్చ్ 23 (ప్రజా జ్యోతి): తెలంగాణ యువత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, రూ.6 వేల కోట్లతో ప్రారంభించిన ఈ రాజీవ్ యువ వికాసం పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన యువకులకు లక్ష నుండి రూ.4 లక్షల రుణం మంజూరు చేయనుంది ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.వచ్చే నెల ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, మొత్తాన్ని బట్టి 60 నుంచి 80 శాతం వరకు సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని, ఈ పథకం ద్వారా తెలంగాణవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారని, నాగర్ కర్నూల్ జిల్లా యువత దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్ తెలిపారు.

నాగర్ కర్నూలు జిల్లాలో పెరుగుతున్న గరష్ట ఉష్ణోగ్ర

- కొల్లాపూర్‌లో అధికంగా 38 డిగ్రీలు
- తాడూరులో స్వల్పంగా 31 డిగ్రీలు
- మధ్యాహ్నం వేల బయటికి వెళ్లొద్దు
- వడదెబ్బ కేసులకు ప్రత్యేక ఏర్పాట్లు
- జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి

నాగర్ కర్నూల్, మారుతి 24 ప్రజా జ్యోతి నాగర్ కర్నూలు జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి ఆదివారం మధ్యాహ్నం అత్యధితంగా కొల్లాపూర్ పట్టణం లో 38 డిగ్రీలు, బొందలపల్లిలో 35 డిగ్రీలు,తోటపల్లి,వెల్దండ 34 డిగ్రీలు,అమ్రాబాద్ 32 డిగ్రీలు నమోదు కాగా అత్యల్పంగా తాడూరు మండల కేంద్రంలో 31 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయినట్లు వాతావరణ శాఖ తెలిపింది.

– మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లొద్దు:

– జిల్లా వైద్యాధికారి డాక్టర్.స్వరాజ్యలక్ష్మి

వేసవికాలం ప్రారంభమై రోజురోజుకు ఎండలు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడ దెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్.స్వరాజ్యలక్ష్మి అన్నారు.ముఖ్యంగా చిన్నారులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వీలైనంతవరకు మధ్యాహ్నం వేళల్లో ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు పాటిస్తూ,పెరిగిన ఎండల తీవ్రత నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.జిల్లాలో ఎవరైనా వడదెబ్బ బారిన పడితే వెంటనే ఆలస్యం చేయకుండా జిల్లా ఆసుపత్రిలో, పి హెచ్ సి కేంద్రాలలో చేర్పించాలన్నారు.జిల్లాలో ప్రజలు వడదెబ్బ పాడిన పడకుండా ఉండేందుకు వైద్యశాఖ ముందస్తు ఏర్పాట్లు చేసిందని,ఇప్పటికే ఆశ,ఏఎన్ఎం,మెడికల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించి టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించడం జరిగిందన్నారు.అదేవిదంగా ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు అవసరమైన ఓ.ఆర్.ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచి ఏఎన్ఎం, ఆశాల ద్వారా క్షేత్రస్థాయిలో పంపిణీ చేస్తున్నామని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు, ఇటుక బట్టీల్లో పనిచేసే కూలీలు,ఎండలో ఎక్కువ సమయం పనిచేసే కూలీలు మధ్యాహ్నం వేళల్లో పనిచేయకుండా ఉండాలని,ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని అన్నారు.వడ దెబ్బ బాధితుల కోసం జనరల్ ఆస్పత్రిలో పది పడకలు,జిల్లాలోని పి.హెచ్.సి కేంద్రాల్లో మూడు పడకల చొప్పున ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవసరమైన మందులు,కూలింగ్ ప్యాడ్స్,బాడీ స్పాంజ్,ఫీవర్ కంట్రోల్ డ్రగ్స్ ను అందుబాటులో ఉంచడం జరిగిందని,తీవ్రమైన ఎండలు,వేడిమి కారణంగా శరీరం డిహైడ్రేషన్ వల్ల వడదెబ్బకు గురి అయ్యే ప్రమాదం ఉందని,దీనిపై అవగాహన పెంచుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకొంటు ఎప్పటికప్పుడు నీటిని ఎక్కువగా ఎక్కువగా తాగాలన్నారు.ముఖ్యం గా వృద్ధులు,చిన్నారులు, గర్భిణులు,బాలింతలు దీర్ఘకాల వ్యాధి గ్రస్తులు మధ్యాహ్నం బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.జిల్లాలో వేసవికాలంలో వడదెబ్బ నిర్మూలనకు ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని,ఎక్కడైన వడ దెబ్బ కేసులు గుర్తిస్తే వెంటనే రిపోర్టు చేయడం జరుగుతుందని వడదెబ్బసోకిన వ్యక్తికి కేవలం గంటలోపు గోల్డెన్ హవర్ లో ఆసుపత్రికి చేర్పిస్తే వెంటనే రికవరీ చేసేందుకు అవకాశం ఉంటుందని నిర్లక్ష్యం వహించి ఆలస్యం చేస్తే పరిస్థితి ప్రమాద కరంగా మారుతుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా వడదెబ్బ బాధితుల అత్యవసర సంప్రదింపులకు హెల్ప్ లైన్ నెం. 9866756825 సంప్రదించాలని ఆమె కోరారు.

సీఈఐఆర్ ద్వారా ట్రస్ట్ చేసి

పోగొట్టుకున్న ఫోన్‌ను అప్పగించిన ఎస్సై స్రవంతి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (దోమకొండ) మార్చి 23. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం పోగొట్టుకున్న ఫోన్ ను సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి బాధితురాలు పద్మకు ఫోను అప్పగించిన ఎస్ఐ స్రవంతి. ఫోన్ పోయిందనీ దోమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి అప్పగించడం జరిగిందని ఆదివారం తెలిపారు. ఎవరైనా ఫోను పోగొట్టుకున్నట్లయితే సిఈఐఆర్‌కి అప్లై చేసుకోవాలి లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వాలని తెలిపారు.

కొత్తగా ఎన్నికైన అఖిల భారత

పద్మశాలి సంఘం కార్యదర్శి డా పానుగంటి బాలాజీకి ఘన సన్మానం

గద్వాల మార్చి 23(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఆదివారం పాలమూరు జిల్లా కేంద్రంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పద్మశాలి సమావేశంలో ఆదివారం రోజున అఖిల భారత పద్మశాలి సేవా సంఘం కమిటీలో పాలమూరు జిల్లాకు చెందిన డాక్టర్ పానుగంటి బాలాజీని అఖిలభారత పద్మశాలి సంఘం కార్యదర్శిగా నియమితులైనందున ప్రమాణ స్వీకారం,సన్మాన కార్యక్రమము జరిగినది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు కందగంట్ల స్వామి,తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు కామూర్త మురళి,అఖిల భారత పద్మశాలి కార్యదర్శి గడ్డం జగనాథం,తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి కార్యదర్శి రామచంద్రారావు, తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి ఉపాధ్యక్షులు గద్వాల జిల్లా అధ్యక్షులు పులిపాటి వెంకటేశు ,తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి గౌరవాధ్యక్షులు సత్యం,మహిళా అధ్యక్షురాలు వనం ఝాన్సీ,అఖిల భారత పద్మశాలి కమిటీ సభ్యులు భాస్కర్,తెలంగాణ పద్మశాలి కార్యదర్శి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొబ్బరి వెంకటహరి,పాలమూరు పద్మశాలి సేవా సంఘం కమిటీ సభ్యులు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నాగుల వెంకటేశ్వర్లు,భీంపల్లి శ్రీకాంత్,మరియు పద్మశాలి కుల బాంధవులు అందరూ ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ సమావేశంలో పులిపాటి వెంకటేశు మాట్లాడుతూ,డాక్టర్ పానుగంటి బాలరాజుకి శుభాకాంక్షలు తెలియజేస్తూ,పద్మశాలి విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని,పేద విద్యార్థులకు పై చదువులు చదువు కోవడానికి ఆర్థికంగా ప్రోత్సహించాలని ఒక సమావేశంలో తెలియజేశారు. పద్మశాలి కమ్యూనిటీలో ఉన్నవారు రాజకీయంగా రాబోయే స్థానిక ఎలక్షన్లో పద్మశాలియులకు అత్యధికంగా స్థానాల కొరకు పోరాడాలి.అన్ని పార్టీలో ఉన్న పద్మశాలీలకు రాజకీయంగా ఎదిగే విధంగా బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు.

కాసుల బాలరాజ్ కాంగ్రెస్

నాయకుల గురించి అబద్ధాలు మాట్లాడుతున్నారు

– మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్!

(ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ మార్చ్ 23. బీర్కూరు మండలం దామరంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇక్బాల్ ఎస్ డి ఎఫ్ నిధులు రూ. 15 లక్షలతో షాదిఖానా నిర్మాణం చేపడితే బిల్లులు ఇప్పించకుండా ఇబ్బందులకు గురి చేయడంతోనే గుండెపోటుతో మృతి చెందారని మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ అన్నారు. ఆదివారం బీర్కూరు మండలం మల్లాపూర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇక్బాల్ నాలుగు నెలల నుంచి అనారోగ్యంతో ఉండి మృతి చెందారని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ తప్పుడు సమాచారం ఇస్తున్నారని మండిపడ్డారు. ఇక్బాల్ కొన్ని రోజుల క్రితం వరకు అందరితో కార్యకర్తలతో ఇఫ్తార్ విందులో పాల్గొని కొన్ని శుభకార్యాలలో కూడా పాల్గొన్నాడని ఆయనకు ఎలాంటి అనారోగ్యం లేదని మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం వలననే హార్ట్ స్టోకు వచ్చిందని అన్నారు. మంచి హోదాలో ఉన్న కాసుల బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల గురించి తప్పుగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలందరికీ సమన్యాయం చేస్తామని అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి 1994 నుంచి 2023 వరకు ప్రతి ఎన్నికల్లో ఒక్క రూపాయి ఆశించకుండా పనిచేశానని, రూ. కోట్లు సంపాదించానని కాసుల బాలరాజ్ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఇల్లీగల్ గా ఒక్క రూపాయి సంపాదించిన నేను దేనికైనా సిద్ధమని మండిపడ్డారు. ఈ సమావేశంలో మంత్రి గణేష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సేన ఆధ్వర్యంలో

భగత్ సింగ్‌కి కొవ్వొత్తులతో ఘన నివాళి

– ఉరికాంబను ముద్దాడిన భరతమాత ముద్దుబిడ్డ భగత్ సింగ్

– కొత్మీర్కర్ వినయ్ కుమార్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 23. కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో భరతమాత ముద్దుబిడ్డ భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం అయన చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో అగ్రనాయకుడిగా నిల్చిన మహానాయకుడు అన్నారు. ఆయన జీవితం, పోరాటం, ఆలోచనలు ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య దృక్పథాన్ని, మానవ హక్కుల రక్షణను ప్రోత్సహించాయి. భగత్ సింగ్ ధైర్యం, త్యాగం, స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం సమాజంలో మార్పు కోసం, అసమానతలకు వ్యతిరేకంగా నిలబడడానికి, యువతను ప్రేరేపించాయి అన్నారు.భగత్ సింగ్ యొక్క పోరాటం కేవలం బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూల్చడమే కాకుండా, భారతదేశంలోని అన్ని వర్గాలకు స్వాతంత్ర్యం, స్వేచ్ఛ,న్యాయం కోసం తన జీవితం అర్పించిన మహానాయకుడిగా ప్రపంచం చరిత్రలో నిలిచారు. ఆయన చూపించిన మార్గంలో యువత ఉత్సాహంగా, ధైర్యంగా ముందుకు సాగాలని, సమాజంలో నిజమైన మార్పు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు సురేష్, నాగరాజు, గోరవ్, కళ్యాణ్, జాదవ్, శ్రీకాంత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

– గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు బాలనర్సు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 23. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఈనెల 25 న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామ పంచాయితీ కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్ గౌడ్, జిల్లా అధ్యక్షులు బాలనర్సు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామ పంచాయతీ కార్మికుల కు ప్రభుత్వం మే వేతనాలు ఇస్తామని చెప్పి 15 నెలలు కావస్తున్నా ఈనాటికీ పట్టించుకోవడం లేదని, ప్రభుత్వం అసెంబ్లీ లో చర్చించి గ్రామ పంచాయతీ సిబ్బంది ని పర్మినెంట్ చేయాలని, వేతనాలు ప్రభుత్వం మే ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలి చాలని వేతనం తో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించలంటె పోరాటాలె శరణ్యం అని కావున జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికులు ఈ నెల 25 న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమం ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

రామారెడ్డి మార్చ్ 23 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందిన తోటి మిత్రుడు బిట్ల రవి అకాల మరణం చెందడం తో అతని కుటుంబానికి స్నేహితులు 10000/- రూపాయలు ఆర్థిక సాయం మరియు 50 కిలోల బియ్యం అందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నర్సారెడ్డి, దోమల శ్రీధర్, డాక్టర్ సుధాకర్,కాముని కృష్ణ, గుర్జకుంట స్వామి, భూపతి నాగరాజు,కట్లేకుంట రవి, కుశన్నోల్ల రాజయ్య పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి, మార్చి 23, ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం దుబ్బతండా గ్రామంలో దేదావత్ తార్యా ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ వెంకన్న, రంగారెడ్డి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి, మార్చి 23, ప్రజా జ్యోతి : రాయపర్తి మండలం కొలనపల్లి గ్రామంలో బి.జె.పి నాయకులు వాసం ప్రశాంత్ తండ్రి మరణించిన వార్త తెలుసుకొని వారింటికి వెళ్లి పరామర్శించిన ఆర్థిక సాయం చేసిన బి.జె.పి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి(కె.ఏస్.అర్) ఈ కార్యక్రమంలోబి.జె.పి రాయపర్తి మండలం అధ్యక్షుడు నూనె అనిల్. జనరల్ సెక్రటరీ నవీన్. బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్. బీజేవైఎం రాయపర్తి మండలం అధ్యక్షుడు మంచల సుమన్. బీజేవైఎం మండలం సెక్రటరీ జక్కుల సందీప్ తదిరులు పాల్గొన్నారు.

ఆలకుంట్ల వెంకన్నను ఆసుపత్రిలో పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి, మార్చి 23, ప్రజా జ్యోతి : రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అలకుంట్ల వెంకన్నకు ఆరెపల్లి ఎం.ఏస్.అర్. హాస్పిటల్‌లో హార్ట్ ప్రాబ్లమ్‌తో స్టంట్ వేయగా, ఆదివారం హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో వారి వెంట కొండూరు గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణ పథకంను సద్వినియోగం చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి వాసుదేవారెడ్డి

రేగొండ ప్రజాజ్యోతి మార్చి 23 : వ్యవసాయ యంత్రికరణ పథకం సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ క్రింద వ్యవసాయ యంత్ర పరికరాలకు ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 గాను మహిళ ఎస్సీ,ఎస్టీ మరియు జనరల్ రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి బ్యాటరీ, స్పేయర్స్ -4 తైవాన్ స్పేయర్స్ -4 రోటవేటర్స్ -2 కల్టివేటర్స్ - 2 మరియు పవర్ టిల్లర్ -1 కేటాయించడం జరిగిందని ఇట్టి పథకానికి ఆసక్తి కలిగిన మహిళ రైతులు దరఖాస్తు తో పాటు కొత్తగా జారీ చేసిన పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు, కులదృవీకరణ పథకం ట్రాక్టర్ కు సంబంధించిన రైతులు పరికరాల కై రిజిస్ట్రేషన్ పేపర్స్ తో ఫోటో జత చేసి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఈనెల 26 తేదీలోగా సమర్పించాలని పేర్కొన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

వేముల శంకర్‌కు డాక్టరేట్ అవార్డు

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 23 : జిల్లా కేంద్రంలోని మిరాకిల్ వాలంటరీ ఆర్గనైజషన్ ద్వారా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ఐటీ మాస్టర్ డైరెక్టర్ వేముల శంకర్‌కు డాక్టరేట్ ఆవార్డు వరించింది. ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటి, ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఆర్గనైజేషన్ (యూఎస్ఏ) గౌరవ డాక్టరేట్‌ను అందించింది. జిల్లా కేంద్రంలో గత 11 సంవత్సరాలు ప్రతి సంవత్సరం 350-400 యూనిట్ల రక్తాన్ని ఎంజీఎం ఆసుపత్రికి అందిస్తూ, వేలాది ప్రాణాలను రక్షిస్తున్నారు. అవయవదానం అవశ్యకతపై విద్యా సంస్థలలో అవగహణ కార్యక్రమాలు, ప్రచార యాత్రలు నిర్వహించారు. హరిత హారం కార్యక్రమాల్లో పాల్గొని 5వేల మొక్కలను నాటించి 8,900వేల మంది ఉచిత కంప్యూటర్ శిక్షణ, 4వేల మందికి వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించారు. ఏప్రిల్ 17వ తేదిన హైదరాబాద్‌లో ఈ ప్రతిష్టాత్మక డాక్టరేట్ అవార్డును అందించనున్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొని అందరు కృషి చేసిందుకు ఈ అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు.

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో పెద్దపట్నం

ఐనవోలు మార్చి 23 (ప్రజా జ్యోతి): హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు 2025 సం. రము జాతర చివరి ఆదివారం బలిజ మేడలమ్మ,గొల్లకేతమ్మ సామెత మల్లికార్జున స్వామి కళ్యాణం, ఒగ్గు పుజరులచే పెద్ద పట్నం 50 .50 విస్తీర్ణంతో సుమారు ఆరవై మంది ఒగ్గు పూజారులతో 6గం.లు శ్రమించి పెద్దపట్నం వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, టీ.జి క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు దంపతులు ,ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు, పాతర్లపాటి శ్రీనివాస్ అయినవోలు మధుకర్ శర్మ, వేద పండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి,అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ,నందనం మధు శర్మ,పాతర్లపాటి నరేష్ శర్మ, నందనం మధు శర్మ, ఉప్పుల శ్రీనివాస్, దేవేందర్ ఒగ్గు పూజారులు మజ్జిగ మహేందర్ మజ్జిగ రాజయ్య, మజ్జిగ అశోక్ తదితర ఒగ్గువారు,మాజీ చైర్మన్ మునిగాల సంపత్ కుమార్ దంపతులు మరియు అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు యుగాది కాల సూచికల క్యాలెండర్ను ఆవిష్కరణ..

దేవదాయ ధర్మదాయ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు కొండ సురేఖ..

ఎల్కతుర్తి మార్చి 23 (ప్రజా జ్యోతి) : దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు కొండ సురేఖ చేతుల మీదగా త్రైత సిద్ధాంత భగవద్గీత విశ్వావసు నామ సంవత్సర కాలసూచికల తెలుగు యుగాది క్యాలెండర్ ను మినిస్టర్ హౌస్ కొండ సురేఖ నివాసం జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 5 హైదరాబాద్ నందు వారి స్వగృహంలో ఆదివారం రోజున ఆవిష్కరించారు. ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామానికి చెందిన శ్రీ పశుపతినాథ్ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు దూప దీప నైవేద్య సంఘం హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎల్కతూర్తి మండల అధ్యక్షులు త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి హిందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి. యుగాది కాలసూచిక క్యాలెండర్ (త్రైత శకం-47)లను పంపిణీ చేశారు. అనంతరం సిద్ధాంతి మాట్లాడుతూ. ఆత్మజ్ఞానం తెలుగు పండుగల విశిష్టత మరియు తెలుగు నెలల విశిష్టత త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారంతో పాటు ప్రతి సమస్యకు పరిష్కారం మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరచి స్వామి వారు రచించడం జరిగిందన్నారు మంత్రివర్యులు కొండ సురేఖ ఎంతో ఆసక్తిగా కాలసూచికలో విషయాలను అడిగి తెలుసుకుని తెలుగు భాష కనుమరుగైపోతున్నటువంటి సమయంలో స్వచ్ఛమైన తెలుగు భాషలో ఈ కాలసూచికలో అందించిన స్వామివారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి సభ్యులు పాల్గొన్నారు.

గో-ఆధారిత వ్యవసాయ సాగుపై రైతులు దృష్టి సారించాలి

- రిటైర్డ్ వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త జలపతిరావు..
- జెబిడి వ్యవసాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు..

దామెర, మార్చి 23 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో రైతులు ఆధునిక సాంకేతిక రంగంలో వ్యవసాయ పద్ధతులు పాటించడంతోపాటు గో-ఆదారిత వ్యవసాయ సాగు పట్ల రైతులు మొగ్గు చూపాలని రిటైర్డ్ వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త జలపతిరావు అన్నారు. జయశంకర్, భూపాలపల్లి జిల్లా (జె బి డి) వ్యవసాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గూడపాడ్ ఎన్ ఎస్ ఆర్ గార్డెన్‌లో జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు ఆధ్వర్యంలో రైతులతో అవగాహన సదస్సు జరిగింది. ఈ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా రిటైర్డ్ వ్యవసాయ శాస్త్రవేత్త జలపతిరావు పాల్గొనగా, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మరావు, జోర్దార్ రాములు, జిల్లాల నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు (ఖమ్మం) ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ పి ఆర్ ఓ శరత్ (నెల సాగు యాంకర్) రాజేశ్వరరావు, లింగంపల్లి ప్రసాద్ రావు, బాబురావు, పలువురు సొసైటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వ్యవసాయ సంఘం సొసైటీ నాయకులు, రైతులు, ప్రముఖ వ్యవసాయ శాఖ నిపుణులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ముందుగా వ్యవసాయ సంక్షేమ సంఘం అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు ఆధ్వర్యంలో వ్యవసాయ రంగానికి ప్రత్యక్షంగా పరోక్షంగా కృషిచేసిన వారిని ఉగాది పురస్కారాల సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. రైతు అవగాహన సదస్సుకు ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో జరిగిన రైతు సదస్సుకు సేంద్రియ, గో-ఆధారిత, వర్మీ కంఫర్ట్ ఎరువులతో రైతులు సాగు చేసి పండించిన వరి ధాన్యాన్ని, బియ్యం ను, పలు రకాల పూలతో తయారుచేసిన సుగంధద్రవ్యాలు, ఆయుర్వేదంతో తయారుచేసిన పలు రకాల మెడిసిన్ తో కూడిన ఎగ్జిబిషన్ ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయ శాస్త్రవేత్త జలపతిరావు మాట్లాడుతూ, రాను రాను వ్యవసాయ పంటలకు రైతులు ఉచ్చలవిడిగా రసాయన ఎరువులను పురుగుమందులను వాడడంతో భూమి సారం తగ్గడంతో పాటు, ప్రజలకు కూడా కొంతమేర నష్టం జరుగుతుందని అన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు గో ఆధారిత వ్యవసాయ పంటలను కూడా రైతులు అలవాటు చేసుకోవాలని, దానివలన రైతులకు కొంతమేర ఇబ్బంది ఏర్పడిన రాను రాను రైతుల రాబడి పెరుగుతుందని జలపతిరావు పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు తిరుపతిరావు సాంద్రీయ, గో-ఆదారిత సాగుపట్ల అనేక విధాలుగా కృషి చేయడం అభినందనీయమన్నారు. గో- ఆదారిత వ్యవసాయ పద్ధతులతో రైతులకు లాభదాయం ప్రజలకు ఆరోగ్యకరంగా ఉండేందుకు కృషి చేస్తున్న తిరుపతిరావు కృషి ఫలించాలని పలువురు వ్యక్తులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. జిల్లాలతో పాటు రాష్ట్రాల్లో గో ఆధారిత వ్యవసాయ సాగు పెరిగి, ముల్కనూరి రైతు సొసైటీ సంఘం ల అభివృద్ధి చెందాలని పలువురు కోరుకున్నారు. జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు తిరుపతిరావు ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం రైతు బీమా పథకాలతో పాటు, నేల సాగు పరిశీలన పంటల సాగు, విత్తనాలు కొంతమేర తగ్గించి ఇవ్వడంతో పాటు ఉచితంగా సభ్యత్వం తీసుకున్న వారికి అందజేయడం అభినందనీయమన్నారు. సొసైటీ అభివృద్ధికి వ్యవసాయ రంగ నిపుణులు వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు ప్రజాప్రతినిధులు తమ వంతు కృషి అందించాలని జిల్లా అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు ఈ సందర్భంగా కోరారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు

- త్రాగునీరు, సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- మిషన్ భగీరథ, మిషన్ కాకతీయల ద్వారా ఇంటింటికి - త్రాగునీరు, సాగునీరు, అందించిన ఘనత బి.ఆర్.ఎస్ ది

రాయపర్తి మార్చి 23 ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆదివారం బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు కార్దురి రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి చలివేంద్రంను ప్రారంభించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వం ఆరు గ్యారెంటీలు అమలులో ఫెయిల్ అయిందన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయకు, మండల పార్టీ కార్యదర్శి పూస మధు, మాజీ జెడ్పిటిసి రఘు కుమార్ గౌడ్, నాయకులు సంతోష్ గౌడ్ మాజీ ఎంపిటిసి రామ్ చందర్, చందు రాము, యూసఫ్, రంగారెడ్డి, కార్దురి రత్నాకర్ రెడ్డి,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ అనుకూల వినాశనకర విధానాలకు ఐక్య పోరాటాలే ప్రత్యామ్నాయం

• మత యుద్ధోన్మాదాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం • ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట/మార్చి23/ప్రజాజ్యోతి : స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్య పరిరక్షణకై వినాశనకర దోపిడి మతోన్మాద యుద్ధోన్మాద విధానాల పాలనను వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపనకు ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడమే ఏకైక ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు నర్సంపేట పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో కామ్రేడ్ బైరబోయిన నరసయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం పెచ్చరిల్లిపోతూ పాలస్తీనా ఇజ్రాయిల్ లాటిన్ అమెరికా లాంటి తదితర దేశాలలో యుద్ధాలను రెచ్చగొడుతున్నదని వేలాది మంది ప్రాణాలను బలి తీసుకుంటుందని ట్రంపు చర్యలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు వెనుకబడిన దేశాల అభివృద్ధికి పెను ప్రమాదంగా మారిందని అలాంటి అమెరికా ట్రంపు చర్యలకు మోడీ ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు. ఒకే దేశం ఒకే అంటూ అంటూ జమిలి ఎన్నికల విధానానికి తెరలేపి నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలను నియంతృత్వంగా తమ స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు మోడీ ప్రభుత్వం తాపత్రయపడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం దారిద్ర్యం ఆకలి చావులు విపరీతంగా పెరిగి విద్యా వైద్యం కనీస వసతులు తగ్గిపోతున్నాయని ఇందుకు మోడీ ప్రభుత్వ వినాశనకర విధానాలే కారణమని ప్రజల్లో వ్యతిరేకత రాకుండా మతం భాష ప్రాంతంలను ముందు పెట్టి రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆశా జనకమైన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా పాలన కొనసాగిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలందరిని సమీకరించి ఉద్యమించడమే ఏకైక ప్రత్యామ్నాయమని పిలుపునిచ్చారు.

ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి : ఈరోజు విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లా 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

చిరుప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలను త్రుణప్రాయంగా వదిలిన భగత్ సింగ్ రాజ్ గురు దేవ్ జీవితాలు నేటి యువతకు ఎంతో ఆదర్శమని వారి అడుగుజాడల్లో ప్రమాదంలో ఉన్న దేశ సమైక్యత సమగ్రతను లౌకికత్వాన్ని కాపాడడానికి నడుం బిగించాలని పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల పట్టణ నాయకులు ఎండి ఆరిఫ్ చొప్పరి పద్మ పోలేపాక రాజు జన్ను విజయ కొర్ర బుచ్చయ్య రాజేందర్ అజయ్ సరోజన తదితరులు పాల్గొన్నారు.

గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

నర్సంపేట/మార్చి23/ప్రజాజ్యోతి : సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఏటూరునాగారం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేది: 04-04-2025 శుక్రవారం రోజున ఉదయం. 10.00 గంటలకు గిరిజన భవన్, హనుమకొండ నందు జాబ్ మేళా చేపట్టనున్నట్లు పీ.ఓ తెలిపారు. విద్యారత 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ. పి.జి. ఐటిఐ, డిప్లొమా, బి. ఫార్మసి, ఎం. పార్మసి, డి. ఫార్మసి, ఏఎన్ఎం, జిఎన్ఎం. యంబిఏ. యంసిఏ, బిటెక్ చదివి ఉన్నవాళ్లు అరులుగా తెలిపారు. కావున ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు తమ యొక్క బయోడేటా,విద్యారత జిరాక్స్ ప్రతులతో తేది: 04-04-2025 శుక్రవారం రోజున ఉదయం. 10.00 గంటలకు గిరిజన భవన్, హనుమకొండ నందు జరుగు జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నందు హాజరు కావలసినదిగా చిత్రా మిశ్రా ఐ.ఎ.యస్., ప్రాజెక్టు అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

హసన్ పర్తిలో రోడ్డు ప్రమాదం

ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి

హసన్ పర్తి, మార్చి-23(ప్రజాజ్యోతి): హసన్ పర్తి మండల కేంద్రం లో చెరువు మూల మలుపు వద్ద టిప్పర్ మరియు ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీ కొట్టడం వల్ల సీతంపేట వాస్తవ్యులు దుర్గం పవన్ కళ్యాణ్ మరియు బొతు మహేష్ ఇద్దరు 22 సంవత్సరాల వయస్సు కలిగి నేతకాని కులానికి చెందిన వీరు హసన్ పర్తి నుండి సీతంపేట కి వెళ్తున్న క్రమంలో హుజురాబాద్ వైపు నుండి వస్తున్న టిప్పర్ ఢీ కొనడం వల్ల ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఘటనా స్థలానికి చేరుకున్న హసన్ పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని రెండు కిలోమీటర్లు మోసుకెళ్లిన గ్రామస్తులు

నెక్కొండ, మార్చి 23 (ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అజ్మీర మంగ్య తండా గ్రామానికి భూక్య మంగ్య తండ్రి భూక్యా భిల్య (35) కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగాడు. గ్రామస్తులు మెరుగైన వైద్య కోసం 108 వాహనంలో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంగ్య తండా కి రోడ్డు మార్గం సరిగా లేక దాదాపు రెండు కిలోమీటర్ల దూరం పురుగుల మందు తాగిన వ్యక్తిని గ్రామస్తులు మోసుకెళ్లి 108 వాహనం ఎక్కించారు. ప్రాణాపాయ స్థితిలో ప్రాణాలను కాపాడుకోవడానికి కనీసం 108 వాహనం రావడానికి కూడా సరియైన రోడ్డు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డ గ్రామస్తులు. ఎప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే నాణ్యమైన రోడ్లు వేయాలని వేడుకున్నారు.

నవ వధూవరులకు ఆశీర్వాదం

కొడకండ్ల,మార్చి 23 (ప్రజాజ్యోతి) : మండలంలోని గిర్ని తండా గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ధరావత్ కిషన్ కుమార్తె వివాహం ఆదివారం జరగగా ఈ వివాహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గిర్ని తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధీర్ నాయక్, మైదం చెరువు తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు సిద్దు నాయక్, హేమని నాయక్, రవి నాయక్, సోమన్న నాయక్‌తో పాటు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో గ్రామాలకు మహర్ధశ : సురేష్ నాయక్

కొడకండ్ల రూరల్, మార్చి 23 (ప్రజాజ్యోతి) : మండలంలోని రేగుల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మరబోయిన శివకుమార్ అధ్యక్షతన ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన సిసి రోడ్డును ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రెడ్డిల ఆదేనుసారం ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ కొబ్బరి కాయలు కొట్టి సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ప్రతి గ్రామ మారుమూల వార్డులలో ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథం లో నడిపించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మురారిశెట్టి అంజయ్య, కొడకండ్ల టౌన్ అధ్యక్షుడు కోల ముసురం రవీందర్, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికలే అభివృద్ధికి సోపానం

కొడకండ్ల/జనగామ, మార్చి 23 (ప్రజాజ్యోతి) : జమిలీ ఎన్నికలే భారత అభివృద్ధికి సోపానమని బిజెపి జిల్లా అధ్యక్షుడు చౌడ రమేష్ అన్నారు. ఆదివారం మండల అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన చౌడ రమేష్ మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే జెమిలి ఎన్నికల నిర్వహణతోనే సాధ్యమని, కాంగ్రెస్ పాలనలో దేశం అస్తిత్వం పాలు కావడానికి ప్రధాన కారణం పార్లమెంట్ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలలో అస్థిరత తీసుకు రాకపోవడంతో దేశంలో ప్రతి రెండు నెలలకోసారి ఎన్నికలు జరగడం వల్ల దేశ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మండలంలోని లక్ష్మక్కపల్లి, రామన్నగూడెం, మొంద్రాయి, రామవరం గ్రామాలలో చెన్నూరు రిజర్వాయర్ పూర్తి చేయకపోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి వరి పంటలు ఎండిపోవడంతో రైతులు త్రీవ నష్టపోవడం జరుగుతుందని తక్షణమే నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల నగదు తక్షణ సాయం కింద అందించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి, జమిలి ఎన్నికల జిల్లా కన్వీనర్ లక్ష్మీనరసయ్య, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సుంకరనేని కోటేశ్వర్, మోడపల్లి సోమన్న, రాయలపు కన్నయ్య,, ముంజాల శ్రీనివాస్, శ్రీనివాస్, ధారావత్ శ్రీనివాస్ నాయక్, వనిత నాయక్, దామర ఆంజనేయులు, బోయిని మహేష్, శాఖపురం సంపదయ, ఉప్పుల మహేష్, అర్జున్, సిహెచ్ రమేష్, లక్ష్మణ్, రమేష్, బోయిన కమలాకర్, బెల్లంకొండ ఉపేందర్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

4నెలలుగా దొరకని ఆచూకీ... సమాచారం ఉంటే చెప్పి సహకరించండి...!

– రూరల్ ఎస్ ఐ లక్ష్మయ్య

మిర్యాలగూడ, మార్చి 23,(ప్రజాజ్యోతి): అమ్మమ్మ ఇంటికి అని బయలుదేరిన యువకుడు అదృశ్యమయ్యాడు... నాలుగు నెలలు దాటిన ఇంకా అతని ఆచూకీ దొరకట్లేదు... ఏమాత్రం సమాచారం ఉన్న పోలీసులకు తెలిపి సహకరించాలన్నారు రూరల్ ఎస్సై లక్ష్మయ్య. ఆదివారం ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామానికి చెందిన బానోతు రాజేష్ (21) గత సంవత్సరం నవంబర్ 15వ తేదీన ఇంటి నుండి అతని అమ్మమ్మ ఊరు అయినా మైసమ్మకుంట తండాకు వెళుతున్నాను అని ఇంట్లో చెప్పి వెళ్లి అప్పటినుండి ఇంటికి తిరిగి రాలేదు. ఈ విషయంలో రాజేష్ తండ్రి అయిన బానోతు శ్రీను మూడు రోజుల తర్వాత 18 న రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతున్నదని, కానీ ఇప్పటికీ అతని ఆచూకీ తెలియ రాలేదన్నారు . అతని ఆచూకీ తెలిసిన వారు దయచేసి మిర్యాల గూడ రూరల్ ఎస్సై ఫోన్ నెంబర్ 8712670179 కు గానీ, రూరల్ సీఐ ఫోన్ నెంబర్ 8712670151 కు గాని తెలియజేసి సహకరించాలని కోరారు .

ప్రపంచ జల సంరక్షణ దినోత్సవం

నీరు లేకపోతే మానవుడికి మనుగడలేదు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 23(ప్రజాజ్యోతి): నీరు లేకపోతే మానవుడికి మనుగడ లేదని,ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రముఖ న్యాయవాది,గ్రీన్ క్లబ్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు

జే.శశిధర్ తెలిపారు.ఆదివారం ప్రపంచ జల సంరక్షణ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందిస్తూ ఇంకుడు గుంతల ఏర్పాటు,నీటి సంరక్షణకై అవగాహన కల్పించారు.ఇంటి గోడలపై స్టిక్కర్స్ అంటిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంటుందనీ పొదుపుగా నీటిని వాడుకోవాలన్నారు.ప్రతి ఒక్కరు తమ ఇళ్లలో ఇంకుడు గుంతలు ఏర్పరుచుకోవాలని,వర్షాకాలంలో వచ్చిన ప్రతి నీటి చుక్కను ఓడిసిపట్టి భూమిలో నీరు ఇంకే విధంగా ఏర్పాటు చేసుకోనీ,నీటి సాంద్రతను పెంపొందించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్ కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్ సభ్యులు వందనపు శ్రీదేవి మాడిశెట్టి శ్రీనివాస్,సోమ హేమమాలిని,దారం శ్రీనివాస్,దేవరశెట్టి నాగరాజు,కొక్కుల సంపత్,బంగారు పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్న గౌడ్

కోదాడ రూరల్ మార్చి 23 (ప్రజా జ్యోతి): ఇఫ్తార్ విందులో పాల్గొన్న సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, మరియు కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు చింతలపాటి

సురేష్, సహాయ కార్యదర్శి నూకప%శీ%గు గోపాలకృష్ణ , లక్ష్మణ్ , డాక్టర్ షాకీర్ పాషా రసూల్ నాగుల్ , సల్మాన్ , తోటి జర్నలిస్టు షేక్ నజీర్ తన నివాసంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో అంజన్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ముస్లిం సోదరలు కఠోరమైన దీక్షను భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు.హిందూ ముస్లిం భాయి భాయి అని అన్నారు.ముస్లింల ఏ పండుగలోనైన నేను కచ్చితంగా పాల్గొంటానని అదేవిధంగా హిందువుల ఏ పండగకైనా తోటి మైనార్టీ సోదరులకు నేను ఆహ్వానం పలుకుతానన్నారు. ముందుగా నా ముస్లిం తమ్ముళ్లకు అక్కలకు చెల్లెళ్లకు అందరికీ (రంజాన్ పండుగ) శుభాకాంక్షలు తెలియజేశారు ఇట్టి ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని మిత్రులందరికీ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ కిట్లు పంపిణీ

మిర్యాలగూడ, మార్చి 23,(ప్రజాజ్యోతి): ముస్లింలంతా రంజాన్ ఉపవాస దీక్షలను భక్తి, శ్రద్ధలతోనిర్వహించుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్

ఆకాంక్షించారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో జనయేత్రీ ఫౌండేషన్ కార్యాలయం లో120 నిరుపేద కుటుం బాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. కోవిడ్ సృష్టించిన కల్లోలం నుంచి లక్షలాది కుటుంబాలు ఇంకనూ కొలుకోలేదని అన్నారు. నిరుపేద ముస్లింలకు రంజాన్ పవిత్ర మాసంలో శక్తివంచన లేకుండా సాయం అందిం చేందుకు దాతలు ముందు కు రావాలని కోరారు. జిల్లా జనయేత్రీ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పల్లె కిషోర్ కుమార్, ముస్లిం మత పెద్ద ముఫ్తి ఇమ్రాన్ , జిల్లా కార్యదర్శి తాజ్ బాబా,జరీనా లు హాజరై మాట్లాడారు.నిబద్ధత, అంకిత భావంతో సేవలందించడంలో డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారన్నారు. ఓ వైపు వృత్తి ధర్మాన్ని అంకితభా వంతో నిర్వర్తిస్తూ సామాజి క సేవాకార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ప్రశంసిం చారు. ఇదే స్ఫూర్తితో సమాజంలో ప్రతి ఒక్కరూ నిరాశ్రయులకు, నిస్సహా యులకు నిర్భాగ్యులకు ఎంతో కొంత సహాయ సహకారాలు అందిస్తూ మానవ జన్మకు సార్థకత చేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమం లో యాదగిరి, అమీర్ అలీ, షాహిర్, రఫీ, సీతారాం, అవి రెండు సందీప్, రుబీనా, రుహీన, మేఘన, సుబ్రహ్మణ్యం సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

విప్లవాల వేగుచుక్కలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో యువత ముందుకు నడవాలి

– ఏఐవైఎఫ్, సిపిఐ నాయకులు

మిర్యాలగూడ, మార్చి 23,(ప్రజాజ్యోతి): రవి అస్త మించని బ్రిటిష్ సామ్రాజ్య వలస పాలకులకు వ్యతిరే కంగా జాతి ఆత్మగోషను గుండెల నిండా నింపుకొని తెల్ల దొరల ముందు మీసం మేలేసిన పౌరుషాగ్ని తో ఉరికొయ్యలనుముద్దాడిన స్వతంత్ర

సమరయోధులు మహాయోధులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో యువత ముందుకు పోవాలన్నారు అఖిల భారత యువజన సమాఖ్య డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధీరావత్ లింగా నాయక్ అన్నారు. ఆదివారం భగత్ సింగ్ సుఖ్ దేవ్ రాజ్ గురు వర్ధంతి కార్యక్రమం సందర్భంగామిర్యాలగూడ సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధీరవత్ లింగా నాయక్ ఆధ్వర్యం లో వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీ యులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు భారత స్వతంత్ర చరిత్రలో అరుణ తారలని లింగా నాయక్ కొనియాడారు. భారతదేశ స్వతంత్ర సాధనకు ఎందరో మహానుభావులు తమ ప్రాణాల ను నునుగు మీసాల వయసులోని త్యాగం చేశారని గుర్తు చేశారు.నాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించి ప్రాణాలు సైతం లెక్కచేయలేదని పేర్కొన్నారు. నేటి తరం యువత ప్రతి ఒక్కరు మహా యోధులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవుల బాటలో నడవాలని లింగ నాయక్ కొనియాడా రు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సిపిఐ మండల కార్యదర్శి ఎండి సయ్యద్,వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు వల%శీ%పట్ల వెంకన్న దామరచర్ల సహకార కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, నరసమ్మ,విజయమ్మ, అలివేలు,నాగమ్మ,జయ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా విప్లవ వీరులకు ఘన నివాళి

అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న నాయకులు

ఆలేరు, మార్చి 23(ప్రజా జ్యోతి): బ్రిటిష్ దాస్యశృంఖలాలను తెంచి స్వతంత్ర భారతదేశాన్ని సాధించేందుకు ప్రాణత్యాగం చేసిన విప్లవయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద నిర్వహించారు. సిపిఎం జెండా గద్దె వద్ద నాయకులు విప్లవ వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, పట్టణ నాయకులు మోరిగాడి రమేష్ మాట్లాడుతూ, భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య పోరాటంలో చిరస్మరణీయమైన వ్యక్తి. ఆయన బ్రిటిష్ పాలకులను గడగడలాడించడంతో పాటు, భవిష్యత్ భారతదేశానికి సోషలిజమే మార్గమని విశ్వసించారు. భారతదేశ అభివృద్ధికి మూఢనమ్మకాల నిర్మూలన అవసరం అని భావించి, మార్క్స్ సిద్ధాంతాలను అధ్యయనం చేశారు అని పేర్కొన్నారు.అంతేకాకుండా నేటి కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల్లో మూఢనమ్మకాలను, మతతత్వాన్ని ప్రోత్సహిస్తోంది. విద్యార్థులను కూడా మతతత్వం వైపు మళ్లించేలా పాఠ్యపుస్తకాల్లో మార్పులు చేస్తోంది. దీన్ని ప్రతిఘటించడం, భగత్ సింగ్ కలలుగన్న సమ సమాజాన్ని నిర్మించడమే ఆయనకు నిజమైన నివాళి అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేష్, తాళ్లపల్లి గణేష్, రాజేష్, కాసుల నరేష్, మోరిగాడి లక్ష్మణ్, మోరిగాడి అంజయ్య, యాసారపు ప్రసాద్, ఘనగాని

రాజు, బర్ల సిద్ధులు, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పుట్టల విద్యాసాగర్, సాయికుమార్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు పేదలకు పంపిణీ చేయాలి: గోదా శ్రీరాములు

ఆలేరు, మార్చి 23(ప్రజా జ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల కౌన్సిల్ సమావేశం ఆదివారం సిపిఐ మండల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ మండల అధ్యక్షుడు కందుల మధు అధ్యక్షత

వహించగా, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఆలేరు మండలంలోని ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని, ఇందుకు సంబంధించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొలనుపాక గ్రామంలో సర్వే నెంబర్ 8లో ఖాళీగా ఉన్న 2 ఎకరాల భూమిని పేదలకు కేటాయించాలని, అలాగే శ్రీనివాసపురం గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. కొల్లూరి గ్రామంలో లావణ్య భూములకు కూడా అధికారికంగా పట్టాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ భూముల కోసం పోరాటం కొనసాగిస్తాంగతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయకుండా గద్దె దిగిందని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 15 నెలలు గడిచినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేకపోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిపిఐ మద్దతు ఇచ్చిందని, ఇప్పటికైనా పేద ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు భూముల పంపిణీ అవసరం అన్నారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ఆలేరు మండలంలోని బీరప్ప గుడి వద్ద అర్హులైన పేదలకు పట్టాలు అందజేయాలని, బాదురుపేట గ్రామంలో కూడా పేదలకు మంజూరైన స్థలాలను చూపించి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం పేదల సంక్షేమంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, భూముల కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, సిపిఐ నాయకులు చౌడబోయిన పరుశరాములు, పొన్నబోయిన రవి, పోతు ప్రవీణ్, తేడు ఆంజనేయులు, గిరబోయిన స్వామి, జంగ సరళ, ఓదయ్య, మోతే భవాని, సంపత్, బుచ్చిగారి యాదమ్మ, గుండె మల్లయ్య, గుండె లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను విద్యార్థులు, యువత ముందుకు తీసుకెళ్లాలి: ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆలేరు, మార్చి 23(ప్రజాజ్యోతి): భారత స్వాతంత్ర్య పోరాట వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని, ఆదివారం ఆలేరు పట్టణంలోని బాలుర గిరిజన సంక్షేమ వసతి గృహంలో ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులతో కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్షుడు పుట్టల విద్యాసాగర్, కార్యదర్శి కాసుల నరేష్ లు మాట్లాడుతూ భగత్ సింగ్ విద్యార్థి దశ నుంచే విప్లవ మార్గాన్ని అనుసరించి బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన మహాయోధుడని పేర్కొన్నారు. సమాజంలో కుల, మత, ప్రాంత భేదాలను అధిగమించి సమానత్వం కోసం ఆయన పోరాడారని, 23 ఏళ్ల వయస్సులోనే ఉరి శిక్షను స్వీకరించి అమరులైన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమని తెలిపారు.నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని పిలుపు నిస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్యా విధానం (ఎన్ ఈ పి-2020) విద్యారంగాన్ని తిరోగమనం వైపు నడిపిస్తోందని, ఇది అశాస్త్రీయమైన మూఢనమ్మకాలను ప్రోత్సహించే విధంగా ఉందని ఎస్.ఎఫ్.ఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ ఆశయాల స్ఫూర్తితో విద్యార్థులు, యువత ఈ

విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, శ్రీనాథ్, కుమార్, మహేష్, రామ్, లక్ష్మణ్ తదితర హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులకు ధీటుగా "పోచంపల్లి బ్యాంక్"

భూదాన్ పోచంపల్లి, మార్చి 23 (ప్రజాజ్యోతి) పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 50వ సర్వసభ్య సమావేశము ఆదివారం పట్టణ కేంద్రంలోని డై హౌసులో బ్యాంకు చైర్మన్ తడక రమేష్

అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్ మాట్లాడుతూ బ్యాంకు యొక్క వాటాధనము తేదీ 3-03-2024 నాటికి 6.83 కోట్లు ఉండగా తేది 20-03-2025 నాటికి 8.51 కోట్లకు చేరినదని అలాగే డిపాజిట్లు తేది 31-03-2024 నాటికి 203.35 కోట్లు ఉండగా తేది 2003-2025 నాటికి 230.84 కోట్లు కలవని, బ్యాంకు మంజూరు చేసిన అప్పులు తేది 31.03.2024 నాటికి 122.01 కోట్లు ఉండగా తేది 20-03-2025 నాటికి 164.08 కోట్లుకు చేరినని ప్రస్తుతము 10 బ్రాంచీలతో కార్యకలాపములు సాగిస్తున్నదని మరొక 4 శాఖలు అతి త్వరలో తుర్కయంజాల్, ఇబ్రాహీంపట్నం, ఆమనగల్, కల్వకుర్తి పట్టణాలలో అతి త్వరలో ప్రారంభించనున్నామని, మరొక 8 నూతన శాఖలు ఏర్పాటు చేయుటకు ఆర్బీఐ అనుమంతులు మంజూరీ చేసినారని వచ్చే ఆర్థిక సంవత్సరం చివరినాటికి బ్యాంక్ యొక్క మొత్తం శాఖలు 22 నకు చేరనున్నదని హర్షం వ్యక్తం చేశారు. అలాగే బ్యాంకు సిఇఓ సీత

శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులకు ధీటుగా అధునాతన సేవలను అందిస్తున్నామని వీటిని ఖాతాదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసాలపట్ల ఖాతాదారులందరూ జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ డైరెక్టర్లు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం ఏలె హరిశంకర్ సూరేపల్లి రమేశ్ రాపాలు వేణు గుండు కావ్యమధు కర్నాటి భార్గవి కొండమడుగు ఎల్లస్వామి బిట్టు భాస్కర్ మక్తాల నర్సింహ్మ సీత హరినాథ్ సీత సత్యనారాయణ సిద్దగొని రంగయ్యగౌడ్ కుడికాల బాలనర్సింహ బోగ సిద్దిరాములు కొండ శంకరయ్య బోగ విష్ణు బండి యాదగిరి సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్ మేనేజర్ రచ్చ శ్రీనివాస్ మాజీ పాలకవర్గ సభ్యులు వ్యవస్థాపకులు ఖాతాదారులు వాటాదారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ కు మొండిచేయి.... అందాల పోటీలకు కోట్లు కేటాయిస్తున్న సర్కార్

– బిసి నేత జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ, మార్చి 23,(ప్రజాజ్యోతి): దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలా డుకోవడం సరికాదని వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబ ర్స్మెంట్ విడుదల చేయాల న్నారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్. ఆదివారం ఆయన మాట్లాడుతూ అందాల పోటీల

ఏర్పాటుకు పైసలుంటాయి కానీ ఫీజు రీయంబర్స్మెంట్ కు పైసలుండవా అని లింగంగౌడ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం అంటే పేద విద్యార్థులను విద్యకు దూరం చేసినట్టే అన్నారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగాపెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల పైచిలుకు ఫీజు బకాయిలను విడు దల చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగా ణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్ పాల్గొన్నారు.

సామాజిక సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

ప్రిన్సిపాల్ ఎస్ రామారావు

గరిడేపల్లి,మార్చి 23(ప్రజా జ్యోతి): ప్రతి ఒక్కరూ సామాజిక సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రామారావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం -1 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సేవ చేయటం మనందరి బాధ్యతని ఇలాంటి అవకాశాలు విద్యార్థి దశలోనే అలవాటు చేసుకోవాలన్నారు. మీ వంతు కృషిగా గ్రామంలో పరిశు భ్రత,ఆరోగ్యం పారిశుద్ధ్యం అవగాహన కల్పించాలని కొనియాడారు. ఈ

సేవా కార్యక్రమాలు విద్యార్థి భవిష్యత్తుకు పునాదులు వేస్తాయన్నారు.ఈ క్యాంపు ఈ రోజు నుండి ఈ నెల 29 వరకు ఏడు రోజులు కొనసాగుతున్నారు.ఈ కార్యక్రమంలో రాణి కుముదా హెచ్ఎం నాగమణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బి.నాగార్జున, ఎస్.బాలరాజు,జువాలజీ అధ్యాపకులు డా,నాగేష్, నా బి.సైదా నాయక్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్

కోదాడ టౌన్ ,మార్చి 23(ప్రజా జ్యోతి): ప్రజా చైతన్య వేదిక బాధ్యులు రాయపూడి వెంకటేశ్వరరావు పందిరి నాగిరెడ్డి పేర్కొన్నారు.. ఆదివారం ఎమ్మెస్ కళాశాలలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు.. విప్లవం వర్ధిల్లాలి సామ్రాజ్యవాదం నశించాలని ఇంగ్లాండ్ పార్లమెంటులో భగత్ సింగ్ తో పాటు రాజగురువు సుఖదేవులు నినాదాలు చేశారని పేర్కొన్నారు... నేడు మతోన్మాద శక్తులు సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు పన్నుతున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. స్వాతంత్రోద్యమంలో ఏమాత్రం పాత్రలేని మతోన్మాద శక్తులు రెచ్చగొట్టి నేడు మత ప్రమీయదేశంగా మార్చేందుకు కుయుక్తుల పన్నుతున్నారన్నారు..

దేశంలోని విద్యార్థి యువజన మేధావులు ఈ దుశ్చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.. ఈ సమావేశంలో హరి కిషన్ రావు బడుగుల సైదులు మస్తాన్ రాపర్తి రామ నరసయ్య రాఘవరెడ్డి రాధాకృష్ణ ఉదయగిరి వేణు అప్పిరెడ్డి బాబు జాఫర్ లక్ష్మీనారాయణ హనుమంతరావు కాజా రవి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అండగా నిలిచిన పదో తరగతి మిత్రులు

ఆత్మకూరు ఎం మార్చ్ 23(ప్రజా జ్యోతి) ఆత్మకూరు మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీ వాసులు రాగటి ఆదినారాయణ డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండగా మృతుడు ఆదినారాయణ పదో తరగతి స్నేహితులు 2000-2001 బ్యాచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు వారు 70,000 రూ.లు నగదు ఆర్థిక సహాయాన్ని అందచేసి ప్రగాఢ సానుబూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో చెరుకు వెంకటేశ్వర్లు, రాగటి సత్యనారాయణ, యేలగంధుల శ్రీనివాస్, ఎద్దు మచ్చగిరి, యాస రవి, మురారిశెట్టి వేంకటేశ్వర్లు, పొన్నబోయిన మహేష్, కుర్రెముల ప్రసాద్, బూడిద రాజు, మేకపోతుల స్వామి, బబ్బురి నాగరాజు, మహేశ్వరం అనంద్, వెల్మకన్నె ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక, మొరం మాఫియా ఆగడాలు కరిగిపోతున్న గుట్టలు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి(బిచ్కుంద) మార్చి 23. ప్రకృతి పట్ల కనికరం లేదు.. పర్యావరణం పట్ల పట్టింపు లేదు.. చట్టాలు, న్యాయాలు, యంత్రాంగం, ప్రభుత్వం, శిక్షలు ఇవంటే భయం అసలే లేదు. మా వెనకాల అధికారం ఉంది.. అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధుల అండదండలున్నాయనే ధీమాతో తెగిస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా చట్టాలను చుట్టబండలుగా మార్చి ప్రకృతి వనరులను కొల్లగొడుతున్నారు. అడ్డొచ్చిన అధికారులను, మీడియాను, ఏ వ్యవస్థనైనా పచ్చనోట్లతో నోరు మూయిస్తున్నారు. బహిరంగంగా అన్ని వ్యవస్థలను కొనేసి చేయాల్సిన పనులు ఎంచక్కా చేసుకుంటున్నారు.పట్టపగలే ప్రజాస్వామ్యం నవ్వులపాలవుతున్నా ప్రజాప్రతినిధులకు పట్టింపు లేదు.. అధికారులకు పట్టింపు లేదు. దీంతో వాగుల్లో, నదుల్లో ఇసుక మాయమవుతోంది. మొరం గుట్టలు రోజుల వ్యవధిలోనే మైదానాలు గా మారుతున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రభుత్వ పెద్దల సహకారంతో ఇష్టారీతిన అక్రమ వ్యాపారాలు చేస్తూ కోట్లాది రూపాలయ ఖనిజ సంపదను కొల్లగొడుతున్నారు. ప్రభుత్వ ఖజానాలో జమ కావలసిన ధనాన్ని దర్జాగా ఖద్దరు నేతలు కాజేస్తున్నారు. బిచ్కుంద మండలంలో ఇసుక, మొరం దందాలపై ప్రతి నెలా రూ. లక్షల్లో సంపాదిస్తున్నారని అనధికారిక అంచనా.

రెచ్చిపోతున్న ఇసుక, మొరం మాఫియా..

బిచ్కుంద మండలంలో ఇసుక, మొరం మాఫియా రోజు రోజుకూ రెచ్చిపోతోంది.. అధికార పార్టీ నేతల అండదండలతో అడ్డూ అదుపూ లేకుండా ప్రతి నెలా రూ. లక్షల్లో ఇసుక, మొరం రవాణా చేస్తుంది. కామారెడ్డి, జిల్లా బిచ్కుంద మండలంలోని మంజీరా నది పరివాహక గ్రామాల్లో విచ్చలవిడిగా ఇసుకను జేసీబీలు పెట్టి తవ్వుతున్నారు. ఆయా గ్రామాల ప్రజలను, పలుకుబడి ఉన్న నేతలను, వివిధ రాజకీయ పార్టీల నాయకులను ముడుపులతో మేనేజ్ చేసి దర్జాగా వారి అక్రమ ఇసుక దందాను సాగిస్తున్నారు. అధికారులకు, ప్రతినెలా వేలల్లో ముడుపులు ఇస్తూ ఎక్కడా ఎలాంటి అవాంతరాలు ఎదురవకుండా ఇసుక దందాను మూడు టిప్పర్లు.. ఆరు ట్రాక్టర్ల చందంగా వ్యాపారాన్ని నిరాటకంగా కొనసాగిస్తున్నారు. బిచ్కుంద మండల పరిధిలోని పూల్కల్, హాస్గుల్ , షెట్లూర్,ఖత్గవ్ గ్రామాలలో మంజీరా నది పరివాహక ప్రాంతాల్లోని ఇసుక రీచ్ ల నుండి విచ్చల విడిగా నిర్భీతిగా ఇసుకను దొంగిలిస్తున్నారు. బిచ్కుంద మండలంలోని పూల్కల్, హాస్గుల్, షెట్లూర్,ఖత్గవ్ ప్రాంతాల నుండి ఎలాంటి అధికారిక అనుమతులు లేకున్నా, నిబంధనలు, నిషేధాలెన్నున్నా ఎవడ్రా మమ్మల్నాపేదంటూ రాత్రీ, పగలు తేడా లేకుండా , ట్రాక్టర్ల తో ఇసుకను నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకే కాదు, కర్ణాటక, మహారాష్ట్రతో పాటు సరిహద్దు రాష్ట్రలకు కూడా ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక రీచ్ ల నుంచి అడ్డగోలుగా ఇసుకను తవ్వి వివిధ ప్రాంతాల్లో ఆ ఇసుకను గుట్టలుగా డంప్ చేస్తూ రాత్రి వేళల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుక లోడ్ ను రూ. 8 వేల నుండి రూ. 10 వేల వరకు అమ్ముతున్నారని, ఇసుక మాఫియా కూడా సిండికేట్ కావడంతో గతంలో రూ. 2 వేలకు దొరికే ఇసుక ప్రస్తుతం రూ. 5 వేలకు పైగానే పెట్టి కొనవలసి వస్తోందని జనాలు అంటున్నారు. బిచ్కుంద మండలంలోని పూల్కల్, హాస్గుల్, షెట్లూర్,ఖత్గవ్ గ్రామాలలో ఇసుక రవాణా జోరుగా నిరంతరాయంగా ఇసుక రవాణా జోరుగా జరుగుతోంది. స్థానిక రెవెన్యూ, మైనింగ్ అధికారులకు క్రమం తప్పకుండా అందుతున్న ముడుపుల కారణంగా ఆ రెండు వ్యవస్థలు కళ్లున్న కబోదిలా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలున్నాయి. దీంతో దర్జాగా ఇసుకను తరలిస్తున్న మాఫియాను అడ్డుకునే నాథుడే లేకుండా పోయారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా తాము పని చేస్తున్నామని చూపించుకోడానికన్నట్లు అప్పుడప్పుడు ఒకటి అరా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకుని మీడియాకు వివరాలిస్తు గడిపేస్తున్నారనే విమర్శలున్నాయి. బిచ్కుంద మండల పరిధిలో ఇసుక రవాణా కు అడ్డూ అదుపు లేదు. పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు, మీడియాలో కథనాలు ప్రసారమైనప్పుడు కొద్ది రోజులు దందాను ఆపి మళ్లీ పట్టాలెక్కించేస్తున్నారు. ఎక్కడ వాగులు, ఒర్రెలు కనిపించిన అక్కడ ఇసుక రవాణా కోసం ట్రాక్టర్లు, క్యూ కడుతున్నాయి.

మొరం దందా కూడా జోరుగానే సాగుతోంది..

బిచ్కుంద మండలంలో అక్రమ మొరం దందా కూడా జోరుగా సాగుతోంది. గుట్ట ప్రాంతాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా మొరం ను తరలిస్తున్నారు. బిచ్కుంద లోని గుట్టలు, చెరువుల నుండి మొరం తరలిస్తున్నా అడ్డుకునేందుకు అధికారులు సాహసం చేయడం లేదు. సారవంతమైన మట్టిన తవ్వి వెంచర్లకు, ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. మొరం టిప్పర్లు వీఐపీ కాన్వాయ్ లా ఓవర్ లోడ్ తో ఒకదాని వెంట ఒక టిప్పర్లు వెళుతుంటే జనాలు ఇబ్బందులు పడుతున్నారు. బిచ్కుందలో అడ్డూ అదుపు లేకుండా మొరం దందా సాగుతుంది. ఇసుక, మొరం వ్యాపారాల్లో అడ్డగోలుగా సంపాదిం చాలంటే అధికార పార్టీ అండ ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ కండువా కప్పుకుని తమ అక్రమ దందాలను ఆపకుండా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇసుక, మొరం దందాలను నడుపుతున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కాటేపల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 23 పెద్ద కొడపగల్ మండలం కాటేపల్లి గ్రామంలోని మాజీ ఉప సర్పంచ్ మల్లప్ప పటేల్ స్వగృహంలో ఘనంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఇఫ్తార్ విందు ముగిసిన అనంతరం

ముస్లీం సోదరులు మల్లప్ప పటేల్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మైనార్టీ యువనాయకులు సయ్యద్ ఇస్మాయిల్ పటేల్ మాట్లాడుతూ... మల్లప్ప పటేల్ కుటుంబం వంశ పారంపర్యంగా గత వందేళు ళ్గా క్రమం తప్పకుండా ఇఫ్తార్ విందు ఇస్తోందని తెలిపారు.ఆ కుటుంబాన్ని అల్లా ఆనందంగా ఉంచాలని ప్రార్థించారు. మల్లప్ప పటేల్ కుటుంబం ఇఫ్తార్ విందులే కాకుండా ప్రతి సంవత్సరం బసవేశ్వర,హనుమాన్ జయంతి,ఎడ్ల పొలాలు,దసరా ఉత్సవాలు నిర్వహించి అన్నదానం చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ రసూల్ పటేల్ ,సయ్యద్ షఫీ పటేల్, సయ్యద్ మహేబూబ్ పటేల్,ఫకీర్ శాదుల్ సాబ్, సమ్మద్ పటేల్, మహ్మద్ పటేల్, రషీద్ పటేల్ ,చౌటకురి శంకర్, ఆకులనాగయ్య, రాంచందర్, సాయిలు, పాండు నాయక్, బార్యానాయెక్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ క్యాంటన్ పార్క్ హైదరాబాద్ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన లోయపల్లి నర్సింగ్ రావు

మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 23. స్థానిక లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. స్థానిక క్లబ్ కార్యాలయంలో ఆ సంస్థ గవర్నర్,దీపక్ భట్టాచార్జి ఆధ్వర్యంలో నూతన సభ్యులతో ప్రమాణం చేయించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ క్యాంటన్ పార్క్ హైదరాబాద్ అధ్యక్షుడిగా మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావును ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా టి. రాజేంద్రప్రసాద్, కోఆర్డినేటర్ ఎస్. ఎన్. రెడ్డి భీమిడి మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ క్యాంటన్ పార్క్ హైదరాబాద్ సభ్యులు, తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

– పీడీఎస్యు రాష్ట్ర కార్యదర్శి సురేష్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 23. భారత ఉపఖండాన్ని ప్రభావితం చేస్తూ ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజగురు, సుఖ దేవ్ లు స్ఫూర్తితో ఉద్యమించాలని పి డి యస్ యూ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి జి సురేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవుని పల్లి లో గల భగత్ సింగ్ విగ్రహానికి శనివారం 94వ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహ మెదడు ను దేశం కోల్పోయిందని భగత్ సింగ్ 94వవర్ధంతి లో ఆయన అన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి,మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ఏ ప్రకాష్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు దేవిసింగ్, పిడిఎస్యు జిల్లా నాయకులు రాకేష్, శేఖర్, శ్రీకాంత్, శివాజీ, అరవింద్, పార్టీ మండల నాయకులు పోశాద్రి, తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

మాచారెడ్డి– పాల్వంచమార్చి23(ప్రజాజ్యోతి): మాచారెడ్డి–పాల్వంచమండలంలో నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా మండలంలోని భవానిపేట్ గ్రామంలో చేపట్టిన డ్రైనేజి నిర్మాణం అసంపూర్తిగా ఉండడంతో అవస్థలు పడుతున్నట్టు గ్రామస్థులు తెలిపారు.డ్రైనేజి నిర్మాణం అసంపూర్తిగ ఉండడంతో ఆదివారం డ్రైనేజీ లో నీరు నిండిపోయి రోడ్డుపైకి చేరాయని గ్రామస్థులు ఆరోపించారు.ఆ డ్రైనేజి నిర్మాణన్ని అసంపూర్తిగా నిర్మాణం చేసి వదిలేశారని డ్రైనేజి నీటిని బయటకు పంపడంతో ఆ నీరు పాఠశాల ప్రహరీ గోడ,నుండి టాయిలెట్ లోకి వెళ్లాయని దాంతో పాఠశాలలో దుర్గాందాన్ని వెదజల్లుతుందని అలాగే ప్రహరీ గోడ కూలిపోయే ప్రమాదం ఉందని గ్రామస్థులు కాంట్రాక్టర్ పై తీవ్ర ఆగ్రహం చేశారు.సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసేటప్పుడు 200మీటర్ల సీసీ డ్రైనేజీ ను ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు ఆ నిర్మాణం చేపట్టలేదని అసంపూర్తిగా ఉన్న డ్రైనేజిను పూర్తి చేశాకే రహదారి పనులు మొదలు పెట్టాలని కాంట్రాక్టర్ ను నిలదీశారు.డ్రైనేజి పనులు అసంపూర్తిగా ఉండడం వలన తీవ్ర అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

ప్రజాజ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 23 గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. జుక్కల్ మండలంలోని బంగారుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అయన శంకుస్థాపన చేశారు.అనంతరం దోస్పల్లి నుండి జుక్కల్ వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించారు.అయన శంకుస్థాపన చేశారు.అనంతరం దోస్పల్లి నుండి జుక్కల్ వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు పనులు వేగవంతం చేయాలని అదేవిధంగా పనులలో నాణ్యత విధానాలను పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా మెరుగైన రోడ్లను నిర్మించి ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీఎన్ఎస్ఎఫ్ మోడల్ ఎంసెట్ నీట్ పరీక్ష విజయవంతం

– ప్రతిభా పరీక్షలు విద్యార్థుల భయాన్ని తొలగిస్తాయి – టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 23. తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విఆర్కే అకాడమీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మోడల్ ఎంసెట్ నీట్ పరీక్షను నిర్వహించడం జరిగింది.ఈ పరీక్షలు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు మాట్లాడుతూ ఎంసెట్,నీట్ పరీక్షలకు పోటీ తీవ్రంగా పెరిగిపోవడం జరిగిందని సరైన ప్రణాళిక తో ముందుకు వెళ్తేనే మంచి కళాశాలల్లో సీటు పొందడం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు.ఈ పరీక్ష నిర్వహించడానికి సహకరించిన ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జలిగామ శ్రీకాంత్ మాట్లాడుతూ చిన్న వయసులోనే లక్షల రూపాయల ప్యాకేజీని ఇంజనీరింగ్ విద్యార్థులు పొందుతున్నారని దాని కోసం సరియైన గైడెన్స్ తీసుకుని విద్యార్థులు జీవితాలను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దుకోవాలని అన్నారు.పరీక్ష అంటే భయాన్ని వదిలి అనుకూల వాతావరణం పెంపొందించుకుంటే ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్కే ప్రిన్సిపాల్ దత్తాద్రి,కోఆర్డినేటర్ నవీన్,టీఎన్ఎస్ఎఫ్ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ అంజల్ రెడ్డి,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ అధ్యాపకులు గోవర్ధన్ రెడ్డి,శ్రీధర్,మహేష్ నరేష్,ధర్మపురి,శేఖర్,నవీన్,శ్రీ వాణీలు పాల్గొనడం జరిగింది.

షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 23. బాన్సువాడ పట్టణ కేంద్రంలోనితన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మరియు గ్రామీణ మండలాల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 55 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు చేతుల మీదుగా తాడ్కోల్ గ్రామానికి చెందిన 10మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ ప్రశాంతి మేడం పాల్గొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు ఎనముల రేవంత్ రెడ్డి బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికై విరాళం

మాచ రెడ్డి ప్రజాజ్యోతి మార్చి 23. మాచారెడ్డి మండలం చుక్కాపూర్ అటవీ ప్రాంతంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి తమ వంతు సహాయంగా పురం తిరుపతిరావు –కవిత నర్మాల వాస్తవ్యులు తమ కుమారుడి మొదటి నెల వేతనం రూపాయలు.51016/–విరాళంగా ఆలయ కార్యనిర్వహణాధికారి కి అందజేశారు, అనంతరం దాతలను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది, కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ రావు ఆలయ అర్చకులు జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మర్కూక్ మార్చి 23(ప్రజాజ్యోతి)

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన నిల సాయిలు వయస్సు

45 గత వారం రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు పాములపర్తి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ చిన్న బోయిని మురళి కృష్ణ నిల నర్సింలు కిష్టయ్య కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

ఘనంగా ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు

సిద్దిపేట ప్రజాజ్యోతి :

మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలను ఆదివారం సిద్దిపేటలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజా నాయకుడు రఘునందన్ రావు అని

కొనియాడారు. ఎంపీ పుట్టినరోజు సంబరాలు నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి వీరేశం,గోనె మార్కండేయులు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమా రెడ్డి,బొడ్డు సునీల్,కెమ్మసారం సంతోష్,నవీన్ రెడ్డి,భోగి శ్రీనివాస్,కనకరాజు,ఉమాపతి,పాము పడిగ వేణు,అభి, ప్రసాద్ మహేందర్, విజయ,జ్యోతి,వినోద తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక డంప్‌పై కోహెడ పోలీసుల కొరడా

–తంగళ్లపల్లిలో 60 టన్నుల ఇసుక స్వాధీనం

కోహెడ, మార్చి 23 (ప్రజా జ్యోతి):

అక్రమంగా ఇసుక నిల్వ చేసిన వారికి కోహెడ పోలీసులు కఠినంగా ఎదురవుతున్నారు. కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తంగళ్లపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తులు ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను డంప్ చేసినట్లు నమ్మదగిన సమాచారం

ఆధారంగా కోహెడ పోలీసులు రంగంలోకి దిగి సుమారు 60 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ వ్యవహారాన్ని తహశీల్దార్, కోహెడ కి అప్పగించారు. ఈ సందర్భంగా అధికారులు అక్రమ రవాణా మరియు నిల్వలపై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవడం కోసం పోలీస్ శాఖ కట్టుదిట్టమైన పర్యవేక్షణను చేపట్టింది. అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై దాడులు కొనసాగుతాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు తప్పవు అని కోహెడ పోలీసులు హెచ్చరించారు.

ఎంపికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

జగదేవపూర్:మార్చి23(ప్రజాజ్యోతి)

ఉమ్మడి మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందరావు జన్మదిన సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని ఎంపీ నివాసంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గర్నెపల్లి కృష్ణమూర్తి కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల యువ నాయకులు శ్రీధర్, గణేష్, బాలరాజ్, శ్రీకాంత్, నేతలు ఎంపీని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

పద్మశాలీలు అన్ని రంగాలలో ఉండాలి

నంగునూరు (ప్రజాజ్యోతి)

సిద్దిపేట జిల్లా అదనపు పీపీగా సీనియర్ న్యాయవాది సాదుల ఆత్మ రాములు ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వేళ పద్మశాలి సమాజం నంగునూర్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది సాదుల ఆత్మ రాములు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేట్ జిల్లా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించిందని, తనకు బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ సందర్భంగా పద్మశాలి ముద్దుబిడ్డ, మంత్రి కొండా సురేఖ,. మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి దామోదర్ రాజ నర్సింహ, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ హరికృష్ణ, జగ్గారెడ్డి, నర్సారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి, వారు తనని సిఫారసు చేశారని, అందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తనను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించిందని వెల్లడించారు. ఈ పదవిని బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని, పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని, ప్రభుత్వం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా వమ్ముచేయబోనని ప్రమాణం చేశారు. అలాగే తన అధికారాలను సత్ప్రయోజనాలకు ఉపయోగించబోనని, పద్మశాలి సమాజ కీర్తి ప్రతిష్టలను మరింత పెంచేలా వృత్తి ధర్మాన్ని పాటిస్తానని పేర్కొన్నారు. అలాగే పద్మశాలి సమాజాభివృద్ధిలో తన వంతు చేయూతను అందిస్తానని, సమాజ సభ్యులు అన్ని రంగాలలో ముందుకు సాగేందుకు తాను తోడ్పాటు అందిస్తానని తెలిపారు. అలాగే పద్మశాలీలు రాజకీయంగా కూడా చైతన్యం సాధించాలని, వచ్చే స్థానిక ఎన్నికలలో సమాజ ఐక్యత చాటాలని సూచించారు. అనంతరం ఇటీవల ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఎగ్జామినేషన్స్ (ఏఐబిఈ) లో ఉత్తీర్ణత సాధించిన కారంపూరి రాజేష్ ను సన్మానించారు. అనంతరం న్యాయవాది కారంపూరి

రాజేష్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ వారత్వాన్ని కొనసాగిస్తూ పేద ప్రజలకు న్యాయం అందించేలా కృషి చేస్తానని తెలిపారు. పద్మశాలి సమాజ అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తానని, సమాజ సభ్యులు అన్ని రంగాలలో ముందుకు సాగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజ అధ్యక్షులు రచ్చ సిద్దు, గౌరవ అధ్యక్షులు దాసరి రామలింగం, మాజీ అధ్యక్షులు దాసరి రవికుమార్, ఆకుబత్తిని రాము, అరగొండ శశికుమార్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

యువత భగత్ సింగ్ భావజాలాన్ని అందిపుచ్చుకోవాలి

– సిపిఐ రాష్ట్ర మాజీ సభ్యుడు దయానంద్ రెడ్డి

జగదేవపూర్:మార్చి23(ప్రజాజ్యోతి)

నేటి యువత దేశ మహనీయులు , అమరవీరులు భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకుని భగత్ సింగ్ భావాజాలన్ని అందిపుచ్చుకోవాలని సిపిఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు బట్టు దయానంద్ రెడ్డి పేర్కొన్నారు.

స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇంక్విలాబ్ జిందాబాద్.. భగత్ సింగ్ అమర వీరుల ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దయానంద్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఉరికోయ్యాలను ముద్దాడిన సర్దార్ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భగత్ సింగ్ భావజాలాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రస్తుతం దేశంలో మతోన్నాద శక్తులు పెరిగిపోతున్నారని, వారి వల్ల దేశానికి ప్రమాదం పొంచి ఉందని వివరించారు. దేశం సంరక్షణ కోసం భగత్ సింగ్ గురుదేవ్ సుఖదేవ్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. బడుగు బలహీన వర్గాలకు పేదలకు న్యాయం జరగాలంటే విప్లవం, సామ్యవాదం, లౌకికవాదం, సోషలిజంతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయుడు బాల్ రెడ్డి సేవలను గుర్తించి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పీఏసిఎస్

డైరెక్టర్ భూమయ్య, సిపిఐ నాయకులు బిక్షపతి, రాజేశం, రామకృష్ణారెడ్డి, నర్సింహ్మారెడ్డి, అంజిరెడ్డి, సైదయ్య, ఎల్లయ్య, ఐలయ్య, కృష్ణమూర్తి, లింగం, ఎల్లారెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నేతలు సత్తయ్య, శంకర్, రాజిరెడ్డి, వివిధ పార్టీల నేతలు ఎల్లయ్య, లచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సహాల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి23

ఐదేళ్లు కాదు.. పదేళ్లు కాదు.. దగ్గర దగ్గర నాలుగు దశాబ్దాల కిందట... పదో తరగతి వరకు కలిసి చదువుకున్న విద్యార్థులు... కాల క్రమంలో తలో దిక్కు వెళ్ళిపోయారు.. ఒక్కొకరు... ఒక్కో రంగంలో... ఒక్కో ప్రాంతంలో స్థిర పడ్డారు.. అనూహ్యంగా ఐదు పదుల వయసు (50 ం) దాటిన తరువాత పదో తరగతి వరకు కలిసి చదువుకున్న పాత దోస్తులందరు ఒక చోట కలవాలనే ఉద్దేశ్యంతో ఆదివారం తాము చదువుకున్న కౌడిపల్లి మండలం వెల్మకన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. 1987-88 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శ్రీధర్, శ్రీహరి, సుకుమార్, రమేష్, తుక్యా నాయక్, బాల్ సింగ్, విష్ణు కాంత్, బద్రి, రఫియొద్దీన్, వెంకటేష్, పద్మారావు, బాలయ్య, మల్లేశం, నాగమణి, శైలజ, ఇందిర, శ్రీమతి, యశోద, భూలక్ష్మీ పాల్గొన్నారు. ఒకరి నొకరు పరిచయం చేసుకొని, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ డేస్ ను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో చేసిన కొంటే పనులను నెమరు వేసుకున్నారు. పదో తరగతి పూర్తి చేసుకున్న 37 ఏళ్ల తరువాత ఒకచోట చేరిన అరుదైన, అనిర్వచనీయమైన, అపురూపమైన సన్నివేశం ఆవిష్కృతమైంది. తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సముచితంగా గౌరవించారు. అప్పట్లో తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు కే. రాములు, శర్మ, లక్ష్మయ్య, పోచయ్య, నరేష్, కాశీనాథ్, సామేల్ పువ్వులు చల్లుతూ స్వాగతం పలికారు. పాఠశాల ప్రాంగణంలోని సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఉపాధ్యాయులకు శాలువా, పువ్వుల

దండలతో సత్కరించి. మెమెంటో బాహుకరించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నవీన్, మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ విద్యా కమిటీ చైర్మెన్ వెంకటేష్, మాజీ వార్డు మెంబర్ అశోక్ పాల్గొన్నారు. వారిని పూర్వ విద్యార్థులు శాలువాలు, పువ్వుల దండలతో సత్కారం చేసి, మెమెంటో బహుకరించారు.

డి హెచ్ పి ఎస్ మెదక్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

జిల్లా ప్రధాన కార్యదర్శి గా సంగమేశ్వర్

మెదక్ (ప్రజాజ్యోతి)

దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్)మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం టిఎన్జీఓ భవన్ లో డి హెచ్ పి ఎస్ జిల్లా మూడో మహాసభలు ముగిశాయి. డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గా బి. సంతోష, ఉపాధ్యక్షులు గా కిషన్, శ్రీనివాస్, ఎర్ర దాసు, లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి గా సంగమేశ్వర్, సహాయ కార్యదర్శులు గా బిక్షపతి, వినయ్ లను నియమించారు. ఈ సందర్భంగా

నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంతోష, సంగమేశ్వర్ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ ను నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన భూమిలేని దళితులందరికి భూమి ఇవ్వాలన్నారు. జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ లో మౌళిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత కు వంద శాతం సబ్సిడీ పై రుణాలు మంజూరు చేసి ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహకాలు పెంచాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు ప్రత్యేక వాటా కేటాయించాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల లో మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ లో తొలగించిన అంబేద్కర్ విగ్రహాలను వెంటనే ఏర్పాటుచేయాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ మహాసభల్లో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి అకిరెడ్డి రాజిరెడ్డి,ఏఐటియూసి జిల్లా కార్యదర్శి నందం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, దినాకర్, డి హెచ్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జోగిపేట బృందావన్ కాలనీ అధ్యక్షులుగా శ్రీకాంత్

అందోలు, మార్చ్23 (ప్రజాజ్యోతి):

జోగిపేట బృందావన్ కాలనీ 2025-27 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షులుగా అల్లే శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం రాత్రి కాలనీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నూతన పాలకవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బసవ సత్య ప్రకాష్, ఉపాధ్యక్షులుగా కోరబోయిన నాగరాజు, సయ్య సాయి, రాజేందర్ రెడ్డి, కోశాధికారిగా రవీందర్, సహాయ కార్యదర్శులుగా పురం రాఘవేందర్, శేఖర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మాస గోని లక్ష్మణ్, గడ్డమీది సంతోష్, స్పోర్ట్స్ ఇన్చార్జిగా విబి. శ్రీనివాస్, కార్యాలయ ఇన్చార్జ్ దత్తు తోపాటు కార్యనిర్వాహక సభ్యులు, ముఖ్య సలహాదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి

సిద్దిపేట(ప్రజా జ్యోతి):

సిద్ధిపేట నియోజకవర్గ అభివృద్ధిని ఎంఎల్ఏ హరీష్ రావు గాలికొదిలేసి ,కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్యప్రచారాలు చేస్తూ కాలమెల్లదీస్తున్నాడని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆరోపించారు. ఆదివారంనాడు ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హరీష్ రావు కు సిద్దిపేట నియోజక వర్గంలో కేవలం కమిషనులు వచ్చే పనులు మాత్రమే చేసి అభివృద్ధి పట్టించుకోలేదని ,ఇప్పుడు పూర్తి స్థాయిలో సిద్ధిపేట నియోజకవర్గాన్ని గాలికొదిలేసి రాజకీయాలు చేస్తూన్నాడని మండిపడ్డారు. కేవలం కాంగ్రెస్ పార్టీని,సీఎం రేవంత్ రెడ్డి ని

విమర్శించడమే హరీష్ రావు పనిగా పెట్టుకున్నారని ,కాంగ్రెస్ పార్టీపై కానీ సీఎం రేవంత్ రెడ్డి పై అవాక్కులు చెవాక్కులు పేలిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులూ ,కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు .కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు .కాంగ్రెస్ పార్టీతో సబంద వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ,ఎస్సి రిజర్వేషన్ బిల్లు తేవడం చారిత్రాత్మకం నిర్ణయం అన్నరు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులూ కోరిమి రాజు ,మందపల్లి సంపత్ ,కల్లూరి నర్సయ్య ,నరేష్ ,మధు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం అవకాశం కల్పించాలి

నంగునూరు(ప్రజా జ్యోతి)

ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల యువకులకు మాత్రమే అవకాశం కల్పించడం జరిగింది. ఈ పథకంలో నిరుపేద రెడ్డి సామాజిక వర్గానికి చెందిన యువకులకు కూడా అవకాశం కల్పించాలని తిమ్మాయపల్లి రెడ్డి సంఘం సభ్యులు ఆదివారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో ఎంతోమంది నిరుపేద కుటుంబాల యువకులు ఉన్నారు. వారికీ ఉపాధి లేక వలస వెళ్లి బతుకుతున్న వారు ఎంతోమంది ఉన్నారు. ప్రభుత్వం ఈ విషయం దృష్టిలో ఉంచుకొని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ప్రాదిపాదికన కాకుండా

రేషన్ కార్డ్ పథకం కార్డు కలిగిన ప్రతి ఒక్క యువకునికి రాజీవ్ వికాసం పథకంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని రెడ్డి సంఘ సభ్యులు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, రెడ్డి సామాజిక వర్గ యువకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు

బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్

మనోహరాబాద్, మార్చ్ 23 (ప్రజా జ్యోతి)

మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదిన జన్మదిన వేడుకలను పార్టీ రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలాకల్,బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఆదివారం, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాట యోధుడిగా ముందుండి పోరాటం చేసిన వ్యక్తి ఎంపీ రఘునందన్ రావు

సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రఘునందన్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు వర్గంటి మురళి,ముప్పిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ సాదు సత్య నారాయణ, కళ్ళ కల్ నాయకులు కొత్తూరు మహేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

108 పైలెట్ మృతి చెందడంతో ఆర్థిక సహాయం చేసిన తోటి మిత్రులు

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 23:

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మహ్మద్ నగర్ గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీనివాస్ శనివారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. శ్రీనివాస్ మృతి చెందడంతో కౌడిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 1999బి2000 బ్యాచ్ మిత్రులందరికీ కలిసి వారి కుటుంబ సభ్యులకు రూ.20,000 నగదు అందజేశారు. శ్రీనివాస్ 12 సంవత్సరాల నుండి కౌడిపల్లి, నర్సాపూర్ మండలాలలో 108 పైలెట్ గా చేశారు.

శ్రీ శ్రీ కోటగుట్ట పెద్దమ్మ తల్లి 14వ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజ జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని చింతల్ చెరువు లాల్ సాబ్ గూడలో జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి 14వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.అమ్మవారి అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ట్రెజరర్ లక్ష్మణ్, సభ్యులు యాదయ్య, బాల చిత్తారి, నగేష్, కృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు..

డ్రైనేజీ, రోడ్డు సమస్యలను పరిష్కరించాలి

బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి వినాయక్ నగర్ వాసులతో కలిసి డ్రైనేజీ, రోడ్డు సమస్యలను పరిష్కరించాలని జిహెచ్ఎంసి అధికారులను కోరిన ప్రోగ్రాం"

కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజ జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వినాయక్ నగర్ లో డ్రైనేజీ మరియు రోడ్డు సమస్యతో ఇబ్బంది పడుతున్నామని తెలియజేయడంతో వినాయక్ నగర్ వాసులను కలిసి సమస్యల యొక్క వివరాలను అడిగి తెలుసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత జిహెచ్ఎంసి అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, నార్లకంటి దుర్గయ్య, అభిద్, వనజ, లావణ్య, విజయ్ కుమార్, టైలర్ శేఖర్, ప్రకాష్, రమేష్, అంజయ్య, ఈశ్వర్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్ కుమార్తె తొట్టెల ఫంక్షన్లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కుటుంబం సభ్యులు

కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి గాజులరామారం డివిజన్ పరిధిలో ఉషోదయ కాలనీ కమిటీ హాల్ లో సుభాష్ చంద్రబోస్ నగర్ వాస్తవ్యులు సంగమేశ్ కుమార్తె తొట్టెల ఫంక్షన్లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో రావుల రాజు నవాబ్ భాయి రవికాంత్ గోపాలకృష్ణ భరత్ కుమార్ మురళీకృష్ణ రవి సాయి రెడ్డి అనిల్ బుచ్చి రెడ్డి విశ్వనాథ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, మార్చ్ 23 (ప్రజాజ్యోతి): ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే గాంధీ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ లోని అగర్వాల్ సేవాదళ్ శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజల ఇబ్బందులను గుర్తించి తగిన సేవలు అందించాలని సూచించారు.సమాజ శ్రేయస్సులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు కోసం తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు.వైద్య సేవలు అందించడానికి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్,పాండు ముదిరాజ్,అశోక్, రాజు,పూరషోత్తం తివారి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్య వ్యాయామంతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత చేకూరుతాయి

బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజా జ్యోతి) : 132 – జీడిమెట్ల డివిజన్ పరిధి రుక్మిణీ ఎస్టేట్ నందు గల పార్క్ లో 11 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన "ఓపెన్ జిమ్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ..... ఆహ్లాదకర వాతావరణంలో కాలనీ వాసులకు ఉపయోగపడేలా ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, నిత్య వ్యాయామంతో మనం శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను పొందుతామన్నారు.ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు, రుక్మిణీ ఎస్టేట్స్ అధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు నర్సింహులు, ప్రేమానందం, కోశాధికారి ప్రదీప్, సభ్యులు శంకర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అవకతవకలకు చోటివ్వొద్దు

- ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఇందిరమ్మ కమిటీలు
- అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు
- నియోజకవర్గం 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

తాండూరు మార్చి 23 ప్రజా జ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేద కుటుంబాలకు అందించేందుకు ప్రతీక కార్యచరణ రూపొందించిందని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చెప్పారు. ఆదివారం నాడు తాండూరు పట్టణ శివారులోని ఎస్వీఆర్ గార్డెన్లో ఇందిరమ్మ కమిటీ, సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి రూ 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకుప్రతి పేదోడి సొంతింటి కళ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తుంది అన్నారు. దీనిలో భాగంగానే ముఖ్యమంత్రి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500ల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందించేందుకు కార్యకర్తలు దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేసిందన్నారు.అలాగే రైతుభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. అందులో బీసీలకు రూ.5లక్షలు, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.6లక్షలు అందిస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ ఒకవైపు, బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు బీసీ కులగణన పూర్తి చేసి 42 శాతం రిజర్వేషన్ కలిపిస్తు చట్టబద్ధత చేయడం చరిత్రత్మకమైన నిర్ణయం అన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు.బీసీల దశాబ్దాల పోరాటంతో బీసీ కులగణన, మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించడం హర్షనీయమన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. బీసీలు రాజకీయంగా ఎదగడాన్ని ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ బీసీ కుల గణన సర్వేపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు.రానున్న రెండేళ్లలో తాండూర్ లో రహదారుల సమస్య ఉండదన్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామాలలో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి అధిక మొత్తంలో నిధులు తెచ్చి, నాణ్యమైన పనులు చేసే విధంగా అధికారులను నాయకులను ప్రోత్సహించడం జరిగిందన్నారు.తాండూరు ప్రాంతం బాగుపడాలంటే ఇక్కడ విద్యావ్యవస్థ అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో తాండూర్ నియోజ కవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, కోట్ పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్లు సురేందర్ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, అజయ్ ప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తాండూర్ మండల అధ్యక్షులు జన్నె నాగప్ప, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మురళీ గౌడ్, భీప్ప, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ

చేసిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు శాంతి గోపాల్

బషీరాబాద్ మార్చి 23 ప్రజా జ్యోతి : బషీరాబాద్ మండలం బొజ్యానాయక్ తండలో ఆదివారం రోజు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యని పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శాంతి గోపాల్ ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఎలక్షన్ లో మాటఇచ్చిన అప్రకారంగా కొత్త రేషన్ కార్డులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉచిత బియ్యాన్ని కూడా పంపిణీ చేయడం జరిగిందని మండలమహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శాంతి గోపాల్ అన్నారు. 10 సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించి ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేకపోయిందని పేర్కొన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబోతుంది బడుగు బలహీనవర్గాలకు అండగా ఉండేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఈ పథకం యువతకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అనేక సంక్షేమ

పథకాలు నిరుపేదలకు అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నారని,తాండూర్ నియోజకవర్గంలో మారుమూల గ్రామాలను అభివృద్ధి పథకంలో ముందు ఉంచుతున్నారని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.ఈ కార్యక్రమంలో డీలర్ రామ్, ఏష్యనాయక్ ,బిక్యనాయక్, బాల్య నాయక్, బాప్యనాయక్, సేవ్య నాయక్, పాండునాయక్,మోత్య నాయక్, మాన్యనాయక్, యువకులు రామచందర్ సునీల్ లక్ష్ మణ్, నూతన రేషన్ కార్డ లబ్ధిదారులు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్య వైశ్య ఆఫీషల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథులుగా పాల్గొన నిజాంబాద్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజా జ్యోతి) : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంబాద్ ఎమ్మెల్యే శ్రీ ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కల్వకుర్తి సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పాల వెంకటేష్ గార్లుముఖ్య అతిథులుగా నిజాంపేట్ సప్తపది ఫంక్షన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్య వైశ్య ఆఫీషల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో,ఆర్య వైశ్య ఆఫీషల్స్ %ఇ% ప్రొఫెషనల్స్ స్టేట్ ప్రెసిడెంట్ శిల్ప వందనపు, ప్రెసిడెంట్ శంకర్, ఆర్గనైజింగ్

సెక్రటరీ కట్ట రవి, మేడ్చల్ జిల్లా వైశ్య మహిళా విభాగం ప్రెసిడెంట్ కవిత, ఐవిఎఫ్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, స్టేట్ కమిటీ సభ్యులు, ఆర్య వైశ్య ఆఫీషల్స్, ప్రొఫెషనల్స్ సభ్యులు సౌమ్య, మౌనిక, సురేష్, వినయ్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన శ్రీ చైతన్య జోనల్ స్పోర్ట్స్ మీట్

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 23 (ప్రజా జ్యోతి) : భారతదేశానికి ఇనుప కండరాలు ఉక్కు నరాలు కలిగిన యువత అవసరం ఎంతైనా ఉన్నదని కలలుగన్న స్వామి వివేకానందను స్ఫూర్తి గా తీసుకుని విద్యార్థులను దృఢమైన దేహదారుఢ్యం గల భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం కృషి చేయడం హర్షణీయమని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా యుఎస్ఏ అథ్లెటిక్ కోచ్ డాక్టర్ జి.వెంకట సుబ్బారావు అన్నారు. ఆదివారము రోజు హయత్ నగర్ లోని ఖల్సా బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలలో నందు, డాక్టర్ బి ఎస్ రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలల దిల్ సుఖ్ నగర్ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి సభికులను ఉద్దేశించి ప్రసంగించారు.చదువులో విపరీతమైన పోటీ ఉన్న నేటి రోజుల్లో విద్యార్థులను చదువులో నిష్ణాతులుగా తీర్చిదిద్దడమే కాకుండా చదువుతోపాటుగా ఆటలకు కూడా సమప్రాధాన్యం ఇస్తూ ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు.మానసికంగా ఎంత ఉత్సాహం ఉన్నప్పటికీ ఉన్నప్పటికీ అందుకు శరీరం సహకరించకపోతే ఉత్తమ ఫలితాలు సాధించలేమన్నారు. దేహ దారుఢ్యం మానసిక దారుఢ్యానికి ప్రేరణగా నిలుస్తుందని,పాఠశాల స్థాయిలో శిక్షణ పొందిన విద్యార్థులు,జోనల్ స్థాయిలో పోటీ పడడం వలన విద్యార్థులు తమను తాము రుజువు చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు.మన తోటి విద్యార్థులతోనే కాకుండా ఇతర ప్రాంత విద్యార్థులతో స్నేహ సంబంధాలు ఏర్పడతాయని. గెలుపోటముల సంగతి ఒక్క నిమిషం పక్కన పెడితే ఒకరి నుంచి మరొకరు ప్రేరణ పొందడానికి వీలుంటుంది అన్నారు.క్రీడలు విద్యార్థులలో చొరవను, సమయ స్ఫూర్తిని, వేగంగా ఆలోచించటం, నిర్ణయాలు తీసుకోవడం,జట్టు మనస్తత్వాన్ని కలిగి ఉండడం, ఐకమత్యం,స్నేహభావం, సూక్ష్మదృష్టి మొదలగు నైపుణ్యాలు అలవరుస్తాయన్నారు.డాక్టర్ సుబ్బారావు తో పాటు హాజరైన శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ రాజశేఖర్ ఆల్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహించారు.దిల్సుక్ నగర్ జోనల్ వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య పాఠశాలల నుండి వందలాది మంది విద్యార్థులు తాము శిక్షణ పొందిన త్రో బాల్,వాలీబాల్, బ్యాడ్మింటన్, 100 మీటర్స్ రన్నింగ్ లాంటి వివిధ విభాగాలలో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించగా అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. వందలాదిమంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమం కనుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దిల్సుఖ్నగర్ జోనల్ వ్యాప్తంగా ఉన్న రీజినల్ ఇన్చార్జిలు,అకాడమిక్ కోఆర్డినేటర్లు, ప్రిన్సిపల్స్, ఏవోలుడీన్లు, ఇన్చార్జులు, పిఇటీ మాస్టర్స్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం..

- పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్

పరిగి, మార్చి 23 (ప్రజాజ్యోతి) : పీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్? గౌడ్ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారంవికారాబాద్ పట్టణంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ మండల పార్టీ అధ్యక్షులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ తరుపున జిల్లా పరిశీలకులుగా ఫహీం ఖురేషి, పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు వినోద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందన్నారు.

అధికారుల పర్యవేక్షణతో జోరుగా కొనసాగిస్తున్న అక్రమ కలప



- అర్ధరాత్రిలో అక్రమ కలప రవాణాకు అడ్డే లేదు

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 23 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇటుక బట్టీల కోసం అడవిలో ఉన్న కలపకు ఎలాంటి పర్మిషన్స్ తీసుకోకుండా కలపను కొట్టుకొని వ్యాపారంగా కొనసాగిస్తున్న అక్రమార్కులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారి దగ్గర అందిందల్లా దోచుక తింటూ వారికి అండదండగా నిలుస్తున్న అధికారులు.ఇప్పటికైనా పై అధికారులు స్పందించి అడవిని కాపాడి ప్రకృతిని సంరక్షించాలని వివిధ గ్రామాల ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

పిడుగు పాటుతో గేదె మృతి

బొంరాస్ పెట్ మార్చి 23 ప్రజా జ్యోతి : బొంరాస్ పెట్ మండల పరిధిలోని చౌదరి పల్లి గ్రామానికి చెందిన కోడి కృష్ణయ్య తండ్రి నరసయ్య కు చెందిన గేదె తన పొలం వద్ద మేత మేస్తున్న సమయంలో ఆదివారం రోజు సాయంత్రం 4 :20 గంటల ప్రాంతంలో ఆకాశంలో ఏర్పడ్డ పిడుగు పాటుకు గురై మృతి చెందింది. గేదే మృతితో సుమారు లక్ష ఇరవై వేల రూపాయలు నష్టం వాటిలిందని దీనిపై అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని పేద రైతు వాపోయాడు.

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ నీ కలిసిన జిల్లా మాల నాయకులు

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 23 : వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులోను జూబ్లీహిల్స్లో అద్దంకి దయాకర్ నివాసంలో వికారాబాద్ జిల్లా మాల మహానాడు కమిటీ సభ్యులు కలిసి అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్,ప్రధానకార్యదర్శి ఎనికే పల్లి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు బి.రాజు,జిల్లా అధికార ప్రతినిధి సైదుపల్లి రాములు,జిల్లా కోశాధికారి బి.రత్నం, జిల్లా సలహాదారులు కే.అనంత రాములు,వసంత్ కుమార్,ప్రేమ్ కుమార్, సోషల్ మీడియా ఇంచార్జి ఎల్.శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 2 వార్డ్ జి.పి.ఆర్ లేఔట్లో మౌలిక సదుపాలయాలు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరబాబు గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారి సమ్యసలుపై వినతిపత్రం ఇచ్చి వినపించుకోగా అంతరం హన్మంతన్న సదరు కమీషనర్తో మాట్లాడి వీలైనంత త్వరలో సీసీ రోడ్ మరియు డ్రైనేజీ స్పెషల్ ఫండ్స్ ద్వారా వేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, అంబ రెడ్డి, రాకేష్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

- నివాళులు అర్పించిన ప్రజాసంఘాలు

తాండూర్ మార్చి 23ప్రజా జ్యోతి : స్వతంత్ర సమరయోధుడు ,విప్లవకారుడు భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని తాండూర్ పట్టణంలోని సీతారాంపేటలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యావర్గ సభ్యులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ తాండూర్ పట్టణంలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

23ఏండ్ల వయస్సులోనే చిరునవ్వుతో ఉరికొయ్యలపై ఉయ్యాల లూగిన విప్లవ యువ కిశోరాలు షహీద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తి, పోరాట చైతన్యాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. దేశ స్వాతంత్రం కోసం, అణిచివేత, దోపిడి, దౌర్జన్యాలు , సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన భగత్ సింగ్ ఆదర్శనీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కే చంద్రయ్య ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు రవి సిఐటియు తాండూర్ మున్సిపల్ కాంట్రాక్టు ఓట్ సోర్సింగ్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ బలరాం, రాజు,నర్సింలు, రఘుపతి రాజు సిపిఎం నాయకులు ,సురేష్ గోపాల్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన నూతనంగా నియామకమైన మునిసిపల్ కమిషనర్ స్పందన

జగిత్యాల టౌన్,మార్చి 23,(ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం లో జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన స్పందన

పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నష్టపోయిన మక్క పెరండ్లను సందర్శించిన పట్టభద్రుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

జగిత్యాల అర్బన్,మార్చి 23, (ప్రజాజ్యోతి)
జగిత్యాల రూరల్ లక్ష్మీపూర్, గుట్రాజ్ పల్లె అనంతారం హైదర్ పల్లె కండ్ల పల్లి గ్రామాలలో అకాల రాళ్ల వర్షాలతో కుప్పకూలిన మక్క పెరండ్లను పరిశీలించారు రైతులకు జరిగిన పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్న పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.

అనంతరం జీవన్ రెడ్డి ఎమ్మార్వో తో ఫోన్ లో మాట్లాడి అకాల వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని జీవన్ రెడ్డి తెలిపారు.

జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారి కలిసిన జగిత్యాల టౌన్ కెమిస్ట్ మరియు డ్రగిస్ట్ రిటైల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

జగిత్యాల మార్చి 23 ప్రజా జ్యోతి.
జగిత్యాల జిల్లా కేంద్రంలో కెమిస్ట్ డ్రగిస్ట్ రిటైల్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే

కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధుల మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి వేణు మాధవరావు, కోశాధికారి రాజేందర్ ,మహేందర్, ప్రభాకర్, హనుమాన్లు, మైపాల్, తదితరులు ఉన్నారు.

శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు ...

దేవాలయానికి పోటెత్తిన భక్తులు..

అమ్మవారికి ఓడి బియ్యం , బోనాలు సమర్పించిన మహిళలు...

కరీంనగర్ బ్యూరో, మార్చి 23, (ప్రజాజ్యోతి)
కరీంనగర్ నగరపాలక సంస్థ ఎనిమిదో డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పోచమ్మ దేవాలయం ఆదివారం రోజున భక్తులతో కిటకిటలాడింది. శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రజలు , మహిళలు పోచమ్మకు ఘనంగా బోనాలను సమర్పించి చల్లంగా

చూడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయాన్ని చేరుకుని ప్రదక్షిణలు చేసి, ఓడి బియ్యంతో పాటు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య, బాధ్యులు సల్ల రాజయ్య, గడప శేఖర్, ఐతం వెంకన్న, సిరిపురం శ్రీనివాస్, మల్లేశం, బైరి లక్ష్మయ్య, మృత్యుంజయం , చిందంముత్యం , కొమురన్న ,సంపత్, వరాల నరసింగం, చిందం అంజి , బొమ్మిడి విజయ్ , రాములు, బండి కుమార్, మొగిలి, రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి , బూట్ల కరుణాకర్, రాజేందర్ , విద్య సాగర్, నారాయణ, మల్లయ్య కవ్వలవెంకన్న , కొట్టాల శ్రీనివాస్, ఆలుగోట మహేష్, వెంకటరమణ, తోట నరేష్, సురేష్ , మహేష్ , మనోహర్ , సాయి, అక్షయ్ , రమేష్, ప్రవీణ్ , రాజు, శ్రీధర్, తదితరుల పాటు శ్రీ వెంకటేశ్వర కాలనీ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఇమ్యూనిటీని పెంచే మొర్రి పండ్లు వచ్చేసాయి

పోషకాల పండ్లు-మొర్రిపండ్లు

జగిత్యాల, మార్చి23,ప్రజాజ్యోతి
రక రకాల ఫలాలు కొన్ని కొన్ని సీజన్లో మాత్రమే దొరుకుతుంటాయి అలాంటి వాటిని అసలే వదలద్దు అలాంటి ఫలాలో పోషక విలువలు ఉన్న పండ్లు మొర్రి పండ్లు ఈవి ఎక్కువగా ఎండా కాలంలో లభిస్తాయి అలాగే ఎండ కాలంలో లభించేవి మొర్రి పండ్లు, తునికి పండ్లు ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి వెనుకటి కాలంలో మన పెద్ద వాళ్ళు మరియు ఆరోగ్య నిపుణులు చెపుతుండేవారు అవి ఈ వేసవి కాలంలో సహజ సిద్ధంగా లభించేవి మొర్రిపండ్లు ఇవి రానే వచ్చాయి వీటిని చూడగానే నోట్లో నీళ్లు ఊరుతాయి ఈ పండ్లు కొంచెం పుల్లగా తియ్య తియ్యగా ఉంటాయి విటిలోపోషకాల విలువలు ,విటమిన్స్, మినరల్స్ చాలా ఉంటాయి జోరు ఎండలలో లభించే ఈ ఫలాలు రుచిగా ఉండటం మూలంగా చాలామంది తినడానికి ఇష్టపడుతారు మొర్రి పండ్లలో ఫైబర్, విటమిన్, బి1, బి2, సి, నియసిన్ ఐరన్, కాల్షియం ప్రొటీన్ లు పుష్కలంగా ఉంటాయి అని ఆరోగ్య నిపుణులు చెపుతారు ఇవి కాయలుగా వున్నప్పుడు ఆకుపచ్చని రంగులలో ఉండి పండిన తరువాత మాత్రం నల్లగా ఉంటాయి ముఖ్యంగా ఈ మొర్రిపండ్లు వేసవికాలంలో ఉగాది, శ్రీరామనవమి సమయంలలో ఎక్కువగా లభిస్తాయి వీటిని అడవులలో గిరిజనులు సేకరించి తెచ్చి అమ్మి ఉపాధి పొదుతాము అని విక్రయ దారులు అంటున్నారు

ముఖ్యంగా ఇవి తినడం వలన మానవ శరీరంలోని ఇమ్యూనిటీని పెంచుతాయి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి

బదనకల్ వెంకట్రావుపల్లి గ్రామాలలో నష్టపోయిన పంట పరిశీలన

నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వమే ఆదుకోవాలి

బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

ముస్తాబాద్ మార్చి 23(ప్రజాజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నియోజకవర్గం ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో మరియు వెంకటరావుపల్లి గ్రామంలో శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన పంటను పరిశీలించిన రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్తాబాద్ మండలంలోని బంధనకల్ గ్రామం మరియు వెంకట్రావుపల్లి గ్రామంలో సుమారుగా 1800 ఎకరాల భూమిలో వరి నారు వేశారని,దానిలో నిన్నటి వడగండ్ల వానకు సుమారు 500 ఎకరాల పంట నష్టం జరిగిందని,మొన్నటి వరకు పంటలకు నీరందే పరిస్థితి లేకుండా కష్టపడ్డ రైతులకు ప్రకృతి విపత్తుగా వడగండ్ల వానతో చేతికొచ్చిన పంట నష్టం జరిగిందని,నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గడిచిన గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ బీమా పథకాన్ని అందించలేకపోయిందని,కాం గ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం మీద ఐదు నెలలు గడుస్తున్నా ఫసల్ బీమా రైతులకు అందించకపోవడం శోచనీయమన్నారు.ప్రకృతి విపత్తులతో

రైతులు చాలా సార్లు నష్టపోయిన ఎలాంటి నష్టపరిహారం అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.రైతుల కోసం ప్రాజెక్టులు కట్టి రైతు ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్నామని చెబుతున్న ప్రభుత్వం రైతులను ఏ విధంగా ఆదుకుంటారో తెలపాలన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి నష్టపోయిన పంటను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తున్నామని చెప్పడమే కానీ ఇప్పటివరకు నష్టపోయిన రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు.నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల నష్టపోయిన రైతుల పక్షాన బిజెపి పార్టీ పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు....

సుల్తానాబాద్, మార్చి 23(ప్రజా జ్యోతి):
గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాలు ఆదివారం ఘనంగా

నిర్వహిం చారు. సుల్తానా బాద్ మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యం లో ప్రతి ఇంటి నుండి కుటుంబ సభ్యులతో మహిళలు బోనాన్ని ఎత్తుకొని డప్పు చప్పులతో, శివశత్తులపూనకాలతో పురవీధుల్లో తిరుగుతూ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనం తరం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవే ద్యాన్ని సమర్పించి, అమ్మవారి దీవెనలు అందుకున్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కె ట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు లు హాజరై, పోచమ్మ బోనాలు ఎత్తు కున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వర్షా లు బాగా కురిపించి ప్రజలంతా సు ఖ సంతో షాలతో వర్ధిల్లేలా చూడాల ని కోరారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, పొడేటి వెంకటేష్ గౌడ్, అంతటి సాగర్ గౌడ్, కెక్కేర్ల శ్రీనివాస్ గౌడ్,అనపురం శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్,పొన్నం శ్రీనివాస్ గౌడ్, బాలసాని కరుణాకర్ గౌడ్, అణపురం సతీష్ గౌడ్ , కొయ్యడ ఎల్లయ్య గౌడ్,వేముల శ్రీకాంత్ గౌడ్ , అంతటి చిరంజీవి గౌడ్, మంద రంజిత్ గౌడ్,మంద శివ గౌడ్ తోపాటు గౌడ సంఘం నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టిప్పర్, స్కూటర్ ఢీ.. వ్యక్తికి తీవ్రగాయాలు

జమ్మికుంట, మార్చి23 (ప్రజాజ్యోతి):
టిప్పర్, స్కూటర్ ఢీకొని ఓ వ్యక్తికి కాలు విరిగిన సంఘటన జమ్మికుంట

మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది.. చెల్పూరు గ్రామానికి చెందిన కదిరే పద్మయ్య (45) జమ్మికుంట నుంచి పెద్దంపల్లికి స్కూటర్ పై వెళ్తుండగా ఆబాది జమ్మికుంట బస్టాండ్ కూడలిలో ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొంది. దీంతో పద్మయ్య కాలు విరిగినట్లు స్థానికులు తెలిపారు. వైద్య చికిత్స నిమిత్తం 108లో జమ్మికుంట ప్రభుత్వాసుపత్రికి తరలించారు..

అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన వారిని కఠినంగా శిక్షించాలి

జై తెలంగాణ మాలమహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్..

ఎల్లారెడ్డిపేట, మార్చి, 23, (ప్రజాజ్యోతి)
తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలం దుబజర్ల గ్రామం గాంధీకాలనీలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జై తెలంగాణ మాలమహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేయటం రాజకీయ కోణంలో చూడాలా లేకపోతే ఏంటి అనేదానిపై మాలమహానాడు పూర్తిగా నిజానిజాలను బయటపెట్టే విధంగా దర్యాప్తు పోలీసులతో కాకుండా మేము కూడా చేస్తామని దోసల చంద్రం అన్నారు. దేశంలో అన్ని కులాలు కూడా అంబేద్కర్ ని ఆరాధిస్తున్నారు ఇలాంటి సందర్భంలో చెప్పులదండ వేయటం సమాజంలో సిగ్గుచేటు అని ప్రభుత్వాలు ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని, విగ్రహాల జోలికి వస్తే చాలా తీవ్ర పరిణామాలు ఉండేలా చట్టాల సవరణలు చేయాలని విగ్రహానికి చెప్పులదండ వేసిన ఎంతటి వారినైనా ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీతో పాటు దేశద్రోహం కేసు నమోదు చేసి జీవితంలో జైలు నుండి బయటకు రాకుండా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మరొక్కసారి అంబేద్కర్ విగ్రహాన్ని ముట్టుకున్న ఇలాంటి హేయమైన చర్యలు చేసిన శిక్ష ఇలా ఉంటాదా అనే భయం ఏర్పడేలా చట్టాలు చేయాలని వెంటనే నిందితులను పట్టుకుని

వారిపై చర్యలు తీసుకోవాలని లేకపోతే మాలమహానాడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టడానికి ఏమాత్రం వెనకడుగు వేసే ప్రసక్తి లేదని దోసల చంద్రం ధ్వజమెత్తారు..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చొప్పదండి, మార్చి 23(ప్రజా జ్యోతి):
చొప్పదండి మండల కేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాల లో 2014- 16ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థులఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని

పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలు గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులు ఐలయ్య, రాజమౌళి, శరత్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పిట్టల నాగరాజు ఆర్మీ, పెద్ది శ్రీను, కళ్యాణ్, రాజశేఖర్, మహేష్, ప్రమోద్ శ్రీధర్ లు పాల్గొన్నారు.

కొలిమికుంటలో ఉచిత వైద్య శిబిరం

చొప్పదండి, మార్చి 23 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామంలో ఆదివారం సన్ రైజ్, స్టార్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 214 మంది

హాజరయ్యారు. వీరందరికీ ఈసీజీ, షుగర్ టెస్ట్ లు చేసి వైద్యులు మందులు రాయగా వాటిని జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత అందించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, శ్రీనివాస్, సురేష్, రాజు గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ యువకేంద్ర, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "షహీద్ దివస్"

చొప్పదండి, మార్చి 23(ప్రజా జ్యోతి):
నెహ్రూయువ కేంద్ర, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య కాలేజ్ లో "షహీద్ దివస్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ అమరత్వాన్ని గుర్తుచేసుకుంటూ, వీరి జీవితం యువతకు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. దేశం కోసం నవ్వుతూ ఉరికంభం ఎక్కి దేశమే ముఖ్యమని చాటి చెప్పిన వీరికి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు . కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ ,నవతరం యూత్ అధ్యక్షులు జాగిరి సాయిగణేష్ ,యువజన సంఘం నాయకులు చల్ల అనూష్ ,కొత్త అఖిల్, ఏబీవీపీ కరీంనగర్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ మునిగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

చొప్పదండి, మార్చి 23 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం సాంబయ్య పల్లె గ్రామం లో ఇటీవల కట్టెకోల మహంకాళి అనారోగ్యం తో మరణించారు. కాగా మృతుని కుటుంబాన్ని పరామర్శించి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్,గ్రామ శాఖ అధ్యక్షులు పేరుక శ్రీనివాస్, కాల్వ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ధైర్య సాహసాలకు ప్రతిరూపాలు పోలీసులు

సత్తుపల్లి మార్చి23 ప్రజా జ్యోతి.

ధైర్య సాహసాలకు ప్రతిరూపాలు పోలీసులని పట్టణంలోని కల్పతరువు రోడ్ లో గల అవని వెంచర్ వాసులు వ్యక్తం చేశారు.సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేయుచున్న కానిస్టేబుల్ మల్లెల నరేష్ ఈనెల 10నన ఒక అంతర్ రాష్ట్ర కరుడుగట్టిన దొంగను పట్టుకున్న సందర్భంలో కత్తి కత్తిపోట్లకు గురై కోలుకొని వచ్చేనందున అట్టి

కానిస్టేబుల్ నరేష్ మరియు అతని సహకరించిన కానిస్టేబుల్ శ్రీనివాస్ లను శనివారం రాత్రి కుటుంబ సభ్యులు వారిని ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా అవని వెంచర్ పెద్దలు మాట్లాడుతూ పోలీస్ జాబ్ అంటేనే ధైర్య సాహసాలతో కూడుకున్నదని, వారు అంత ధైర్యంగా ఉండబట్టే ప్రతి ఒక్కరు సమాజంలో సంతోషంగా ఉంటున్నారని వారి సేవలను కొనియాడారు. అనంతరం పట్టణ సీఐ టీ కిరణ్ మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరుడుగట్టిన అంతరాష్ట్ర దొంగలు పట్టుకున్నందుకు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రఘు, వీరేందర్, అశోక్, మరియు వెంచర్ పెద్దలు టీవీ సుబ్రహ్మణ్యం, ప్రతాపరెడ్డి, దురిశెట్టి శ్రీనివాసరావు డి ప్రసాద్ అనిల్ చౌదరి, రాంబాబు, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

సత్తుపల్లి మార్చి23 ప్రజా జ్యోతి

స్వతంత్ర సమరయోధుడు ఉద్యమకారుడు పోరాట యోధుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలను పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్

హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన యోధుడని, నేటి సమాజం లో ఆయన సేవలో చిరస్మరణీయంగా నిలవాలని, నేటి తరానికి ఆయన చేసిన కార్యక్రమాలు తెలియజేసే బాధ్యత మనపై ఉంది అన్నారు. ఆనాడు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటం చేయడం వల్లే మన స్వతంత్రం వచ్చి సుఖ సంతోషంగా ఉన్నామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,రఫీ, యూనిస్, కమల్ పాషా, కొప్పుల నరేందర్ రెడ్డి,నారాయణ వరపు శ్రీనివాస్,దండు ఆదినారాయణ చిన్నారులు పాల్గొన్నారు.

మార్చి 26న ఏన్కూరు మండలంలో వాటర్ షెడ్ యాత్ర.. డిఆర్డిఓ సన్యాసయ్య

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మార్చి 26న ఏన్కూరు మండలంలో వాటర్ షెడ్ యాత్ర నిర్వహించడం

జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్. సన్యాసయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన 2.0 లో భాగంగా వాటర్ షెడ్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా మార్చి, 26న ఏన్కూరు మండలంలో ఉదయం తొమ్మిదిన్నర గంటల 30 నిమిషాలకు రాయమాధారం గ్రామంలో, మధ్యాహ్నం 1-30 గంటలకు సూర్య తండా గ్రామంలో వాటర్ షెడ్ యాత్ర ఉంటుందని తెలిపారు. వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వాటర్ షెడ్ నిర్మాణ భూమి పూజ, మొక్కల పెంపకం, శ్రమదానం, లోకార్పణం వంటి పలు కార్యక్రమాలు ఉంటాయని డిఆర్డిఓ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

యాజమాన్యం నిర్లక్ష్యానికి 15 వేల జరిమానా

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని మాన్ పోర్ట్ హైస్కూల్ ఆవరణలో ఆదివారం

చెట్లు నరికిన కొమ్మలు, చెత్తాచెదారం ఒకచోట డంప్ చేయబడిన కారణంగా మంటలు అంటుకుని దట్టమైన పొగ వ్యాపించింది. పక్కనే ఉన్న నివాసితులు వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించగా, తక్షణమే స్పందించి ఫైర్ డిపార్ట్మెంట్‌కు తెలియజేశారు. ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బంది తక్షణ చర్యలు తీసుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వహించినందున, మున్సిపల్ అధికారులు రూ. 15,000 జరిమానా విధించారు. నగరంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ముందస్తు అరెస్టులను ఖండించిన ఏఐటియుసి

సత్తుపల్లి మార్చి23 ప్రజా జ్యోతి .

తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో ఉన్న మధ్యాహ్నం భోజన కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ వారితో ముందస్తుగా అరెస్టులు చేయించడానికి తీవ్రంగా ఆయన ఖండించారు. మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఇప్పటికే గత 14 నెలలుగా కోడిగుడ్ల బిల్లు పెండింగ్ ఉన్నాయని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 9,10 తరగతిల మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని, 2023 సంవత్సరంలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహారం బిల్లులు పెండింగ్ ఉన్నాయని, కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్యా

హ్నం భోజన కార్మికులకు 10వేల వేతనం పెంచుతామన్న హామీని అమలు చేయాలని, రాగిజావ పిల్లలకు తయారుచేసి పెట్టినందుకు పిల్లవాడికి ఒక్క ఒక్కంటికి గ్యాస్ బిల్లు,రెండు రూపాయల కాడికి ఇవ్వాలని,అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి వారు 12 నెలల కాలానికి వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ,పిఎఫ్, సౌకర్యం కల్పిం చాలని, వంట చేసే సందర్భాల్లో ప్రమాదం జరిగిన ప్పుడు ప్రమాద బీమా వర్తించాలని కోరారు. అలాగే ప్రతి స్కూలుకి వంట పాత్రలు గ్యాస్ సౌకర్యం కల్పిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి సత్తుపల్లి మండల అధ్యక్షులు తెలగారపు రామారావు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకురాలు కొత్తపల్లి జరీనా,ధరావత్ శ్రీలక్ష్మి, తెలగారపు కనకదుర్గ, నిమ్మటూరి కృష్ణవేణి, గుంటూరు విజయలక్ష్మి, కృష్ణమ్మ,కంటెపూడిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలం లోపు రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

వర్షాకాలంలోపు ఏదులాపురం మునిసిపాలిటీలో చేపట్టిన రోడ్డు అభివృద్ధి

పనులు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. గుర్రాలపాడులో 2 కోట్ల 85 లక్షలతో గుర్రాలపాడు నుండి కొత్త నారాయణపురం వరకు బీ.టీ. రోడ్డు నిర్మాణం, వెంకటగిరిలో 2 కోట్ల 4 లక్షలతో వెంకటగిరి ఎస్సీ, బీసీ కాలనీ నుండి ఖమ్మం గుదిమళ్ళ జెడ్పీ రోడ్డు వరకు బిటి రోడ్డు, గుదిమళ్ళలో కోటి 95 లక్షలతో గుదిమల్ల నుండి తొర్రివాగు డొంక రైస్ మిల్లు వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం ప్రాంతంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వచ్చే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ప్రజల అవసరాల మేరకు చేయవలసిన రోడ్డు నిర్మాణ పనులకు ప్రతిపాదనలు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. అనంతరం మంత్రివర్యులు గుదిమల్లలోని తిరుపతమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఆర్డీఓ నరసింహారావు, పంచాయతీ రాజ్ ఈఈ వెంకట్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గుప్పుమంటున్న గుడుంబా..

యథేచ్ఛగాసారా అమ్మకాలు.. సారా తయారీ ఎక్కడ.?

టేకులపల్లి, మార్చి 23, ప్రజాజ్యోతి :

యథేచ్ఛగా సారా అమ్మకాలు

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో, తండాలలో యథేచ్ఛగా నాటు సారా

అమ్మకాలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఈ తతంగమంతా తెలిసిన ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్యానికి అలవాటు పడ్డ గ్రామాలలోని రోజు వారి కూలీలు తక్కువ ధరకు సారా లభిస్తుండడం తో వాటిని సేవించి అనారోగ్యం మంచాన పడడం, లోకాన్నే విడిచిపోవడం ఇలా జరగడం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. బంగారు జీవితాలు నాశనం అవుతున్నాయని

గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దయచేసి రాష్ట్ర ప్రభుత్వం,ఎక్సైజ్ అధికారులు గ్రామాలపై దృష్టి పెట్టి నిషేధిత నాటు సారాను మట్టుపెట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

సారా తయారీ ఎక్కడ

మండలంలోని వివిధ గ్రామాలలో, తండాలలో విచ్చలవిడిగా సారా లభించడంతో అసలు ఇది ఎక్కడ తయారు చేస్తున్నారనే అనుమానం ప్రజలలో మొదలైంది. మండల పరిధిలో పదుల సంఖ్యలో గిరిజన తండాలు ఉండడంతో సారా తయారీ అక్కడే జరుగుతుందా లేక రూటు మార్చి గుడుంబా వ్యాపారులు మరెక్కడైనా తయారు చేసి గ్రామాలలో అడ్డాలనుఏర్పాటు చేసుకొని సప్లయ్ చేస్తున్నారా అనే అనుమానం ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. సారా తయారీ అంటే ఎక్సైజ్ అధికారులు గిరిజన

పచ్చని పల్లెల్లో బ్రతుకుతున్న గిరిజన బిడ్డలు కుటుంబాలతో సుఖసంతోషంగా ఉండే విధంగా గ్రామాలలో గుడుంబా రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా వాటిని అరికట్టడం లో ఎక్కడో ఓ దగ్గర విఫలమవుతూనే ఉన్నాయి అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాటు సారా తాగి ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాని నిషేధం పై గట్టి చర్యలు చేపట్టింది అందరికీ తెలిసిన విషయమే వారు అన్నారు. కానీ దాన్ని వ్యాపారంగా చేసుకుని బతుకుతున్నా కొందరు రహస్యంగా సారా తయారు చేస్తూ గ్రామాలకు, పట్టణాలకు రవాణా చేస్తూ కూలి జీవితాలతో ఆడుకుంటున్న గుడుంబా దందాదారులు పెద్ద ఎత్తున అధికారులు తనిఖీలు నిర్వహించి వీటన్నిటికి చెక్కు పెట్టాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

తండాలపై మాత్రమే దాడులు నిర్వహిస్తారనే ఆరోపణలు ఉన్నాయి. మద్యానికి బానిసైన . అయితే ఇదే సమయంలో మద్యానికి అలవాటు పడ్డ కూలీలు అంత ఖర్చు పెట్టి మద్యం తాగలేక ప్రత్యామ్నాయం వైపు ఆలోచన చేస్తున్నానని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు . దీన్ని ఆసరాగా చేసుకున్న పలువురు గుడుంబా వ్యాపారులు తిరిగి నాటుసారాను తయారు చేస్తున్నట్లు పలువురుఆరోపిస్తున్నారు.గ్రామాలలో నాటు సారా కు అలవాటు పడ్డ కూలీల బలహీనతను ఇంకా కూడా గుడుంబా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. నాటు సారా ను నియంత్రించడంలో ఎక్సైజ్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక మహిళలు సారా తమ కుటుంబం లోకి ప్రవేశించి ఎప్పుడు చిచ్చుపెడుతుందోని భయాందోళనకు గురవుతున్నారు అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు గట్టి నిఘా పెంచి అక్రమసారా వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు మహిళలు కోరుకుంటున్నారు.

ఎక్సైజ్ సీఐ వివరణ :- ఎన్నో జీవితాలు, బంగారు భవిష్యత్తు ఈ మహమ్మారైనా గుడుంబా జోలికి వెళ్తే రోడ్డున పడతాయని ఎంతో చక్కనైన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని పకడ్బందీగా దాడులు నిర్వహిస్తున్న ఏదో ఒక మూల తయారు చేస్తున్నారు. అట్టి విషయాన్ని దాచిపెట్టిన పాసకాన్ని గాని, గుడుంబా తయారు చేసే వారి పేర్లు గాని,గుడుంబా రవాణా చేసే వారి పేర్లు గాని మీకు తెలిస్తే వెంటనే ఎక్సైజ్ అధికారులకు తెలియపరచాలని అలా గ్రామ ప్రజలు ఒకరిద్దరిని పట్టించడం వల్ల గుడుంబా అక్రమ దారులకు గుండెల్లో రైళ్లు పరిగెట్టి గుడుంబాను ఆపివేస్తే మంచిదని గుడుంబా దందాను ఆపివేస్తారని అలా గుడుంబా అరికట్టే విషయంలో గ్రామ ప్రజల వంతు ఉంటుందని ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎస్ఐ

టేకులపల్లి, మార్చి 23, ప్రజాజ్యోతి :

మండలంలోని మొక్కంపాడు యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎం .పి .ఎల్ మండల స్థాయి క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా బోడు ఎస్సై పి శ్రీకాంత్ హాజరై టోర్నమెంట్ ను టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని వారు అన్నారు. గ్రామాలలో క్రీడల పోటీలు నిర్వహించడం వల్ల యువతలో ఐక్యతతో పాటు నైపుణ్యతను

అత్యుత్తమ సాంకేతికతతో వినియోగదారులకు మెరుగైన సేవలు

విద్యుత్ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

వినియోగదారునికి అత్యుత్తమ సేవలు అందించడానికి సాంకేతికతను అందిపుచ్చుకుని అందుకు అనుగుణంగా మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నామని . ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్... ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు .ప్రతి ఒక్క పనిలో అధునాతన సాంకేతిక పద్ధతులు అవలంభిస్తున్నామని

అన్నారు . విద్యుత్ సరఫరా లో మరింత నాణ్యతను మెరుగుపరచ డానికి, వినియోగదారుల సంతృప్తిని పెంచడంలో భాగంగా సైది అనగా వినియోగదారులకు ఎదురయ్యే సగటు అంతరాయ వ్యవధి , సైఫీ అనగా సగటు అంతరాయల సంఖ్య ని విద్యుత్ అంతరాయాలకు కొలమానంగా తీర్చిద్దిదడం జరిగిం దని తెలిపారు. సగటు వినియోగ దారునికి కలిగే అంతరాయం, సగటున వినియోగదారునికి ఎన్ని సార్లు జరిగిన అంతరాయం పై రియల్ టైం డాటా ను క్రోడీకరించి వాస్తవ గణాంకాల ఆధారంగా విశదీకరించి అంతరాయాలు జరగకుండా సత్వర చర్యలు తీసుకొని విద్యుత్ అంతరాయాలు కనిష్ట స్థాయికి తీసుకొచ్చామన్నారు .

సైది , సైఫీ వలన ఉపయోగాలు:

సైది , సైఫీ గణాంకాల ద్వారా తరచుగా విద్యుత్ అంతరాయాలు జరిగే ఫీడర్ల పై దృష్టి సారించి మరల జరగకుండా తగిన చర్యలు తీసుకోవడం. తద్వారా వినియోగదారులకు అంతరాయాలు తగ్గడం వేగంగా స్పందించటం: విద్యుత్ అంతరాయం వచ్చినప్పుడు తక్కువ సమయంలో గుర్తించి త్వరగా మరమ్మతులు చేపట్టడం .ఫాల్ట్ డిటెక్షన్, రియల్-టైమ్ మానిటరింగ్ ఎల్లపుడు చేయడం వలన విద్యుత్ అంతరాయాలను వేగంగా గుర్తించి పరిష్కరించడంలో దోహదఎ దుతుంది. విద్యుత్ అంతరాయాలు పైన కూలంకుషంగా విశ్లేషించడం వలన అంతరాయాలు జరగకుండా భవిష్యత్తులో వినియోగదారులకు నాణ్యమైన సరఫరా అందించడానికి ముందుండవచ్చు . వినియోగదారులకు నిరంతర , విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించడానికి కట్టుబడి ఉన్నామని , విద్యుత్ అంతరాయాలను తగ్గించి, వినియోగదారులకు మరింత సేవలు మెరుగుపరిచే దిశగా ముందుకు వెళ్తున్నామని ఎస్ఈ స్పష్టం చేశారు .

ఈ నెల 25న చలో హైదరాబాద్

హమాలీ యూనియన్ల విలిన సభను జయప్రదం చేయండి.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కక్కు సారంగపాణి

టేకులపల్లి,మార్చి 23, ప్రజాజ్యోతి :

ఈ నెల 25న హైదరాబాద్ లో జరుగె ఐఎఫ్ టియు అనుబంధం రెండు హమాలీ యూనియన్ల విలీనసభను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలీ,మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

కొక్కు సారంగపాణి కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని హమాలీ ముఠా అడ్డా వద్ద బొడ. మంచా ఆధ్వర్యంలో కార్మికులతో నిర్వహించిన ప్రచార సభ లో ఆయన పాల్గొని మాట్లాడాతూ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంలో పాలకులు వైఫల్యం చెందారని వారు విమర్శించారు. హమాలీలు నిత్యం బరువులు మోయడం వలన మోకాళ్ళ నొప్పులు, నడుం నొప్పులతో బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాల వయసు దాటిన హమాలీలకు నెలకు 6 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పక్కా గృహాలు, రేషన్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలీ,మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బొడ. మంచా,గంగులోత్ నాగేశ్వరరావు,గంగిళ్ళ శంకర్,చంద్రు,లచ్చు, సురేందర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారులకు రూ.1000 కోట్లు కేటాయించాలి

రజకులకు ఇచ్చిన హామీలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్

ఆత్మకూర్ ఎం మార్చ్ 23(ప్రజా జ్యోతి)
ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామాల్లో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ మాట్లాడుతూ బడ్జెట్లో రజక వృత్తిదారులకు 1000 కోట్లు కేటాయించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో రాష్ట్ర ప్రభుత్వం రజక సంక్షేమం కోసం రూ.25000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిందని ,దాంట్లో కేవలం 183 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగిందని అందులో అత్యధికంగా విద్యుత్ బకాయిలు మాత్రమే చెల్లించారని అన్నారు. సంక్షేమ రంగాలకు, మోడ్రన్ ధోబి గాట్లు ఏర్పాట్లకు ,సంక్షేమ వ్యక్తిగత రుణాల కోసం వీటన్ని అవసరాల కోసం2025 -26 సంవత్సర బడ్జెట్లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ.1000 కోట్లు అవసరం ఉండగా కేవలం రూ.200 కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేసిందని ఉచిత విద్యుత్ పథకానికి రూ. 150 కోట్లు సంక్షేమం మరియు మోడ్రన్ దోబి ఘాట్ల నిర్మాణానికి కేవలం 50 కోట్లు ఏర్పాటు చేశారన్నారు ఇవి ఏమాత్రం సరిపోవని బడ్జెట్లో సవరించి అసెంబ్లీలో ఆమోదం తెలుపవలసిందిగా వారు రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు అదేవిధంగా రజక ఫెడరేషన్కు పాలకవర్గాన్ని నియమించాలని అన్నారు.ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో రజకులకు ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను అన్నిటినీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 102 ప్రకారం ప్రభుత్వ ఆస్పత్రులు, కాలేజీలు,పోలీస్

బెటాలియన్లు, వివిధ దేవస్థానాల్లోని వృత్తిని కాంట్రాక్టర్లకు కాకుండా రజక సొసైటీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.
ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అత్యంత వెనుకబాటులో ఉన్న సేవావృత్తులైన ఇల్లు లేనటువంటి రజకులకు మొదటి ప్రాధాన్యతగా బీసీ ఏ కోటలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 2 ప్రకారం అమలవుతున్న ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించినటువంటి విద్యుత్ బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థకు చెల్లించి ఉచిత విద్యుత్ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు .ప్రభుత్వం సకాలంలో ఉచిత విద్యుత్ బకాయిలను చెల్లించకపోవడంతో ఇస్త్రీ చేసుకున్న వృత్తిదారులపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, ఒక్కోవృత్తిదారుడు ఏసిడి బిల్లు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభమైన తర్వాత కొద్ది రోజుల నుండి రూ.2000 నుండి రూ.4000 వరకు అంతకు ఎక్కువగా కూడా అదనంగా చెల్లిస్తున్నారని, ప్రభుత్వం విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించకపోవడంతో విద్యుత్ అధికారులు ఇచ్చే బిల్లుల్లో 30 నుండి 60 వేల వరకు బిల్లులు ప్రింట్ ఇవ్వడంతో వృత్తిదారులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం వెంటనే బకాయిలను చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది . ఇస్త్రి షాపులకు ఉచిత కరెంటు మీటర్ సప్లైను ఏదో విధంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు
ఇందిరమ్మ పథకంలో బీసీ ఏ కోటలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, 50 సంవత్సరాలు పైబడిన వృత్తిదారులందరికీ పెన్షన్ ఇవ్వాలని , ప్రమాద బీమా వర్తింపజేయాలని, రక్షణ చట్టం తేవాలని వృత్తి చేసుకుంటూ చనిపోయిన వృత్తిదారులందరికీ 10 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రజకులకు ఇచ్చినటువంటి హామీలన్నింటిని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వడానిస్వాగతిస్తున్నామని ,దానికి చట్టబద్ధత కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాని రజక వృత్తిదారుల సంఘం స్వాగతిస్తుందన్నారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు ఎలిమినేటి నగేష్ జిల్లా కమిటీ సభ్యులు ఎలిమినేటి మురళీకృష్ణ, పైళ్ల ప్రశాంత్, వెలిమె కన్నె సత్యనారాయణ, ఎలిమినేటి వెంకటేష్ పోతుగంటి ఉప్పలయ్య ప్రశాంత్ శ్రీను రాములు సురేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు

భగత్ సింగ్ బాటలో పయనించాలి

బెల్లంపల్లి, మార్చి 23(ప్రజాజ్యోతి)
బెల్లంపల్లి పట్టణంలోని రామ టాకీస్ సెంటర్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్టిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,పార్టీ,ఎఐఎఫ్టిఎస్, ఎఐఎఫ్టివై జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా 94వ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి,నూనూగు మీసాల చిన్న వయసులోనే రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ పార్లమెంటు పైన బాంబుల వర్షం కురిపించి చిరునవ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించి యువతను విప్లవ బాటలో పయనించాలని, బానిసత్వాన్ని ఎదిరించాలని,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి పారద్రోలే వరకు విశ్రమించొద్దని నినదించిన,ప్రబోధించిన వీర కిశోరం,విప్లవ సింహం,యువతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ అని,ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన మరణం ఈ దేశంలో విప్లవానికి శంఖారావాన్ని పూరించిందని, యువతరాన్ని మేల్కోలిపిందని, చైతన్యాన్ని రగిలించిందని,అన్ని వర్గాల ప్రజలను కదిలించిందని, ఎంతోమంది వీరులను, విప్లవకారులను ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిందని,ఆనాటి అమరుల త్యాగ ఫలితమే ఈనాటి స్వాతంత్ర్యమని,కాని ఆ అమరుల కలలు ఈనాటి వరకు నెరవేరలేదని,అధికార మార్పు మాత్రమే జరిగిందని,తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారని, ప్రజల బ్రతుకుల్లో అనువంతైన మార్పు రాలేదని, పేదరికం,దోపిడి పోలేదని, విద్య,వైద్యం ఉద్యోగం,దున్నేవానికి భూమి,గిట్టుబాటు ధరలు,ఆడపిల్లల జీవితాలకు భద్రత ఇంకెన్నో మరెన్నో సమస్యలు తీరే దారి కనుచూపుమేరలో కానరావడంలేదని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి,అవకాశవాద, ప్రజావ్యతిరేక పాలన వల్ల ఈ దేశంలోని బడుగు,బలహీన వర్గాలు రెక్కాడితేనే డొక్కాడే కష్టజీవులు,

రైతులు,వ్యవసాయ కూలీలు,అన్ని వర్గాల ప్రజలు ప్రతిరోజు పడరాని పాట్లు పడుతున్నారని,బ్రతుకు బండి లాగలేకపోతున్నారని, అందుకే అమరజీవి భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో యువత నడుము కట్టాలని,పిడికిలెత్తాలని, ఈ దోపిడి పాలనకు చరమగీతం పాడాలని జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎఐఎఫ్టివై రాష్ట్ర ఉపాధ్యక్షులు పసులేటి వెంకటేష్,ఎంసిపిఐ(యు) పార్టీ పట్టణకార్యదర్శి ఆరెపల్లి రమేష్,సతీష్,పోషన్న,షేక్ మహ్మద్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సీకెంట్ ఫైల్స్ వేయడంలో తీవ్ర లోపం

మొదటిపేజీ తరువాయి..

చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శికి సిఫార్సు చేసింది. మేడిగడ్డ ఏడో బ్లాకు స్థానంలో కొత్తది నిర్మించడానికి అయ్యే వ్యయాన్ని నిర్మాణ సంస్థ నుంచి వసూలు చేయాలని సూచించింది. క్రిమినల్ ప్రాసిక్యూషన్కు సిఫార్సు చేసిన 17 మంది ఇంజినీర్లపైనా ఈ చట్టాల ప్రకారమే చర్య తీసుకోవాలని సూచించింది. ప్రభుత్వ ప్రయోజనాలకు భిన్నంగా ఇంజనీర్లు చేశారు. పని పూర్తికాకుండానే పూర్తయినట్లు సర్టిఫికెట్ ఇవ్వడం, బ్యారేజీకి మరమ్మతులు చేయకున్నా పట్టించుకోకపోవడం ప్రభుత్వాన్ని ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టింది. ఇంజినీర్లు, కాంట్రాక్టు సంస్థ కలిసి ప్రభుత్వ ప్రయోజనాలకు భిన్నంగా కుట్ర చేసినట్లు స్పష్టమవుతోంది. పరిపాలనా అనుమతి ఇచ్చిన దానికన్నా డీవియేషన్ అదనంగా పెరిగితే 15 శాతం వరకు ప్రభుత్వానికి సమాచారమిచ్చి చీఫ్ ఇంజినీరే సవరించిన సాంకేతిక అనుమతి ఇవ్వొచ్చు. అయితే మొదటిసారి సవరించిన అంచనా ఆమోదం పొందకముందే ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా చీఫ్ ఇంజినీర్ 15 శాతం డీవియేషన్కు ఆమోదం తెలిపారు. మొదట సవరించి ఇచ్చిన అంచనాలో ఉన్న కొన్ని పనులు చేయలేదు.అయితే అంచనాలో లేని పనులను చేసి బిల్లులు పొందారు. కొన్ని మంజూరు చేసిన క్వాంటిటీస్ కన్నా ఎక్కువ చేసి

బిల్లులు తీసుకున్నారు. రూ.1,343.76 కోట్ల డీవియేషన్కు చీఫ్ ఇంజినీర్ ఆమోదం తెలిపారు. 2018 జూన్ 23న రూ.3,260 కోట్ల సవరించిన అంచనాకు ఆమోదం రాగా, అంతకుముందే 2018 జూన్ 14న రూ.1,343.76 కోట్ల డీవియేషన్ను చీఫ్ ఇంజినీర్ ఆమోదించారు. క్వాలిటీ కంట్రోల్కు సంబంధించి 1,88,257 క్యూబిక్ మీటర్ల టెస్ట్ రిజిస్టర్లు లేవు. ఇందులో భారీగా అవకతవకలు జరిగాయి. కాఫర్డ్యాం నిర్మాణానికి అంచనా వ్యయం తొలుత రూ.12.95 కోట్లు ఉండగా, 2018 జూన్ 23న మొదట సవరించిన అంచనాలో రూ.11.64 కోట్లకు తగ్గింది. రెండోసారి సవరించిన అంచనాలో రూ.61.21 కోట్లకు చేరింది. కాఫర్డ్యాంకు సంబంధించిన వివరాలు ఎక్కడా నమోదు చేయలేదు. విజిలెన్స్ రికార్డులు సీజ్ చేసే సమయంలో ఎంబీ-23, పేజీ-11లో పొందుపరిచారు. తర్వాత రికార్డు చేసిన 46,851 క్యూబిక్ మీటర్ల పనిని రద్దు చేశారు.బ్యారేజీ ప్రారంభం జరిగిన తర్వాత కాఫర్డ్యాం వ్యయాన్ని భారీగా పెంచి సవరించిన రెండో అంచనాను ఆమోదించడం నిధులను దుర్వినియోగం చేయడం, కాంట్రాక్టర్కు అయాచిత ప్రయోజనం కలిగించడానికేనని స్పష్టం చేసింది. ఈ నివేదికలోని అంశాల ఆధారంగా, మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో జరిగిన లోపాలు, అక్రమాలకు కాంట్రాక్టు సంస్థ, ఇంజినీర్ల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్పష్టమవుతోంది.

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో చర్యలేవి?

స్పీకర్కు సుప్రీంకోర్టు మరోసారి నోటీసులు

తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సుప్రీంకోర్టు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలంటూ గతంలోనూ నోటీసులు ఇచ్చింది. ఇందుకు సుప్రీంకోర్టు గడువు కూడా విధించింది. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. ప్రజలు కారు గుర్తుపై గెలిపించాక పార్టీ మారడం వారి నమ్మకాన్ని వమ్ము చేయడమేనని బీఆర్ఎస్ విమర్శించింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.
పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ స్పీకర్ ను ఆదేశించాలని కోరింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22లోగా స్పందించాలని ఆదేశిస్తూ విచారణను 25వ తేదీకి వాయిదా వేసింది. అయితే, గడువు ముగిసినా తెలంగాణ స్పీకర్ స్పందించకపోవడంతో సుప్రీంకోర్టు తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసింది.

దేశ ఉజ్వల భవిష్యత్తు కు జై బాపు, జై భీం, జై సంవిధాన్

రాజ్యాంగ రక్షణే ప్రధాన లక్ష్యం

జై బాపు, జై భీం, జై సంవిధాన్ సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
మనదేశ ఉజ్వల భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల జై బాపు, జై భీం, జై సంవిధాన్ ఇంచార్జి రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీ మల్ రెడ్డి రాంరెడ్డి,మధిర, వైరా నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నేతలకు సూచించారు. ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం, జిల్లా స్థాయి సమీక్షా,సమావేశం నిర్వహించ నైనది, ఈ సమావేశంలో ఏఐసీసీ,టిపిసిసి, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, సిటి,బ్లాక్ మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల జై బాపు, జై భీం, జై సంవిధాన్ ఇంచార్జి రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీ మాల్ రెడ్డి రాంరెడ్డి తో పాటు వైరా, మధిర నియోజక వర్గాల ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్, వైరా,సత్తుపల్లి ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్సీ లు ,బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వర రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశం నేడు విపత్కర పరిస్థితి ఎదుర్కొంటుందని పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ మోడీ మార్క్ పాలన సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలించాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నారని మండిపడ్డారు. దేశ ప్రజలకు సమాన హక్కులు, సమాన స్వేచ్ఛ, సమన్యాయం కల్పిస్తూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ నేటి బిజెపి ప్రభుత్వ తీరు తీవ్ర అక్షేపనీయంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను హరిస్తూ కట్టుబొట్టు, తిండి, పూజపై ఆంక్షలు విదిస్తూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉందని స్పష్టం చేశారు. మనకు అహింస, శాంతి, సిద్ధాంతాలను అలవరించిన మహాత్ముని స్మరించుకుంటూ, రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అని అందుకే జై

బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని ,బిజెపి తీరును పెద్దయెత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మాకంగా తీసుకొని ,ప్రతిగడపకు వెళ్లాలని దిశా నిర్దేశం చేసినారు.
ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, టి పి సి సి అధికార ప్రతినిది కొరివి వెంకటరత్నం,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్, యడ్లపల్లి సంతోష్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, పి సి సి సభ్యులు ప్రతాప్ రెడ్డి, వడ్డే నారాయణరావు, బ్లాక్ ,మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దిరిసాల చిన్న వేంకటేశ్వరరావు,యర్రం బాల గంగాధర్ తిలక్,కందుల వీరబాబు, కళ్లెం వెంకటరెడ్డి, మట్టే గురవయ్య,కొమ్మినేని రమేష్, గాలి దుర్గారావు,సూరంశెట్టి కిషోర్,వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, శీలం వెంకటనర్సిరెడ్డి, స్వర్ణ నరేందర్,మాలోత్ మంగిలాల్ నాయక్, తలారి చంద్రప్రకాష్ , కాసర చంద్రశేఖర్ రెడ్డి,కాపా సుధాకర్, ఎదునూరి సీతారాములు,గాదే చెన్నారావు, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి మాధవరావు ,మధిర అగ్రికల్చర్ మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్ -1 రాంకర్ శాంతన్ కుమార్ రెడ్డికి సన్మానం

హాలియా,మార్చి23(ప్రజా జ్యోతి)
మండలంలోని రామడుగు గ్రామానికి చెందిన బుసిరెడ్డి రవీందర్ రెడ్డి గీత దంపతుల కుమారుడు బుసిరెడ్డి శాంతన్ కుమార్ రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్ -1లో 506.5 మార్కులు సాధించాడు.దీంతో శాంతన్ కుమార్ రెడ్డిని సీఐ ఆర్కేపల్లి ఆంజనేయులు ఆదివారం వారి నివాసంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.శాంతన్ కుమార్

రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి ప్రస్తుతం ఎసిపి సైబర్ క్రైమ్ బ్రాంచ్ సైబరాబాద్ విధులు నిర్వహిస్తున్నారు.శాంతన్ కుమార్ రెడ్డి గ్రూప్ -1 కు ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు,మిత్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దేశ స్వాతంత్ర్య సమరయోధులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల వర్ధంతి వేడుకలు

నాంపల్లి,మార్చి,23(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం దేశ స్వతంత్ర సమరయోధులైన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు , సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి

వేడుకలు నిర్వహించారు. సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు .అనంతరం నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగానికైనా వెనకాడని వీరుల చరిత్రని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భగత్ సింగ్ కేవలం స్వాతంత్ర ఉద్యమంలోనే స్వేచ్ఛ స్వతంత్రం కాకుండా కుల మతాలకు అతీతంగా మూఢత్వాలకు వ్యతిరేకంగా మనిషిని మనిషి సమానత్వం గౌరవం దక్కినప్పుడే నిజమైన స్వాతంత్రం భగత్ సింగ్ అన్నాడు. కానీ నేడు భావితరం భవిష్యత్తుని డ్రగ్స్ మత్తు పదార్థాల వైపు మళ్లిస్తూ ఆలోచన జ్ఞానాన్ని నశింప చేస్తూ కేవలం మతం వైపు రాజకీయాలు నేటి పాలకవర్గాలు వాటిని ఎండగట్టాలని ఆయన మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో సిపిఎం , ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ , నాయకులు గాదేపాక మధు, పెరుమండ్ల రాజు, కృష్ణయ్య, పాండు, యాదగిరి, భాస్కర్, సైదులు ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌక ధర దుకాణల్లో ఉగాది పండగ నుండి సన్న బియ్యం పంపిణి

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

కల్హ్ర్. 23. మార్చి. ప్రజా జ్యోతి
సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఉగాది పండుగ నుండి ఆహార భద్రత పథకం ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణి చేయనున్నట్లు

నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.ఆదివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు గా పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం నూతనంగా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించింది అన్నారు.ఏప్రిల్ 1నుండి కొత్త రేషన్ కార్డుల జారితో పాటు సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందించనుందన్నారు.కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భూస్వాములకు,సినిమా యాక్టర్లకు,ఫార్మ్ ల్యాండ్ లకు రైతుబంధు ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు.రైతుబంధు పేరుతో వ్యవసాయ పరికరాలపై ఉన్న సబ్సిడీని ఎత్తివేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిజమైన రైతులకు పెట్టుబడి సహాయం ఇవ్వాలని రూ.6 వేలు అందిస్తుందన్నారు.ఆత్మీయ భరోసా కింద ఉపాధి హామీ కూలీలకు సైతం ఏడాదికి రూ.12 వేలు అందిస్తున్నామన్నారు.రాజీవ్ యువ వికాస్ కింద రూ.4 లక్షలు సబ్సిడీ ద్వారా స్వయం ఉపాధి కల్పిస్తున్నామన్నారు.ఏడాది కాలంలోనే 50 వేల ఉద్యోగాల భర్తీతో పాటు మరో 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారన్నారు.నీటి ఎద్దడి నివారణకు ముందస్తుగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో వేసవి కాలానికి ముందే నీటి ఎద్దడి ఏర్పడిందన్నారు.ప్రకృతి సహకరించినప్పటికీ వర్ష భావం తగ్గడం వల్ల రాష్ట్రంలో నీటి కొరత ఏర్పడిందన్నారు.ప్రతిపక్షాలు దీనికి కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు.ప్రాజెక్టుల ద్వారా నీటి లభ్యత ఉన్నచోట పంట సాగుకు,త్రాగుకు నీరు అందించడానికి సీఎం రేవంత్ రెడ్డి ముందస్తుగా కార్యాచరణాలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ నాయకులు రమేష్ చౌహాన్,తాహెర్ అలీ,ముంతాజ్ పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967